మనసు పెడితే ఏ పనీ కష్టంగా అనిపించదు.

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ముచ్చటగా మూడు! క్విజ్

1. కోలార్ బంగారు గనులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
2. ద్వీప ఖండం అని ఏ ఖండాన్ని పిలుస్తారు?
3. సిల్వర్ రెవల్యూషన్ దేనికి సంబంధించినది?

Scallop అని పిలిచే జలచరాలకు నీలి రంగులో ఉండే 35 కళ్లు ఉంటాయి.

హాయ్! ఒజ్జీ!!

ఎప్పుడూ బుద్ధిగా ఉండే ఓ గొర్రె... ఉన్నట్టుండి వింతగా ప్రవర్తించింది... అందువల్ల పెద్ద ప్రయోజనం కలిగింది... అదేంటో తెలుసా? దాని యజమానికి ప్రాణగండం తప్పింది!

ప్రాణాలు కాపాడిన 'బే...బే'!

ఇంగ్లాండులో ఓ గొర్రెకి పిల్ల పుట్టింది. వెంటనే పాపం... తల్లిగొర్రె చనిపోయింది. ఇది గమనించిన ఎమ్మా అనే ఒకావిడకి ఆ గొర్రె పిల్లని చూస్తే జాలేసింది. దానిని ఇంటికి తెచ్చుకుని అల్ఫీ అని పేరు పెట్టింది. 18 నెలల వయసు వచ్చే వరకు దానికి ఎప్పుడూ అనారోగ్యమే. అయినా దానిని జాగ్రత్తగా కాపాడింది. అలా పెంచిన ఎమ్మాకు ఆ గొర్రెపిల్ల పెద్ద సాయమే చేసింది.

ఎమ్మా ఎక్కడికి వెళ్లినా అల్ఫీ కూడా ఉండేది. ఎప్పుడూ చాలా కుదురుగా, ప్రశాంతంగా ఉండే అది ఓసారి వింతగా ప్రవర్తించింది. ఆరోజు అది తన యజమానురాలిని చూస్తూనే 'బే...బే...' అని అరుస్తూ గబగబా వచ్చి తలతో ఆమె గుండెపై కొట్టింది. అలా పదే పదే చేయసాగింది. ఇద్దరు ముగ్గురు పట్టుకోవలసి వచ్చింది. అది ఎందుకిలా ప్రవర్తించిందో ఎవరికీ అర్థం కాలేదు. కానీ అది తలతో కొట్టిన చోట ఎమ్మాకి కంది పోయింది. రెండు రోజులకు చూస్తే అలా కమిలిన చోట మధ్యలో ఎత్తుగా చిన్న వాపు కనిపించింది. ఎమ్మా వెంటనే డాక్టర్ దగ్గరకు వెళ్లింది. ఆయన అన్ని పరీక్షలూ చేశాక అసలు విషయం చెప్పాడు. ఆమెకు క్యాన్సర్ అని! అయితే అది తొలి దశలోనే ఉంది.

అప్పుడు అర్థమైంది ఎమ్మాకు, అల్ఫీ ఆరోజు ఎందుకలా ప్రవర్తించిందో!అంతా విని డాక్టర్ 'ఆ దశలో ఆసుపత్రికి రాకపోయి ఉంటే క్యాన్సర్ బయటపడేదే కాదు. అది ముదిరిపోయి ఉంటే ప్రాణాలు దక్కేవి కావు' అన్నాడు. వెంటనే మందులు వాడడంతో పూర్తిగా నయమైన ఎమ్మా ఇప్పుడు అల్ఫీని గట్టిగా గుండెలకు హత్తుకుని ఏమంటుందో తెలుసా? 'ఇది నాలోని వ్యాధిని గుర్తించిందనే నేను నమ్ముతున్నాను. అందుకే అలా ప్రవర్తించింది. ఇది నా ప్రాణదాత!'. ఇదంతా ఆ దేశంలో పెద్ద వార్తయిపోయింది. పత్రికలు, టీవీల్లో అల్ఫీ గురించే.

ఇంతకీ ఆ గొర్రె నిజంగానే క్యాన్సర్‌ను గుర్తించిందా? ఏమో ఎవరికి తెలుసు? ఒకవేళ దాన్నే అడిగినా ఏమనగలదు పాపం, 'బే...బే...' అని తప్ప!



అరుపులు విని... బయటికి తీసి!

నేను చేసిన మంచిపని!

ఒక రోజు మేము మైదానంలో ఆడుకుంటున్నప్పుడు మేక అరుస్తున్న శబ్దం వినిపించింది. దాన్ని నేను పట్టించుకోలేదు. చాలా సేపటి వరకు అది అలాగే అరవసాగింది. కానీ అది ఎక్కడుందో కనిపించలేదు. అటు పక్కనే పొదల్లో ఉన్న ఒక నీళ్లు లేని బావిలోకి తొంగి చూస్తే దాంట్లో ఒక చిన్న మేక పిల్ల పడిపోయి అరుస్తూ ఉంది. నేను మా మిత్రుల్ని పిలిచాను. మేము బయటకు తీద్దామని ప్రయత్నించాం, కానీ సాధ్యం కాలేదు. దాంతో అక్కడున్న పెద్ద వాళ్లకు విషయం చెప్పాము. వాళ్లంతా వచ్చి ఆ మేక పిల్లను బయటికి తీశారు.

- ఎ. రాకేష్, 8వ తరగతి, పాలకొల్లు

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

మార్నింగ్ వాక్‌లో మహామాయ!

ఒక కాలనీలోని పిల్లలందరూ కలిసి తమ పెంపుడు కుక్కలతో సహా మార్నింగ్ వాక్‌కి వెళుతున్నారు. అలా వెళుతున్న ఒక పిల్లాడిని మరో పిల్లాడు అడిగాడు 'ఎంతమంది వాకింగ్‌కి వెళుతున్నారు?' అని. దానికి మొదటి పిల్లాడు 'మాకూ, మా కుక్కలకూ కలిసి 12 తలలు, 40 కాళ్ళు ఉంటాయి. ఇప్పుడు నువ్వే చెప్పు మేం ఎంతమందో, కుక్కలెన్నో' అన్నాడు. అడిగిన కుర్రాడు ఎందుకు అడిగాముర నాయనా అనుకుని వెళ్ళిపోయాడు. ఆ కుర్రాడు వెళ్ళిపోతే వెళ్ళిపోయాడు కానీ మీరు చెప్పగలరా?

జ: గుర్రపు స్వారీలో ఉపయోగించే కళ్ళెం పేరు బ్రిడిల్. దీన్ని 12 అంగుళాల పొడవు కలిగి ఉంటుంది. ఇది 24 అంగుళాల వెడల్పు ఉంటుంది. అయితే 40 అంగుళాల వెడల్పు గల కుర్చీలో కూర్చుంటుంది. అంటే మనం 8 కుర్చీలు తయారు చేయగలిగే కొలతలో ఉంటుంది.

ఈ హీరో ఎవరు?



నేనెవరిని?

నేనొక ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని, నాలోని 1,6,2,3,5 అక్షరాలకు గోధుమ అని, 6,3,5 అక్షరాలకు టోపి అని, 2,3,5 అక్షరాలకు తిను అని, 6,2,3,5 అక్షరాలకు వేడి అని, 1,6,3,5 అక్షరాలకు ఏమిటి అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

-తాన్న రవి, ఉద్దవోలు

నవ్వుల జల్లులు!

సునీల్: ఫెయిలైనా కూడా పార్టీ ఇస్తున్నావేంట్రా?

అనిల్: ఫెయిలైన అందరిలో నాకే ఎక్కువ మార్కులొచ్చాయి మరి...!

- ఎస్. శివ, సత్యవేడు

తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే Palindromes ఇవిగో.

* Evil rats on no star live.
* Evil olive
* Flee to me, remote elf.
* Gabes on a nosebag.

పొడుపు కథలు

1. గదులన్నీ తిరిగి తిరిగి, గడపలు దాటి ఇల్లంతా చూసి మూలన నిల్చుంటుంది?
2. గుండు మీద గుండు ఎంత పెట్టినా నిలవదు?

చిలిపి ప్రశ్న

నడిచే రాళ్లు?

- గాదె కన్నతల్లి, బరంపురం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Merchant = వ్యాపారి
- సాంద్రము = దట్టమైన

అంతమే ఆరంభం!

ఇచ్చిన ఆధారాలతో ఆంగ్ల అక్షరం Rతో అంతమయ్యే, ఆరంభమయ్యే పదాల్ని కనుక్కోండి.

1. ఎలుగుబంటి				R				తిరుగు
2. ప్రియమైన				R				రహదారి
3. భయం				R				నిజమైన
4. నాలుగు				R				ఉంగరం
5. దగ్గర				R				ఇరవైదస్తాలు
6. వినుట				R				పరుగుపందెం
7. ఏడాది				R				సొరుగు
8. అబద్ధాలకోరు				R				తెప్ప
9. గంట				R				ఆగ్రహించు
10. ఒకపండు				R				ముట్టడి
11. పోయుట				R				వర్షం
12. జింక				R				హోదా
13. కన్నీటిచుక్క				R				చదువు
14. మచ్చ				R				దుడుకైన

- యం.ధరిత్రీదేవి, కర్నూలు

త్రీడీ చిత్రం

ఇదొక త్రీడీ మాయాజాలం. దీన్ని చూడాలంటే ఈ చిత్రాన్ని మీ మొహానికి దగ్గరగా పెట్టుకోండి. ఆపై అందులోంచి చూస్తూ నెమ్మదిగా దూరంగా జరపండి. ఓపిగ్గా ప్రయత్నిస్తే అందులో అద్భుతం బయటపడుతుంది.

జవాబులు:

అంతమే ఆరంభం:
1. Bear,Reel 2. Dear,Road 3. Fear,Real 4. Four,Ring 5. Near,Ream 6. Hear,race 7. Year, Rack 8. Liar, Raft 9. Hour,Rage 10. Pear, raid 11. Pour,Rain 12.Deer,Rank 13. Tear,Read 14. Scar,Rash

మూడు: 1. కర్ణాటక 2. ఆస్ట్రేలియా 3. క్షీరవిప్లవం

తమాషా ఇంగ్లీష్: 1. డుయెట్ 2. క్షీణిస్తుంది

త్రీడీ చిత్రం: మనుషులు

చిలిపి ప్రశ్న: Wealth

ప్రపంచంలో....!

అతి పొడవైన సరిహద్దు కలిగిన దేశాలు కెనడా, అమెరికాలు. సుమారు 8,891 కిలోమీటర్ల మేర వీటి సరిహద్దు విస్తరించి ఉంది.

హాయ్! బుజ్జీ!!

కష్టాలను జయించడానికి నిస్పృహ కంటే చిరునవ్వు చాలా బలమైనది.

- సెర్వాంటెస్



ఏమిటివి?

పదాల అమరికనుబట్టి తరచూ వాడే పదబంధాల్ని చెప్పగలరా?

1. తథఖ

2. లబ్‌డబ్ లబ్‌డబ్ ధైర్యం

ఎవరి హీరోయిన్?

నా ఆటోగ్రాఫ్

ఎం.ఎస్. సుబ్బులక్ష్మి గాయని

ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్లపదాన్ని. నాలో 7,5,6 అక్షరాలకు తిను అని, 2,5,6,7 అక్షరాలకు ధర అని, 6,3,1 అక్షరాలకు కొన అని, 6,3,2,7 అక్షరాలకు బండిచక్రం అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

చిలిపి ప్రశ్న

ఇబ్బంది పెట్టే మతం?

- కేబీటీ సుందరి, సికింద్రాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Miracle = అద్భుతం, విచిత్రం
- మాతృక = తల్లి, మూలము

చెత్తను తీసి... బొమ్మను చేసి!

పాడైన బ్యాటరీలతో చుక్‌చుక్ రైలు... చిరిగిన కాగితంతో బొమ్మరిల్లు... విరిగిన పుల్లతో పాకే పాము... ఇవన్నీ ఏంటో తెలుసా? చెత్త నుంచి పుట్టిన బొమ్మలు!

రీలు డబ్బాకు, చొక్కా గుండీలకు ఏంటి సంబంధం? రీలు డబ్బా రైలు బోగీగా మారితే, చొక్కా గుండీలు చక్రాలుగా పరుగులు పెడతాయి. కోక్ డబ్బాకు, పాత గాజుకు లింకేంటి? తలచుకుంటే కోక్ డబ్బాకు గాజునే స్టీరింగుగా పెట్టి బుల్లి కారును పరుగెత్తించవచ్చు. పాత చెప్పు, పెన్సిల్‌ను కలిపి అబాకస్, కార్డు బోర్డు ముక్క, దారంతో లోలకం, ఐస్ క్రీమ్ పుల్లలతో పాము బొమ్మ ఒకటనేమిటి ఇంట్లో ఉండే పనికిరాని వస్తువులతో ఎన్నో ఆటబొమ్మలు అలవోకగా చేసేయొచ్చు. నమ్మలేకపోతే పుణె వెళ్లండి. అక్కడొక బొమ్మల మావయ్య ఉన్నాడు. పేరు అరవింద్ గుప్తా. ఆయన ఇంట్లో ఇలాంటి బొమ్మలు కోకొల్లలు. ఇలా చెత్త వస్తువులతో బొమ్మలు చేయడంలో ఈయన అంతర్జాతీయ గుర్తింపు పొందాడు. జాతీయ బహుమతులెన్నో సాధించాడు. వీటిని చేస్తూ బోలెడన్ని సైన్స్ సూత్రాలు కూడా నేర్చుకోవచ్చు. వీటిని ఎలా చేయడమో చెబుతూ బోలెడు సినిమాలు తీయడమే కాదు, వెబ్‌సైటు కూడా నిర్వహిస్తున్నాడు.

ఈ మావయ్యకి 30 ఏళ్లుగా ఇదే పని. అందుకోసం ఈయన నిక్షేపంలాంటి ఉద్యోగాన్ని కూడా వదిలేశాడు తెలుసా? కాన్పూర్ ఐఐటీ కళాశాలలో ఇంజినీరింగ్ పూర్తిచేసిన ఆయన ఒకసారి సైన్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఒక పల్లెటూరికి వెళ్లాడు. అక్కడి పిల్లలు ఆటవస్తువులు కొనలేనంత పేదవాళ్లు. వాళ్లను చూశాకే ఈ ఆలోచన వచ్చింది. దేశవ్యాప్తంగా ఎన్నో పాఠశాలలకి వెళ్లి సదస్సులు నిర్వహిస్తూ వాళ్ల చేత బొమ్మలు చేయించడమే ఆయనకిప్పుడు ప్రధాన వ్యాపకం. వాటిని నేర్పించడానికి 13 భాషల్లో 275 లఘుచిత్రాల్ని తీశారు. మరో 1100 వీడియోలను ఇంటర్నెట్‌లోని యూట్యూబ్‌లో పెట్టాడు. వాటిని రోజుకు సుమారు 8వేల మంది చూస్తారు. అలాగే బొమ్మల తయారీలో వివిధ దశలను సూచించే 7000 ఫొటోలతో కూడిన డీవీడీలను దేశవ్యాప్తంగా 3000 పాఠశాలలకు ఉచితంగా అందించాడు. త్వరలో పేద దేశాల్లో ఉండే పిల్లలకు బొమ్మల్ని రవాణా చేయనున్నాడు కూడా. ఈయన పిల్లలకోసం చేస్తున్న సేవలకు జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు లభించాయి. ఆయన చేసిన చెత్త బొమ్మల్ని మీరూ చూడాలనుకుంటే **www.arvindguptatoys.com** లోకి వెళ్లండి.

పదాల్లో రాష్ట్రం

తెలుగు ఆధారాలతో ఇంగ్లిషు పదాలు రాసి, రంగు గడుల్లోని అక్షరాలు సరిచేస్తే ఒక రాష్ట్రం పేరు వస్తుంది.

1. చీమ
2. వల
3. గుహ
4. టోపీ
5. పరుగు
6. గబ్బిలం
7. కలం
8. ఎలుక
9. పంకా
10. చుక్క
11. గుడ్డు
12. సూర్యుడు
13. గుడిసె

- ఎస్. శ్రీనిధి, తూప్రాన్

ఆ మాటకి అందరూ నవ్వారు!

ఒకసారి ఏమయిందంటే..

ఒకసారి మా కుటుంబమంతా కలిసి రైలులో బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తున్నాం. రాత్రి భోజనాలు అయ్యాక అందరూ పడుకున్నారు. నాకు మాత్రం ఎంతకీ నిద్రపట్టడం లేదు. రాత్రి నాన్న లేచి చూసి 'ఇంకా ఎందుకు పడుకోలేదు?' అని కోపంగా అడిగారు. 'నేను నిద్రపోయిన తర్వాత నన్ను మరిచిపోయి మీరు ట్రైన్ దిగిపోతే' అని అన్నాను. దానికి నాన్న పగలబడి నవ్వాడు. మర్నాడు ఈ విషయం చెబితే అమ్మా వాళ్లు కూడా నవ్వాపుకోలేకపోయారు.

- ఎం. చంద్రిక రెడ్డి, 4వ తరగతి, హైదరాబాద్

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం.
మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

సినిమాలేంటి?

నటీనటుల ఆధారంగా, ముందు అక్షరంతో సినిమా పేర్లను చెప్పగలరా?

1. రోజా — స్వ
2. చిరంజీవి — స్వ
3. జగపతిబాబు — స్వ
4. వేణు — స్వ
5. వెంకటేష్ — స్వ
6. శ్రీకాంత్ — స్వ

- రాగం కనకభాస్కర్రావు, అంగర

పొడుపు కథలు

1. కాళ్లూచేతులూ లేకుండా నడిచేది?
2. కళకళ మెరిసే కళ్లు, తళతళ లాడే కళ్లు, కళ్లు సుందరమే గాని కనబడని కళ్లు?

దారేదీ?



చంద్రుని నుంచి కాంతి భూమికి 1.3 సెకనులలో చేరుతుంది.

గుబిలి ఉపయోగం ఏమిటి?

ప్రశ్న: చెవిలో ఏర్పడే గుబిలి వల్ల ఏమైనా ప్రయోజనం ఉందా?

-బి. జ్యోతి, 9వ తరగతి, కడప

జవాబు: గుబిలి (ear wax) చెవిలో భాగమైన కర్ణనాళం (ear canal)లో ఉండే స్వేద గ్రంథుల్లో స్రవించే ద్రవం వల్ల ఏర్పడుతుంది. దీని పాత్ర కర్ణనాళాన్ని శుభ్రపరచడం, దానికే విధమైన క్రిమి దోషం (infection) కలగకుండా కాపాడడం. దుమ్ము, బ్యాక్టీరియా, ఫంగస్ చెవిలో చేరకుండా గుబిలి వాటిని చెవి వెలుపలకు పంపిస్తుంది. దీనిలో ఉండే ఘాటైన రసాయనిక పదార్థాలు దోమ, చీమల్లాంటి చిన్న పురుగులను చెవిలోకి చేరనియ్యవు. అలా చెవి లోపలి భాగాలకు రక్షణ నిచ్చే గుబిలిని దూది పుల్లలు, పిన్నులతో తీయడం పొరపాటు. ఈ ప్రయత్నం వల్ల ఒకోసారి చెవిలోని కర్ణభేరి దెబ్బతింటుంది. కానీ ఈ పదార్థం మరీ ఎక్కువగా ఏర్పడి గట్టిపడితే వినికిడికి కొంత అంతరాయం ఏర్పడే అవకాశం ఉండడంతో వైద్యులను సంప్రదించి తొలగించడం మంచిది.

-ప్రొ॥ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: పదాల్లో రాష్ట్రం: Andhra Pradesh 1. Ant 2. Net 3. Den 4. Hat 5. Run 6. Bat 7. Pen 8. Rat 9. Fan 10. Dot 11. Egg 12. Sun 13. Hut దారేదీ: 1. స్వస్తిక్ 2. స్వస్తిక్ 3. స్వస్తిక్ 4. స్వస్తిక్ 5. స్వస్తిక్ 6. స్వస్తిక్ దాగుడుమూతలు: 1. కుడి 2. కుడి చిలిపి ప్రశ్న: కడుపు నిండా అన్నం: Private 2. రంగైలైస్ అన్నదాతలు: 1. తమ్మిరాజు 2. తమ్మిరాజు

హాయ్! ఓజీ!!

హలో అనే పదాన్ని కనిపెట్టింది థామస్ అల్వా ఎడిసన్.

Hello!

అందరూ అక్షరాస్యులైతేనే ఏ దేశమైనా ప్రగతిని సాధించేది.

- హీన్‌రిచ్ పెస్టాలాజ్జి

చెప్పగలరా? క్విజ్

చలనచిత్రరంగంలో అత్యున్నత పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు. ఆ పురస్కారానికి సంబంధించి మీకెంత తెలుసో పరీక్షించుకోండి.

1. ఈ అవార్డును ఎవరు అందిస్తారు?
2. ఎప్పటి నుంచి అందిస్తున్నారు?
3. దాదాసాహెబ్ ఫాల్కే ఎవరు?
4. ఈయన అసలు పేరేంటి?
5. ఈ అవార్డు 2010కి గాను ఎవరికి ఇచ్చారు?





హలో జోలా! ఇలా రెచ్చిపోతే ఎలా!!

కెనడాలో ఓ పెద్ద జంతుప్రదర్శన శాల. అందులో ఉండే ఎనిమిదేళ్ల జోలాను ప్రత్యేకంగా చూడ్డానికి ఇప్పుడు వందలాది మంది జూకి వస్తున్నారు. ఇంతకీ జోలా ఎవరో తెలుసా? ఓ గొరిల్లా. ఇప్పుడిది వార్తల్లో జీవి. దేశదేశాల్లోని ప్రజలు దీని వార్తలు చదువుతున్నారు, టీవీల్లో చూస్తున్నారు. ఇంటర్‌నెట్‌లో దీని వివరాల కోసం వెతుకుతున్నారు. గొరిల్లాలు చాలా ఉండగా జోలాకే ఇంత ప్రత్యేకతేంటో తెలుసా? అది డ్యాన్స్ చేస్తుంది! అందులోనూ బ్రేక్ డ్యాన్స్.

ఇంతకీ జోలా ప్రతిభ ఎలా బయటపడింది? ఒకరోజు అది తన బోనులో పెట్టిన నీటిని ఒంపేసింది. ఆ నీటిని చేత్తో కొట్టగానే నీళ్లు తుళ్లాయి. దానికది సరదాగా అనిపించింది. కాసేపు రెండు చేతుల్తోనూ తపతపా కొట్టింది. ఆపై లేచి నుంచుని కాళ్లతో కొడుతూ, తన్నుతూ గెంతడం మొదలెట్టింది. నీళ్లు చిందుతున్న కొద్దీ రెచ్చిపోయింది. ఈ విన్యాసమంతా అచ్చం బ్రేకు డ్యాన్సులా వచ్చింది. ఇదిలా ఒళ్లు మరిచిపోయి గెంతుతుంటే జూలో పనిచేసే ఒక వ్యక్తి తన సెల్‌ఫోన్ కెమెరాలో చిత్రీకరించాడు. ఆపై దాన్ని గొరిల్లా బ్రేక్‌డ్యాన్సు అనే పేరుతో ఇంటర్నెట్‌లోని యూట్యూబ్‌లో పెట్టాడు. ఆ వీడియోని ఏకంగా నాలుగు లక్షల 25 వేల మంది చూశారు.

అప్పటి నుంచి ఆ జూకి గిరాకీ పెరిగిపోయింది. అయితే జోలా గారు ఎప్పుడుపడితే అప్పుడు నాట్యం చేసేస్తారేంటీ? దానికి అసలే నలుగురిలోకి రావాలంటే మహాసిగ్గు. అందుకని దాని ఛాంబర్లో నీళ్లు ఒంపుతున్నారు. వాటిని చూసి అది రెచ్చిపోతుంటే, వీక్షకులు కేరింతలు కొడుతున్నారు.

జోలా... ఇప్పుడో స్టార్... పత్రికల్లో... టీవీల్లో... ఇంటర్‌నెట్‌లో... ఎక్కడ చూసినా... జోలా వార్తలే! ఇంతకీ జోలా ఎవరు? ఏం చేసింది?

మాటల కోట

ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని గళ్లలో రాయండి.

1. ఉల్లిగడ్డ O ION
2. ఇష్టము O ION
3. వక్తృత్వము O ION
4. సందర్భము O ION
5. అడ్డుచెప్పు O ION
6. కర్తవ్యము O ION
7. పరిశీలన O ION

- తాన్న రవి, ఉద్దవోలు

మావయ్య డబ్బుతో మంచిపని!

నేను చేసిన మంచిపని

బెంగళూరులో ఉండే మా మామయ్య ఒకసారి మా ఇంటికొచ్చాడు. వెళ్లేప్పుడు ఏదైనా కొనుక్కోమని నాకు రూ. 1000 ఇచ్చాడు. ఎంత వద్దన్నా వినలేదు. నేను ఆ డబ్బుతో ఒక డ్రస్ కొన్నాను. ఇంకా అయిదు వందల రూపాయల మిగిలాయి. వాటితో మా ఇంటికి పక్కన నాలుగో తరగతి చదివే రాజేష్‌కు స్కూల్ డ్రెస్ కొనిచ్చా. వాళ్ల నాన్న చనిపోయాడు. వాళ్లమ్మ కూలీకెళ్లి అతన్ని చదివిస్తుంది. అందుకే ఆ పిల్లాడికి సాయం చేశాను. దానికి రాజేష్ ఎంతో సంతోషించాడు.

- ఎస్. శ్రావణి, 8వతరగతి, మంచిర్యాల

మీరు చేసిన మంచి పనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

వ..వ..వారెవ్వా!

ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని కనుక్కోండి.

1. ఒక కాలం — వ
2. దుస్తులు — వ
3. మర్రిచెట్టు — వ
4. కంఠస్తం — వ
5. ఓ మణి — వ
6. ముఖము — వ
7. మాట — వ
8. రంగు — వ
9. పంది — వ
10. ప్రాయం — వ
11. అడవి — వ

- టి. రామకృష్ణ, పొందూరు

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mislead = తప్పు దోవపట్టించు
- సుత = కూతురు

ఎవరు నేను?

నేను నాలుగు అక్షరాల తెలుగు పదాన్ని. నాలో 1,2 అక్షరాలు కలిపితే లేఖిని అని, 1,4 అక్షరాలు కలిపితే ఏనుగు అని, 3,2 అక్షరాలు కలిపితే సమయం అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- టి. లాలస, శ్రీకాకుళం

పొడుపు కథలు

1. గుండ్రని కుంటలో రెండు గుర్రాలు పరిగెత్తు?
2. చెట్టుకి కాయని కాయ. కొరికితే భలే రుచి?

చిలిపి ప్రశ్న

కాళ్లకు వేసుకోని జోడు?

- ఎల్. నవీన్‌కుమార్, లక్ష్మీనారాయణపురం

ఏమిటో ఆ గ్రహం?

వృత్తంలో లేని ఆంగ్ల అక్షరాలను కనిపెట్టి, వాటితో ఏర్పడే గ్రహం పేరు చెప్పగలరా?

B
Y C S L
O Q M W
D J X N U F
V K P G
I Z

కథ: రేపటికైనా దొరక్కపోతుందా?

గాఢ నిద్రలో జనం. అర్ధరాత్రి. వీధిలో టముకు. 'రండి! లేచి రండి'. ఇళ్లలోని జనమంతా బిలబిలమంటూ వీధిలోకి వెళ్లారు. మంచి వాళ్లంతా దేవతలుగా, చెడ్డవాళ్లంతా అసురులుగా మారిపోయారు. వీధి పాలకడలిగా మారిపోయింది. కవ్వమూ, తాడూ సిద్ధంగా ఉన్నాయి. 'పాలకడలిని చిలకండి. అమృతం వస్తుంది. అది తాగితే తరతరాలపాటు శాంతీ, సుఖమూ లభిస్తాయి' అని ఆకాశవాణి గొంతెత్తి పలికింది. మంచివాళ్లు ఓవైపు, చెడ్డవాళ్లు ఓ వైపూ నిలబడి కడలిని చిలికారు. హాలాహలం వచ్చింది. దాని తీవ్రతకు అమాయకులెందరో బలైపోయారు. తరువాత, కామధేనువు, కల్పతరువూ, నవనిధులు వగైరా అపూర్వ సంపదలన్నీ వచ్చాయి. అవి ఏవీ పేదవాళ్లకు మాత్రం దక్కలేదు. అప్పుడు చివర అమృత కలశం పైకి వచ్చింది.



భజన బృందం ఒకటి వాయిద్యాలు వాయించుకుంటూ గందర గోళంగా స్తుతి గీతాలు పాడుకుంటూ అక్కడికి వచ్చింది. వారి నడుమ చూపరుల మతి తప్పేలా నాట్యమాడుతూ ఓ మోహనాంగి వచ్చింది.

'ఆగండి! ఈ రాజకీయ మాయామోహిని అమృతాన్ని సమ న్యాయంలో అందరికీ పంచుతుంది' అన్నది భజన బృందం. దేవదానవులు ముందుకు వచ్చారు. తొక్కిసలాట జరిగింది. ఎందరో గాయపడ్డారు. వేలాదిమంది పోలీసులు వచ్చి లాఠీ చార్జి చేసి, పేద వాళ్లను వెనక్కు నెట్టేశారు. అమృతం బలవంతులకే లభించింది. పేద వాళ్లకు ఆకలే మిగిలింది.

'అమృతం అయిపోయింది' అంటూ కుండ బోర్లించేసింది మోహిని. 'మిగిలిన వాళ్ల వంతు రేపు! ఇక వెళ్లి నిద్రపొండి!' అంది. నీటి బుడగ పేలినట్లు పాలకడలి టప్పున మాయమైపోయింది. యధారూపాలను పొందిన జనం వారి వారి ఇళ్లవైపు కదిలారు. ఆవలింతలు పెడుతూ పడకల మీదికి వాలారు. అమృతానికి నోచుకోని పేదవాళ్లం దరూ రేపటికైనా దొరక్క పోతుందా? అనుకుంటూ కళ్లు మూసుకున్నారు. రాత్రి ఏం జరిగిందీ వాళ్లకు గుర్తులేదు. అంతా మరిచిపోయారు. ఇలా ఎన్ని రాత్రులు గడిచాయో? ఇంకెన్ని రాత్రులు గడవాలో?

- కలువకొలను సదానంద

చుక్కలు కలపండి!



జవాబులు: మాటల కోట: 1. Onion 2. Option 3. Oration 4. Occasion 5. Objection 6. Obligation 7. Observation వ..వ..వారెవ్వా: 1. మధ్యంతరం 2. వస్త్రాలు 3. మఱ్ఱిచెట్టు 4. వల్లె 5. మణిం 6. మఱమం 7. మరమం 8. మఱుం 9. మధ్యం 10. మధ్యస్థి 11. మధ్యం ఏ గ్రహం: Earth తెలుగుభాష: 1. ఇంగ్లీషులో కనుక్కోండి 2. 1969 3. ఇందిరాగాంధీ మొదటి మహిళా ప్రధాని 4. మంగళగిరి చీరల్లో 5 కి.మీ. దూరం చీరల్లో మంగళగిరి చీరలు ఎక్కడ తయారవుతాయి: మంగళగిరి చీరలు తయారవుతాయి: కృష్ణాజిల్లా

హాయ్! ఓజీ!!

మంచు కొండ మీద ఓ గుహ... భారత దేశంలోనే పెద్దది... ఉన్నది 12,000 అడుగుల ఎత్తున... అక్కడికి వెళ్లడమే ఎంతో కష్టం... అయినా లక్షలాది మంది దర్శిస్తారు... అదే అమర్‌నాథ్!

అతి పెద్ద గుహలో అద్భుత లింగం!

ఓసారి పార్వతీదేవికి జీవరహస్యం, అమరత్వం గురించి తెలుసుకోవాలనే కోరిక కలిగింది. శివుడిని అడిగింది. మంచు కొండల్లో ఎవరూ లేని ఏకాంత ప్రదేశంలో దానిని వివరించాడు. ఆ అమర కథను చెప్పిన స్థలమే అమర్‌నాథ్ గుహ! జమ్మూకాశ్మీర్ రాజధాని శ్రీనగర్‌కు 141 కిలోమీటర్ల దూరంలోని మంచు కొండపై, సముద్రమట్టానికి 12,756 అడుగుల ఎత్తున ఉన్న అమర్‌నాథ్ గురించిన పురాణ కథ ఇది. దేశంలోనే అతి పెద్ద గుహగా 75 అడుగుల ఎత్తు, 40 గజాల వైశాల్యంతో ఉండే ఇందులో ఏటా జూన్, ఆగస్టుల మధ్య కాలంలో మంచు శివలింగాకారంలో ఏర్పడడం ఓ భౌగోళిక అద్భుతం. ప్రసిద్ధ శైవక్షేత్రంగా పేరొందిన ఇక్కడికి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి లక్షలాది మంది భక్తులు వస్తుంటారు.

అమర్‌నాథ్ గుహ బుటామాలిక్ అనే ఓ ముస్లిం బాలుడి వల్ల బయటపడడం ఒక విశేషం. తప్పిపోయిన గొర్రె కోసం వెతుకుతూ మంచు కొండ ఎక్కినప్పుడు తొలిసారిగా దీన్ని చూశాడని చెబుతారు. ఇప్పటికీ ఆ బాలుడి వంశస్థులు అక్కడే ఉంటారు. అమర్‌నాథ్ సంబంధించిన ప్రస్తావన క్రీస్తుపూర్వం 34 నుంచి అనేక గ్రంథాలు, చారిత్రక ఆధారాలలో కనిపిస్తుంది. భక్తులు పహల్గామ్ అనే ఊరి నుంచి 42 కిలోమీటర్ల దూరం కాలినడకన మంచు కొండ ఎక్కుతారు.

జీవరహస్యాన్ని ఎవరూ లేని చోట చెప్పాలనుకున్న శివుడు, పహల్గామ్‌లో నందిని వదిలేసి పార్వతితో కొండెక్కాడని చెబుతారు. మార్గమధ్యంలో చందన్‌వరి వద్ద నెలవంకని, శేష్‌నాగ్ సరస్సు వద్ద కంఠాభరణమైన పాముని, మహాగుణాస్ పర్వతం వద్ద గణేశుడిని, పంజితర్ణి వద్ద పంచ భూతాల్ని విడిచిపెట్టాడు. త్రినేత్రంలోని కాలాగ్నిని కూడా వదిలి ఏ జీవి కనిపించినా భస్మం చేయమని ఆదేశించి గుహలో ప్రవేశించాడు. శివుడు ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా తను పరుచుకున్న జింక చర్మం కింద ఉన్న రంధ్రంలో రెండు పావురాలు ఉండిపోయి శివుడి చెప్పిన రహస్యాన్ని విన్నాయి. వాటికి శివుడు అమరత్వాన్ని ప్రసాదించాడని, అవి ఇప్పటికీ అమర్‌నాథ్ గుహలో కనిపిస్తాయని భక్తులు నమ్ముతారు.

అమర్‌నాథ్ గుహకి పైభాగంలో ఉండే రామకుండం అనే సరస్సు నుంచి బొట్టు బొట్టుగా పడే నీరు గడ్డకడుగూ ఏడడుగుల ఎత్తయిన శివలింగంగా ఏర్పడుతుంది. దీని ఎత్తు చంద్రుని హెచ్చుతగ్గులను బట్టి మారుతుందని చెబుతారు.



ప్రపంచంలో...

ఎత్తయిన అగ్నిపర్వతం హవాయ్‌లో ఉన్న మౌనా కీ

పట్టుదల అనే సారవంతమైన భూమిలోనే విజయం అన్న మొక్క మొలుస్తుంది.
- బోవీ

గబగబా అనండి!

Feel a fell,
a funny feel
A funny feel, a feel
If u feel the feel
I feel. I feel u the
feel, i feel.

నా ఆటోగ్రాఫ్

చార్లెస్ డార్విన్
శాస్త్రవేత్త

మధ్యవి మాయం!

తెలుగు ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని గళ్లలో రాయండి

1. గొంతు	T					T
2. మందుగోళీ	T					T
3. సామర్థ్యం	T					T
4. లక్ష్యం	T					T
5. చికిత్సచేయు	T					T
6. దాహం	T					T
7. బెదిరింపు	T					T
8. పాడుపు	T					T
9. చీటి	T					T
10. మరుగుదొడ్డి	T					T

-టి. రామకృష్ణ, పొందూరు

బొమ్మలో బొమ్మ!

నేనెవరు?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 2,3,6 అక్షరాలకు గాలి అని,5,3,4 అక్షరాలకు చమురు అని, 1,5,3,4 అక్షరాలకు భూమి అని, 5,6 అక్షరాలకు లేక అని, 1,2,3,4 అక్షరాలకు సముద్రయానం అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

– జి. గాయత్రి, హైదరాబాద్

నవ్వుల జల్లులు!

వెంకట్: ఈ రోజు టీవీలో పదడుగుల పెద్ద పాము గురించి చూపిస్తారట...

వెంగళప్ప: మాది చిన్న టీవీగా? అంత పెద్ద పాము పట్టదు!

- వి. రిత్విక్, పుత్తూరు



ట్యూషన్ మాస్టారు: అపకారికి ఉపకారము చేయడం అంటే ఏమిటిరా రవి?

విద్యార్థులు: మీరు కొడుతున్నా సరే మేము ఫీజులు కట్టడం.

- ఆర్. సంగంనాయుడు, జరజాపుపేట



ఈ క్రికెటర్ ఎవరు?

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mock = నకిలీ
- మకరందము = పూలల్లోని తేనె

చివరి ప్రశ్న

ఎవరికీ నచ్చని నారి?

- ఎల్. నవీన్‌కుమార్, లక్ష్మీనారాయణపురం

వీళ్లలో వరుస వీరా?

- శ్రీనివాస్

అవి ఉప్పు నీటినే తాగుతాయా?

ప్రశ్న: సముద్రంలో నివసించే జలచరాలు ఉప్పు నీటినే తాగుతాయా? లేక వాటికి ఉప్పును వేరు చేసే ప్రక్రియ ఏదైనా ఉంటుందా?

-బి. రాజేశ్వర్, పాన్కల్

జవాబు: మన శరీరంలో పోగయ్యే లవణాల్ని, ఇతర నిరర్థక పదార్థాల్ని మన శరీరం మూత్రం, చెమట రూపంలో విసర్జించి క్రమబద్ధీకరించుకుంటుంది. అలాగే సముద్రంలో ఉండే జలచరాలు కూడా తమ శరీరాల్లో జరిగే ప్రత్యేక యంత్రాంగం (reverse osmosis) ద్వారా లవణీయతను క్రమబద్ధం చేసుకుంటాయి. అందువల్లనే కొన్ని సముద్రపు చేపల్ని తిన్నప్పుడు అవి ఉప్పగా ఉండకపోవడాన్ని గమనించవచ్చు. అయితే మంచినీటిలో మనుగడ సాగించే జలచరాలతో పోలిస్తే సముద్రంలో ఉండే వాటి శరీర కణాల్లో లవణీయత కొంత ఎక్కువగానే ఉంటుంది. వాటి శరీరాల్లో జరిగే కొన్ని విద్యుత్ రసాయనిక ప్రక్రియల ద్వారా సముద్రపు జలచరాలు నీటిలో లవణీయతను తగ్గించుకోగలుగుతాయి. ఈ ప్రక్రియనే అయాను పంపు (Ion Pump) అంటారు.

-ప్రొ॥ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; రాష్ట్రకమిటీ, జనవిజ్ఞాన వేదిక

జవాబులు: పదసంపద: 1. Throat 2. Tablet 3. Talent 4. Target 5. Treat 6. Thirst 7. Threat 8. Thrift 9. Ticket 10. Toilet చివరి ప్రశ్న: Sailor ఈ క్రికెటర్: M,N

అలా తప్పించుకున్నాం!

ఒకసారి ఏమయిందంటే..

ఒకసారి మా స్నేహితులమంతా కలిసి ఆడుకోవడానికి మైదానానికి వెళ్లాం. కాసేపు ఆడుకున్న తరువాత నేను నీళ్ల ప్యాకెట్ కొనడానికి వెళ్లాను. వచ్చేసరికి మా స్నేహితులంతా బిక్కుబిక్కు మంటూ ఓ మూల నిల్చున్నారు. వారి చుట్టూ కోతులు ఉన్నాయి. నాకు చాలా భయమేసింది. వెంటనే వెళ్లి కొట్టు దగ్గర కొన్ని అరటిపళ్లు కొని తెచ్చా. అరటిపళ్లు మైదానంలో ఓ పక్కన కోతులకి కనిపించేలా పెట్టా. అంతే అవన్నీ అరిటిపళ్ల దగ్గరికి వెళ్లిపోయాయి. ఇంతలో మా స్నేహితులంతా మైదానం నుంచి బయటికి వచ్చేశారు. అంతా కలిసి హమ్మయ్య అనుకుని ఇంటికి వెళ్లిపోయాం.

- పి. రాహుల్‌సాయి, 6వ తరగతి, వరంగల్

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net



నవ్వండి! ఓజ్జో!!

సిరి గల దేవుని కథ!

ఇంతకాలం తిరుపతి వెంకన్న... 'సిరి'గల వాడు! ఇప్పుడు కేరళ పద్మనాభుడు... అనంత 'సిరి'గలవాడు!! లక్ష కోట్లకు మించిన ఆస్తులు బయటపడిన ఈ దేవాలయం వెనుక కథలేంటో తెలుసుకుందామా!



చాలా కాలం క్రితం దివాకరుడనే మునీశ్వరుడు కృష్ణుని కోసం తపస్సు చేశాడు. ఆ తపస్సుకు మెచ్చిన కృష్ణుడు ఓ బాలుడి రూపంలో వచ్చి ఆ ముని పూజించే సాలగ్రామాన్ని గుటుక్కున మింగి పారిపోయాడు. ముని తరిమేసరికి ఓ చెట్టు చాటుకి వెళ్లి మాయమయ్యాడు. చూస్తుండగానే ఆ చెట్టు శేషతల్పం మీద పడుకున్న విష్ణుమూర్తిగా అతి పెద్ద విగ్రహంగా మారిపోయింది. అప్పుడా ముని ప్రార్థన మేరకు పరిమాణం తగ్గిపోయింది. అలా తగ్గిన విగ్రహాన్నే ఇప్పుడు కేరళలోని తిరువనంతపురం అనంత పద్మనాభ స్వామి ఆలయంలో భక్తులు దర్శిస్తారు. అయినా మూడు ద్వారాల నుంచి చూస్తే కానీ పూర్తిగా చూడలేనంత పెద్దగా ఇక్కడి విగ్రహం ఉంటుంది. నూరు అడుగుల ఎత్తుగా, ఏడంతస్తులతో నిర్మితమైన గాలిగోపురం అద్భుత శిల్పకళా వైభవంతో ఆకట్టుకుంటుంది. అందమైన అలంకారాలతో చెక్కిన 365 గ్రానైట్ స్థంభాల మండపం ప్రాచీన శిల్పుల నైపుణ్యాన్ని కళ్లకు కడుతుంది. స్కంద, పద్మ పురాణాల ప్రకారం ఏడు పరశురామ క్షేత్రాల్లో ఒకటిగా, 108 విష్ణు 'దివ్య దేశాలు'లో ఒకటిగా ఈ ఆలయం భక్తులను అలరిస్తుంది.

చరిత్ర కేసి దృష్టి సారిస్తే ఎట్టువీటి పిల్లమ్మార్ వంశస్థుల నుంచి స్వాధీనం చేసుకున్న ట్రావెన్‌కోర్ సంస్థానాధీశుడు మార్తాండవర్మ ఈ ఆలయాన్ని తీర్చిదిద్దాడు. రాజ్యాన్ని పద్మనాభస్వామికే అంకితమివ్వడమే కాకుండా స్వామి శంఖాన్నే రాజచిహ్నంగా చేసుకున్నాడు. తమ వంశస్థులమంతా ఆయన సేవకులమేనని ప్రతిజ్ఞ చేశాడు. అందుకనే పద్మనాభస్వామికి పెరుమాళ్ (చక్రవర్తి) అనే నామం స్థిరపడింది.

- నేపాల్‌లోని గండకీ నదిలో మాత్రమే దొరికే పవిత్ర శిలలైన సాలగ్రామాలను ఏనుగుల మీద తెప్పించి విగ్రహాన్ని రూపొందించారని చెబుతారు. మొత్తం 12008 సాలగ్రామాల్ని వాడారు.
- విగ్రహం మొత్తం బంగారంతో తయారైందేనని కానీ దండయాత్రల నుంచి కాపాడేందుకు దానిపై ప్రత్యేకమైన పూత పూశారనే వాదన ఉంది. అందుకే అభిషేకం చేయరు. నిర్మాల్యాన్ని కూడా నెమలి ఈకలతో తొలగిస్తారు.
- స్వామి శంఖం ఇప్పటికీ కేరళ రాష్ట్ర చిహ్నంలో భాగంగా ఉండడం విశేషం.

మామా!!

తెలుగు ఆధారాలతో ఇంగ్లీషు పదాలు కనుక్కోండి.

1. మనిషి MA
2. చాలా MA
3. గుర్తు MA
4. అంగారకుడు MA
5. అయిదో నెల MA
6. అగ్గిపుల్ల MA
7. ద్రవ్యరాశి MA
8. ముసుగు MA

- తాటి అఖిల, నిఖిల, వేదాయపాలెం

సినిమా క్విజ్

పక్కఫోటోలో ఉన్న హీరోయిన్ ఎవరో పోల్చుకున్నారుగా! అయితే ఆమె గురించి కింద ఇచ్చిన ప్రశ్నలకి జవాబులు చెప్పండి.

1. మొదటి సినిమా?
2. తొలి ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్నది ఏ సినిమాకి?
3. పుట్టిన నగరం?
4. బాయ్స్ సినిమాలో ఆమె పాత్ర పేరు?
5. ఆమె పేరుకి అర్థం?

పద చిత్రం!

పక్కనున్న బొమ్మలు, గడుల్లోని అక్షరాల ఆధారంగా పట్టికను పూరించగలరా?

క		ర	✸	కొ
	✸		✸	
✸	✸	ము		రి
	ణం	✸	✸	
	✸	వం		

అన్నీ గుడులే

ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని రాయండి. అవన్నీ గుణింతంలోని గుడి ఉండే పదాలే!

1. కొండ
2. అధికం
3. తుంటరి
4. కాంతి
5. ఆకాశం
6. రాత్రి
7. వ్రాత
8. బ్రహ్మ
9. పువ్వు
10. లక్ష్మీదేవి
11. శబ్దం

- తాన్న రవి, ఉద్దవోలు

చిలిపి ప్రశ్న

జలుబు ముక్కుకే ఎందుకు చేస్తుంది?

- పి. సత్యనారాయణ, దేవులపల్లి

ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,2,6,7 అక్షరాలకు మంజూరు చేయడం అని, 7,5,2 అక్షరాలకు తేనీరు, 1,2,7,5 అక్షరాలకు ప్రవేశ ద్వారం అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mob = అల్లరిమూక
- మల్లిక = మల్లెతీగ

ఎటో వెళ్లిపోయింది మనుసూ... ఇలా ఒంటరయ్యింది వయసూ...

ఫన్నీగా...

చిట్టి మార్కుల్లో గట్టి లెక్క!

మెదడుకు మేత!

పత్రికల్లో వచ్చే క్రాస్‌వర్డ్ పజిల్స్ అంటే చిట్టికి చాలా ఇష్టం. ప్రతీ రోజూ ఒకటి వంతున క్రమం తప్పకుండా వాటిని చేస్తూ ఉంటుంది. ఓ సారి కరెక్ట్‌గా చేసిన వాటికి రెండు మార్కులు వేసుకుని, చేయలేకపోయిన వాటికి మూడు మార్కుల వంతున తీసివేసుకోవాలని నిర్ణయించుకుంది. అలా ఒక నెల రోజుల తర్వాత స్కోర్ చూసుకుంటే ఆమెకు సున్నా మార్కులు వచ్చాయి. మరి ఆమె ఎన్ని కరెక్టుగా చేయగలిగింది?

జవాబు: చిట్టి రాసిన 18 క్రాస్‌వర్డ్స్ చొప్పున చొప్పున 36 మార్కులు అయితే, వాటన్నిటి నుంచి 12 క్రాస్‌వర్డ్స్ చొప్పున మార్కు 3 చొప్పున 36 మార్కులు తీసివేస్తే నాకు సున్నా. ఇక్కడ రెండు మార్కు చొప్పున 12 క్రాస్‌వర్డ్స్ మార్కులు 24 మార్కులు. 17 క్రాస్‌వర్డ్స్ చొప్పున 10 మార్కులు, 17 క్రాస్‌వర్డ్స్ చొప్పున 5 మార్కులు తీసివేస్తే నాకు సున్నా. 16 క్రాస్‌వర్డ్స్ చొప్పున 15 మార్కులు అయితే, 16 క్రాస్‌వర్డ్స్ చొప్పున 15 మార్కులు తీసివేస్తే నాకు సున్నా. 15 క్రాస్‌వర్డ్స్ చొప్పున 30 మార్కులు అయితే, 15 క్రాస్‌వర్డ్స్ చొప్పున 15 మార్కులు తీసివేస్తే నాకు సున్నా. అంటే 15 క్రాస్‌వర్డ్స్ చొప్పున మార్కు 2 చొప్పున 30 మార్కులు. 18 క్రాస్‌వర్డ్స్ చొప్పున 36 మార్కులు.

చుక్కలు కలపండి

జవాబులు: చిత్రం: 1. Man 2. Many 3. Mark 4. Mars 5. May 6. Match 7. Mass 8. Mask ఆర్థ్రమంతరాలు: 1. గం 2. పంచ 3. పంచ 4. జగ 5. మం 6. మం 7. పం 8. పం 9. పం 10. పం 11. పంచమ క్విజ్: 1. అంగం 2. దస్తావేజు 3. మాంబలం 4. చాంతాడు 5. అయిదవనెల: Garment తాపత్రయం: బట్ట (Eyes) మనుషులు కాలుష్యం తగ్గించండి: బాణం, మాయం, గరం, కన్ను, జాన్, కన్నెపిల్ల, మంచం, మాయం, కత్తి

కట్టుకట్టించి ఇంట్లో దిగబెట్టా!

నేను చేసిన మంచిపని!

ఒకసారి నేను రోడ్డు పక్క నుంచి నడుచుకుంటూ వెళుతున్నా. ఒక ముసలామె ట్రాఫిక్‌లో చిక్కుకుని రోడ్డు దాటరాక అటూ ఇటూ హడావుడి గా పరుగెత్తసాగింది. ఇంతలో ఒక సైక్లిస్టు ఆమెను ఢీకొట్టాడు. ఆ అవ్వ కిందపడిపోయి చేయికి చిన్నచిన్న గాయాలయ్యాయి. నేను వెంటనే ఆమె దగ్గరికెళ్లి చేయి పట్టుకుని పైకి లేపి, నెమ్మదిగా రోడ్డుదాటించి, అక్కడున్న మందుల దుకాణం దగ్గరికి తీసుకొచ్చా. ప్లాస్టర్ వేసి, కట్టుకట్టించి, ఆ అవ్వ ఇంటిదాకా వెళ్లి దిగబెట్టా. దానికి వాళ్ల కుటుంబసభ్యులు నాకు ఎంతగానో కృతజ్ఞతలు తెలిపారు.

- దుగ్గి సుమన్ చక్రవర్తి, 9వ తరగతి, హుజూర్‌నగర్

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net



మంచిపని ఎప్పుడూ మంచి ఫలితాన్నే ఇస్తుంది.

- గాంధీజీ

హాయ్! ఓజ్జీ!!

అదొక అందాల నగరం... 5000 ఏళ్ల నాటిది... ఇప్పుడు బయటపడింది! అందరినీ ఆశ్చర్యపరుస్తోంది!

అలల కింద అందాల నగరం!

చక్కని భవనాలు... విశాలమైన వీధులు... ప్రార్థనాలయాలు... ఇళ్లు... దుకాణాలు... వెరశి అదొక అందాల పురాతన నగరం. సెలవుల్లో వెళ్లి చూసొద్దాం అనుకోకండి. ఎందుకంటే అది భూమ్మీద లేదు. దాన్ని చూడాలంటే స్కూబా డైవర్ల దుస్తులు వేసుకుని బుడుంగున సముద్రంలోకి దూకేయాలి. అంతపని చేయలేం కానీ, దాని వివరాలు తెలుసుకుందాం!

అలల కింద మునిగిపోయి అబ్బుర పరుస్తున్న ఆ నగరానికి పాప్లోపెట్రీ అని పేరు పెట్టారు. పురాతత్వ శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపి ఇది క్రీస్తుపూర్వం 2800 సంవత్సరాలకు పూర్వం భూమ్మీద ఉండేదని, వెయ్యేళ్ల క్రితం సముద్రంలో మునిగిపోయిందని చెబుతున్నారు. ప్రపంచం మొత్తం మీద నీటి అడుగున బయటపడిన అతి పెద్ద నగరం ఇదేనని తేల్చారు. దీనిపై ఇప్పుడు అత్యాధునిక పరికరాలతో పరిశోధన చేస్తున్నారు. రెండేళ్లలో పూర్తి వివరాలు చెబుతామంటున్నారు.

ఇంతకీ ఇదెక్కడ ఉంది? గ్రీసు దేశంలోని లొకానియా ప్రాంతంలో ఉన్న దీని గురించి తొలిసారిగా 1867లో తెలిసింది. దాన్ని కనుగొన్న శాస్త్రవేత్త నికొలాస్ ఫ్లెమింగ్ ఆధ్వర్యంలోనే ఇప్పుడు త్రీడీ డిజిటల్ సర్వే, సోలార్ మ్యాపింగ్ జరుగుతోంది. ఈ నగరంలో మైసేనియన్లు (Mycenaean) అనే వారు ఉండేవారు. గ్రీకు మాట్లాడిన మొట్టమొదటి జాతి వీరిదేనని అంచనా.

ONపదాలు

తెలుగు ఆధారాలతో ఇంగ్లీషు పదాలు కనుక్కోండి.

1. ఎముక		ON	
2. పొడవైన		ON	
3. పాట		ON	
4. చెరువు		ON	
5. సన్యాసి		ON	
6. స్వరము		ON	
7. శంఖము		ON	
8. మండలం		ON	

- రాగం కనకభాస్కర్రావు, అంగర

పదాల వెల్లువ

కింద ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని కనుక్కోండి.

1. ధర	వె		
2. పిచ్చి	వె		
3. తెల్లదనం	వె		
4. సహస్రము	వె		
5. వీపు	వె		
6. ఒక కలప	వె		
7. చంద్రకాంతి	వె		
8. ఒక పండు	వె		
9. ప్రకాశం	వె		
10. తక్కువ	వె		

- టి. రామకృష్ణ, శ్రీకాకుళం

తికమక బంధం!!

రాజుకు మణి అన్న. మణికి సోము బావ. సోముకు అరుణ అత్త. అరుణ కొడుకు శేఖర్. మరి శేఖర్, రాజుల మధ్య ఉన్న సంబంధమేమిటి?

కాసేపు సరదాగా!!

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mold = బూజు
- ప్రాచి = తూర్పు

చిలిపి ప్రశ్న

చెట్లుండని వనం?

-మువ్వల రామారావు, ఉద్దవోలు

అమెరికా పెన్సిల్వేనియాలోని లేక్ మూంట్ పార్కులో ఉన్న రోలర్ కోస్టర్‌ను 1902 నుంచి నడుపుతున్నారు. ప్రపంచంలోనే ఇది పాతది

ఎవరీ సంగీత దర్శకుడు?



నా ఆటోగ్రాఫ్

బాబూ జగ్జీవన్‌రామ్

ఈ కాళ్లు దేనివి?

పొడుపు కథ

చెడ్డగాలి విడుచుచుండు, మంచిగాలి పీల్చుచుండు, ఏడు అంకెలాగునుండు ఏమది?

ఆటోలో అయోమయం!

ఒకసారి బొమ్మలు గీయడానికి తెల్లకాగితాలకోసం దుకాణానికి నడుకుచుంటూ వెళ్లాను. అక్కడికి మా ఇల్లు చాలా దూరం. వచ్చేప్పుడు మా ఇంటి వైపు వెళుతున్న ఒక ఆటోను చూశా. దాంట్లో ప్రయాణికులు లేరు. అది నిదానంగా వెళుతుంటే డ్రైవర్‌కు తెలీకుండా మెల్లగా ఎక్కా. కానీ మా ఇంటిముందుకొచ్చాక అది చాలా వేగంగా వెళ్ల సాగింది. అప్పుడు నాకేం చేయాలో తోచలేదు. 'అంకుల్ ఆపండి' అని అరిచేసరికి డ్రైవర్ చూసి అవాక్కయ్యాడు. తెలీకుండా ఎక్కినందుకు మందలించాడు. మళ్లీ అలాంటి చిలిపి పనులు ఎప్పుడూ చేయలేదు.

- వి. శివప్రసాద్, 9వ తరగతి, తిరుపతి

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

కవలలేవీ?



తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే palindromes ఇవిగో.

- GO DELIVER A DARE, VILE DOG!
- I, MAN, AM REGAL, A GERMAN AM I.
- I PREFER PI.
- I SAW A CROW, ORCA WAS I.

జవాబులు

ONపదాలు: 1. Bone 2. Long 3. Song 4. Pond 5. Monk 6. Tone 7. Cone 8. Zone

పదాల వెల్లువ: 1. వెల 2. పిచ్చి 3. తెల్లదనం 4. సహస్రము 5. వీపు 6. కలప 7. వెన్నెల 8. పండు 9. వెలుగు 10. తక్కువ

తికమక బంధం: రాజుకు మణి అన్న. మణికి సోము బావ. సోముకు అరుణ అత్త. అరుణ కొడుకు శేఖర్. మరి శేఖర్, రాజుల మధ్య ఉన్న సంబంధమేమిటి? తండ్రీ కొడుకులు

కవలలేవీ: A,C

రంగులెలా కనిపిస్తున్నాయి?

ప్రశ్న: మన కళ్లు వివిధ వర్ణాలను ఎలా గుర్తించ గలుగుతున్నాయి?

-ఎస్. రత్నాకర్, భీమవరం

జవాబు: మనం ఏదైనా వస్తువును చూస్తున్నామంటే దానర్థం దాని మీద పడిన కాంతి కిరణాలు పరావర్తనం చెంది మన కంటిని చేరుతున్నాయనే. మనిషి కన్ను ఊదా (Indigo) రంగు నుంచి ఎరుపు రంగు వరకు విస్తరించి ఉండే వర్ణపటాన్ని గుర్తించగలదని తెలిసిందే. తెల్లగా ఉండే సూర్యకాంతిలో ఈ రంగులన్నీ కలిసి ఉంటాయని చదువుకుని ఉంటారు. మన ముందు కనిపించే వివిధ వస్తువులు తమపై పడే కాంతిలో కొంత భాగాన్నే పరావర్తనం చెందించి, మిగతా భాగాన్ని శోషించుకుంటాయి. ఏ వస్తువు ఏ రంగు కాంతిని పరావర్తనం చేస్తే ఆ రంగులోనే ఆ వస్తువున్నట్టు మనం గుర్తిస్తాం. ఇలా పరావర్తనం చెందిన కాంతి మన కంటిలోకి ప్రవేశించి రెటీనాపై పడుతుంది. రెటీనాపై కాంతిని గ్రహించి స్పందించే గ్రాహక కణాలు (receptor cells) ఉంటాయి. ఇవి ప్రసారం చేసే నాడీ సంబంధిత ప్రేరేపణల (impulses) ఆధారంగా మన మెదడు రంగులను గుర్తిస్తుంది.

రెటీనాపై ఉండే కణాలు ప్రధానంగా రెండు రకాలు. వీటిని రాడ్స్, కోన్స్ అంటారు. కణికల్లాంటి ఆకారంలో ఉండే రాడ్ సెల్స్ తక్కువ కాంతి, చీకట్లను గుర్తిస్తాయి. ఇవి దాదాపు 125 మిలియన్ల వరకూ ఉంటాయి. శంకువు ఆకారంలో ఉండే కోన్ సెల్స్ రంగులను గుర్తిస్తాయి. దాదాపు 6 మిలియన్ల వరకూ ఉండే వీటిలో మళ్లీ మూడు రకాలుంటాయి. వీటిలో కొన్ని నీలి కాంతికి, కొన్ని ఆకుపచ్చని కాంతికి, మరికొన్ని ఎరుపు కాంతికి స్పందిస్తాయి. ఈ కణాలు స్పందించే తీరును బట్టే అనేక వర్ణ మిశ్రమాలను కన్ను గుర్తించగలుగుతుంది. ఈ మూడు రకాల కణాలూ ఒకేసారి స్పందించినప్పుడు మెదడు తెలుపు రంగుకి సంబంధించిన సంకేతాన్ని అందుకుంటుంది.

-ప్రొ॥ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

నవ్వుల జల్లు!

రంగారావు: బ్లాక్‌లో టిక్కెట్ కొనకు. నష్టం.

వెంగళప్ప: అతను కౌంటర్‌లోనే కొని మనకు అమ్ముతున్నాట్ట...!

- ఎ. కొండలరావు, దూసి

బొమ్మలో బొమ్మ!

చెప్పగలరా?

మన దేశంలో అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న. దానికి సంబంధించి క్విజ్ ఇదిగో.

1. భారతరత్న అవార్డును ఎప్పుడు బహుకరిస్తారు?
2. ఈ అవార్డును పొందిన మొట్టమొదటి మహిళ?
3. మరణానంతరం అవార్డును అందుకున్న మొట్టమొదటి వ్యక్తి?
4. ఇంతవరకు ఎంతమంది మహిళలకు ఈ అవార్డును అందించారు?
5. ఈ అవార్డును ఏ ఏడాది ప్రారంభించారు?

హడావుడిగా ఏ పని చేసినా నష్టమే. నిదానంగా తెలివిగా చేసే వాళ్లకి విజయం లభిస్తుంది.

- హెరిడోటస్



హాయ్! బుజ్జీ!!

వారె'వా'

ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని కనుక్కోండి.

1. వర్షము — వా
2. బంధుత్వము — వా
3. సుగ్రీవుని అన్న — వా
4. తోక — వా
5. వంతెన — వా
6. సరస్వతి — వా
7. ఏడురోజులు — వా
8. ప్రమాణము — వా
9. కాకి — వా
10. కోతి — వా
11. వర్తకము — వా
12. కాశీ — వా
13. ముసలితనం — వా

- ఎమ్. వాణి, హైదరాబాద్

జవాబులు: 1. వాన 2. వాడి 3. వాలి 4. వాల 5. వారధి 6. వాణి 7. వారము 8. వాగ్దానము 9. వాయసము 10. వానరము 11. వాణిజ్యము 12. వారణాసి 13. వాడిక్కిలి

జీవులన్నింటిలో గోలనాగమ్మ!

ప్రపంచంలోని జీవులన్నింటిలో... పెద్ద శబ్దం చేసేది ఏది? శాస్త్రవేత్తలు కనిపెట్టారు... తెలుసుకోవాలంటే చదవండి!

మీ దగ్గర స్కేలుందా? దాన్ని తీసుకొచ్చి అందులో రెండు మిల్లీమీటర్లు ఎంతో చూడండి. సరిగ్గా అంతే ఉన్న ఓ చిన్న జీవి ప్రపంచ శాస్త్రవేత్తలందర్నీ ఆశ్చర్యపరిచింది. ఎలాగో తెలుసా? శబ్దం ద్వారా! దాని పరిమాణానికి ఇది పుట్టించే శబ్దాన్ని పోలిస్తే ప్రపంచంలోని ఏ జంతువైనా ఓడిపోవల్సిందే. ఆ శబ్ద తీవ్రత ఎంతో తెలుసా? ఒక ఆర్కెస్ట్రా కార్యక్రమాన్ని మొదటి వరుసలో కూర్చుని విన్నంత! రైలు కూతను ఇంజిన్ పక్కనుంచే విన్నంత! ఇంతకీ ఈ జీవి పేరు చెప్పలేదు కదూ! మైక్రోనెక్టా స్కోల్జీ (Micronecta Scholtzi). ఇదెవరికీ నోరు తిరగదని 'వాటర్ బోట్‌మ్యాన్' అని కూడా అంటున్నారు. ఎందుకంటే ఇది నీటిలో ఉండే జీవే.

శబ్దాన్ని డెసిబెల్స్‌లో కొలుస్తారని తెలుసు కదా? ఆ లెక్కన ఇది చేసే శబ్దం 99.2 డెసిబుల్స్‌గా లెక్కకట్టారు. మనం గ్రంథాలయంలో చిన్నగా మాట్లాడుకునప్పుడు ఆ శబ్ద తీవ్రత 30 డెసిబుల్స్ ఉంటుంది. భారీ ట్రాఫిక్‌లో 60 డెసిబుల్స్ శబ్దం వెలువడుతుంది. బోయింగ్ విమానం పైకి ఎగిరేటప్పుడు 95 డెసిబుల్స్ శబ్దం కలుగుతుంది. వీటితో పోలిస్తే ఈ పురుగ్గారు పుట్టించే గోల విమానాన్నే మించిపోతుందన్నమాట!

సాధారణంగా ఏ శబ్దాన్నైనా నీరు 99 శాతం శోషించుకుంటుంది. అలాంటిది ఇవి నీటి అడుగున చేరి గోల చేస్తుంటే ఆ శబ్దం ఒడ్డున నడిచేవారికి కూడా వినిపిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇంతకీ ఇది ఇంత శబ్దాన్ని ఎలా పుట్టిస్తుందో తెలుసా? తల వెంట్రుకంత సన్నగా ఉండే రెండు శరీర భాగాలను రుద్దడం ద్వారా ఇంత గోల చేస్తున్నాయి. వీటిలో మగవి మాత్రమే ఇలా గోలపెడతాయి.



నా ఆటోగ్రాఫ్

విశ్వనాథన్ ఆనంద్

గబగబా అనండి

* Which wrist watches are swiss wrist watches?
* Dick kicks sticky bricks.
* Shave a single shingle thin.

ఎవరు నేను?

నేను ఎనిమిది అక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,2,8 పదాలు గాడిద అని, 3,4,5,6 అక్షరాలు కలిపితే శ్రేష్ఠ అని, 6,4,1 అక్షరాలు కలిపితే తేనీరు అని, 1,6 అక్షరాలు కలిపితే వద్ద అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- ఎమ్. రామారావు, ఉద్దవోలు

ఎమూ పక్షులు వెనక్కి నడవలేవు.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mono = ఏక
- జోడించు = జతచేయు

చిట్టి ప్రశ్న

ఇంట్లో ఉండే బార్?

- ఎల్. నవీన్‌కుమార్, లక్ష్మీనారాయణపురం

సినిమాలేమిటి?

బొమ్మల్ని బట్టి హీరోలు నటించిన సినిమాలను ఊహించి జతపరచండి.



1 2 3 4

ఎ బి సి డి

ఫన్నీగా...

ఒయ్యారి భామ నీ హంస నడక... ఎందుకే ఈ తొందర..తొందర...

నేను చేసిన మంచిపని!

బహుమానంగా ఐస్‌క్రీం!

ఓసారి కుటుంబమంతా కలిసి తిరుపతికి వెళ్లాము. కొండపైకి నడుచుకుంటూ వెళ్తున్నాము. మధ్యలో అలసట చెంది ఒక చోట మజ్జిగ తాగడానికి ఆగాము. మాతోపాటే కొండ ఎక్కుతున్న ఇద్దరు వ్యక్తులు ఆగి మజ్జిగ తాగారు. వాళ్లలో ఒకతను మజ్జిగ అవ్వకు డబ్బులివ్వడానికి జేబులో చేయిపెట్టాడు. దాంట్లో నుంచి రూ.500 నోటు కింద పడిపోయింది. కానీ అతను చూసుకోలేదు. నేను వెంటనే వెళ్లి అది తీసి ఆయనకిచ్చా నా నిజాయతీకి మెచ్చుకుని వద్దన్నా వినకుండా ఐస్‌క్రీం కొనిచ్చాడు.

– ఎం. లక్ష్మమ్మ, 8వ తరగతి, కృష్ణవేణి విద్యానికేతన్, నాగార్జునసాగర్

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

నమ్మిన బంటు

కథ

వీధి అరుగుమీద కూర్చున్నాడు కామందు కనకయ్య. కండలు తిరిగిన యువకుడొకడు వచ్చి ఆయన ముందర నిలబడ్డాడు. 'అయ్యా! నా పేరు సామిదాసు. ఈ ఊరుకాదు. ఏదైనా పని ఇప్పిస్తే నమ్మకంగా పడుంటాను' అన్నాడు. సరేనన్నట్లు తలాడించాడు కనకయ్య.

అదే సమయంలో ముద్దుగా ఉన్న ఓ చిన్న కుక్కపిల్ల అక్కడికి వచ్చింది. కామందు పాదాల దగ్గర తోకాడిస్తూ కూర్చుంది. 'దయతో పట్టెడన్నం పెడితే చాలు, ప్రాణమైనా ఇస్తాను. నీ క్షేమమే తప్ప ఇంకేమీ కోరుకోను' అంది. కనకయ్య భార్యను పిలిచి 'వీళ్లిద్దరికీ అన్నం పెట్టు' అన్నాడు.

ఆ క్షణం నుంచీ ఆ ఇద్దరికీ ఆ ఇల్లే లోకమైపోయింది. చెప్పిన పని చిటికలో చేసేవాడు సామిదాసు. రాత్రి వేళ అరుగుమీద పడుకుంటున్నాడు. ఠంచనుగా జీతం తీసుకుంటున్నాడు.

కుక్కపిల్లను చిన్నా అని పిలుస్తారందరూ. ఇల్లంతా తిరుగుతూ ఉంటుంది. సామిదాసుతో ఎక్కువ స్నేహం. వాడు ఎక్కడికి వెళ్లినా, వెంబడించి తిరుగుతూ ఉంటుంది. రోజురోజుకీ పెరిగి తోడేలులా తయారైంది.

ఓ రోజున ఇంటిల్లిపాదీ గోదావరి పుష్కరాలకు వెళ్లారు. ముసలి కనకయ్య, ఆయన భార్య ఇంట్లోనే ఉండిపోయారు. వాళ్లకి తోడు చిన్నా, సామిదాసు. అర్ధరాత్రి వేళ సామిదాసు మంచం దిగాడు. మెల్లగా ఇంట్లోకి దూరి కనకయ్య దంపతుల్ని కత్తి తీసి బెదిరించాడు. వాళ్ల నోళ్లలో గుడ్డలు కుక్కి, కట్టిపడేసి, బీరువాలోని నగలు, నగదు దోచి మూటకట్టుకున్నాడు. తలుపు తెరుచుకుని బయటకి వచ్చాడు. తలుపు దగ్గర వేచి ఉన్న చిన్నా వాణ్ని అనుసరించింది.



ఇల్లు దాటి వీధి దీపం కిందికి రాగానే, చిన్నా హఠాత్తుగా వాడి మీదికి లంఘించింది. భీకరంగా మొరుగుతూ వాడి ఒళ్లంతా రక్కింది. ఆ అలజడికి జనం లేచారు. అందరికీ సంగతి అర్థమై సామిదాసును పట్టుకుని, పెడ రెక్కలు విరిచి కట్టారు. కనకయ్య ముందు నిలబెట్టారు. నమ్మిన బంటువనుకుంటే, ఇంత ద్రోహానికి తెగిస్తావా అంటూ సామిదాసుని తిట్టసాగారు. దొంగతో జరిగిన పోట్లాటలో కాలు విరిగిన చిన్నా కుంటుతూ వచ్చింది. కనకయ్య చిటిక వేయగానే ఛెంగున గెంతి ఒళ్లో కూర్చుంది. కనకయ్య దాని ఒళ్లంతా నిమురుతూ, 'లోకంలో నమ్మినబంటు అని ఎవరైనా ఉంటే అది వీడే!' అన్నాడు. సామిదాసును పోలీసులు పట్టుకుపోయారు.

- కలువకొలను సదానంద

చుక్కలు కలపండి



హాయ్! ఓజీ!!

ప్రగతికి ప్రధానమైన అవరోధం ఏదంటే అసహనమే.
- సర్వేపల్లి రాధాకృష్ణన్

అయ్యోపాపం పావలా... వలవలా బాధపడుతోంది... ఇన్నాళ్లూ చెలామణీ అయింది... ఇప్పుడు చెల్లకుండా పోయింది... తన కథేంటో... వ్యథేంటో... తనే చెబుతోంది వినండి!

పావలా జ్ఞాపకాలు పేదిలం!

హలో... నన్ను పోల్చుకున్నారా? నేనూ... పావలానే! ఒకప్పుడు మీ జేబులో గలగల్లాడిన అల్లరి దాన్నే. ఇప్పుడు చిల్లరలో లేకుండా పోయాను. మీ తాతలకి తండ్రులకి నేనింకా బాగా తెలుసు. వాళ్లు తమ చిట్టి గుప్పెట్లో నన్ను బిగించి పట్టుకుని ఏ కొట్టుకో పరిగెత్తుకు వెళితే, దోసెళ్ల నిండా చిరుతిళ్లు వచ్చేవి. చేతిలో పావలా పడితే వాళ్ల కళ్లల్లో కనిపించే వెలుగు నాకింకా గుర్తుంది. కావాలంటే పావలా కథ చెప్పమని తాతయ్యను అడగండి. ఏం చేస్తాం... కాలం ఒకలా ఉంటుందా? ఇప్పుడు నన్ను చూద్దామన్నా నేను కనిపించను. నన్ను మీ ప్రభుత్వం చెల్లని దాన్నిగా ప్రకటించేసింది మరి. ఇప్పుడు నన్ను బిచ్చగాళ్లకిచ్చినా విసిరికొడతారు... ప్చ్!

మీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చేప్పటికి ఒక రూపాయంటే 64 పైసలనే లెక్క ఉండేది. రూపాయిలో 16వ వంతును అణా అనేవారు. తర్వాత పదేళ్లకి 1957లో డెసిమల్ పద్ధతి అమల్లోకి వచ్చినప్పుడు కొత్త పైసల్ని ముద్రించారు. వాటిలో నేనూ ఒకణ్ణి. నా తమ్ముళ్లు ఒక పైసా, రెండు, అయిదు, పది, 20 పైసలైతే, నా అన్నయ్య 50 పైసల నాణెం. కొత్తగా పుట్టాం కాబట్టి మమ్మల్నందర్నీ 'నయా' పైసలనేవారు. అంటే నా వయసు 54 ఏళ్లన్నమాట!

ఒకప్పుడు నాకెంత విలువుండేదని! నన్ను తీసుకుని నాలుగు గుడ్లు ఇచ్చేవారు. ఇప్పుడు రూపాయికే విలువ లేదు. ఇక నేనెంత? నా కళ్లముందే నా తమ్ముళ్లు కనుమరుగైపోయారు. ఇప్పుడు నావంతు. ఏం చేస్తాం? మొదట్లో 2.83 గ్రాముల నికెల్‌తో నన్ను తయారు చేసే వాళ్లు. తరువాత స్టెయిన్‌లెస్ స్టీల్‌తో చేయడం మొదలుపెట్టారు. అదర్రా... నా కథ! ఏ గూట్లోనైనా నేను కనిపిస్తే దాచుకోండేం మరి!

- మన దేశంలో నాణాల్ని వాడడం క్రీస్తు పూర్వం 600 నుంచే వెండి నాణేలను వాడేవారని చెబుతారు.
- ఢిల్లీ సుల్తానులు 12వ శతాబ్దంలో ఇత్తడి నాణాల్ని అమల్లోకి తెచ్చారు.
- బ్రిటిష్ వాళ్లు 1835లో దేశమంతా ఒకే రకమైన డబ్బు వాడకాన్ని పెడుతూ క్వీన్ విక్టోరియా బొమ్మతో వెండి నాణాల్ని విడుదల చేశారు.
- దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1950, ఆగస్టు 15న మొదటిసారి నికెల్‌తో తయారు చేసిన నాణాల్ని ప్రభుత్వం ముద్రించింది.

తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే Palindromes ఇవిగో.

* He won! Killer! rad darrell i know, eh?
* Hey, roy! an i mayor? yeh!

వావ్!

ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని కనుక్కోండి.

1. ఆవు — OW
2. మంచు — OW
3. వరుస — OW
4. ప్రదర్శన — OW
5. ఇప్పుడు — OW
6. కాకి — OW
7. తక్కువైన — OW
8. ప్రవాహం — OW
9. ఎలా — OW
10. నెమ్మదిగా — OW
11. విల్లు — OW
12. కనుబొమ్మ — OW

- రాగం కనభాస్కర్రావు, అంగర

జవాబులు: 1. Cow 2. Snow 3. Row 4. Show 5. Now 6. Crow 7. Low 8. Flow 9. How 10. Slow 11. Bow 12. Brow

ఈ వారం ప్రశ్నలు: 1. ఆవు 2. మంచు 3. వరుస 4. ప్రదర్శన 5. ఇప్పుడు 6. కాకి 7. తక్కువైన 8. ప్రవాహం 9. ఎలా 10. నెమ్మదిగా 11. విల్లు 12. కనుబొమ్మ

నిన్నటివి: Butterfly- బంగారుపాప!

ఈ వారం ప్రశ్నలు: బంగారుపాప

నా ఆటోగ్రాఫ్



అటల్ బిహారీ వాజ్‌పేయ్

కాసేపు కాలక్షేపం..!

నేనెవరు?

నేనొక తొమ్మిది అక్షరాల పదాన్ని. నాలో చివరి మూడక్షరాలకు ఎగురు అని, మొదటి మూడక్షరాలను కాని అని, మొదటి 6 అక్షరాలకు వెన్న అని, 8,5,7,3 అక్షరాలకు ఎడమ అని, 7,8,2,4,5 అక్షరాలకు పిల్లన గ్రోవి అని, 3,2,1 అక్షరాలకు తొట్టి అని అర్థం. ఇంతకూ నేనెవరిని?

- తాన్న రవి, ఉద్దవోలు

మనదేశంలో 500 రకాల మామిడి పండ్లను పండిస్తున్నారు.

ప్రపంచంలో...

ప్రపంచంలో కెల్లా వేగవంతమైన విమానం ఎక్స్-43ఎ జెట్. ఇది గంటకి 7000 మైళ్ల వేగంతో వెళుతుంది.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mosque = మసీదు
- పుష్కరిణి = నది, కోనేరు

చిత్రప్రశ్న

విభూదితో పెట్టని నామాలు?

- ముప్వల రామారావు, ఉద్దవోలు

ఈ హీరో ఎవరు?

పదాల వృత్తం

ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని తెలుగులో రాసి వృత్తాన్ని పూరించండి.

1. మొగ్గ 2. మంచి 3. ఆహారం 4. కలప 5. చెడు 6. దేవుడు 7. పిచ్చి 8. తినిపించు 9. విత్తనం 10. అవసరం 11. నిధి 12. అంధ



- టేకి రామకృష్ణ, పొందూరు

ఆ వాయువుకే ఆ గుణమేల?

ప్రశ్న: ఆక్సిజన్‌కే ఎందుకని దహనకారిణి ధర్మాలుండాలి? మిగిలిన వాయువులకు ఉండదా?

-ఎ.అర్చన, 8వ తరగతి, ఫాతిమా బాలికల ఉన్నత పాఠశాల,వరంగల్

జవాబు: మండే వాటికి దహనశీలి (combustible) లక్షణాలున్నట్టుగాను, ఆక్సిజన్ వంటి వాయువులకు దహన కారిణి (combusting) లక్షణాలున్నట్టుగాను చదువుకుని ఉంటారు. మండేప్పుడు శక్తి ఉష్ణం, కాంతి రూపాల్లో విడుదలవుతుంది. దహనశీలి పదార్థంలోని రసాయనిక శక్తే ఈ ఉష్ణ, కాంతి శక్తులకు మూలం. ఆక్సిజన్ మూలకంలో ఇలాంటి శక్తి ఉండదని లెక్కల్లో ఉంది. శక్తి సాధనంగా ఉన్న దహనశీలిని ఇంధనం (fuel) అని పిలుస్తాము. ఇంధనంలో ఉండే అణువుల్లోని పరమాణువులు ఆక్సీకరణ సంఖ్య (Oxidation state) పెంచుకోడానికి చూస్తాయి. అంటే తమలోని ఎలక్ట్రాన్ల సంఖ్యను తగ్గించుకోవడమన్నమాట. ఇక ఆక్సిజన్‌లో బుణవిద్యుదాత్మకత (electronegetivity) ఎక్కువ. అంటే ఎలక్ట్రాన్లను గ్రహిస్తుందన్నమాట. ఈ లక్షణమే ఆక్సిజన్‌ను దహన సహకారిణిగా మార్చింది.

-ప్రొ॥ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; రాష్ట్ర కమిటీ, జనవిజ్ఞాన వేదిక

దారేదీ?



ఏమైపోయానో అని...!

ఒకసారి ఏమయిందంటే..

నాకు అయిదేళ్ల వయస్సున్నప్పుడు మా పెద్దమ్మ వాళ్లింటికి వెళ్లాము. అమ్మమ్మ వాళ్లు కూడా అదే ఊరులో, కొంచెం దూరంలో ఉంటారు. ఓ రోజు పెద్దమ్మ ఇంట్లో ఆడుకున్న తరువాత అమ్మమ్మ దగ్గరికి తీసుకెళ్లమని అడిగా. కాసేపు అయ్యాక తీసుకెళ్తాం ఉండమని ఎవరి పనుల్లో వారు పడ్డారు. నేను ఎవరికీ చెప్పకుండా నడుచుకుంటూ అమ్మమ్మ వాళ్లింటికి వచ్చేశా. ఇంట్లో నేను కనిపించకపోయేసరికి పెద్దమ్మ వాళ్లు చాలా గాభరపడిపోయారు. చుట్టుపక్కల ఉన్న వాళ్లందరికీ చెప్పేశారు. పెద్దమ్మ ఏడ్చుకుంటూ అమ్మమ్మ ఇంటికి వచ్చి 'బాబు కనిపించడం లేదు' అని చెప్పింది. అంతే అమ్మమ్మ గట్టిగా నవ్వి నన్ను పిలిచింది. నేను లోపలి నుంచి రాగానే పెద్దమ్మ చాలా సంతోషించింది.

- వి.ఎస్. కార్తీక్, 8వ తరగతి, మందమర్రి, ఆదిలాబాద్

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net



మానవులందరూ ఒకటే. వారిని విభజించేది మతమే.
- గాంధీజీ

ఏనుగులు రోజుకు 160 లీటర్ల నీటిని తాగుతాయి.



ముచ్చటగా మూడు! క్విజ్

1. డార్జిలింగ్ ఏ రాష్ట్రంలో ఉంది?
2. చంద్రయాన్-2 రూపకల్పనలో మన దేశానికి సహకరించిన దేశం?
3. భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడు?

హాయ్! ఓజ్జీ!!

ముందేమిటి?

ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని కనుక్కోండి.

1. బాధ్యత [ ] క్కు
2. మాట [ ] క్కు
3. అనేకం [ ] క్కు
4. పొందు [ ] క్కు
5. దిశ [ ] క్కు
6. దాగు [ ] క్కు
7. నాసిక [ ] క్కు
8. నమస్కరించు [ ] క్కు
9. గీరు [ ] క్కు
10. దొరుకు [ ] క్కు

- తాన్న రవి, ఉద్దవోలు

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Moss = నాచు
- పిపాస = దాహము

జవాబులు

ముందేమిటి: 1. జ్ఞాక్కి 2. జ్ఞాక్కి 3. ఇక్కి 4. ఇక్కి 5. ఇక్కి 6. ఇక్కి 7. ఇక్కి 8. ఇక్కి 9. ఇక్కి 10. ఇక్కి ఏమిటి పదాలు: 1. Rib 2. Rice 3. Rich 4. Ride 5. Right 6. Ridge 7. Rigid 8. Risk 9. Ring 10. River పద చిత్రం: 1. పక్కటెముక 2. చిత్రం 3. సంపన్న 4. సవారీ 5. హక్కు 6. శిఖరం 7. కఠినమైన 8. హాని 9. వలయం 10. నది చిలిపి ప్రశ్న: బట్టలు పెట్టలేని పెట్టె: ఇరుకు పెట్టె, ఇరుకు పెట్టె, ఇరుకు పెట్టె,



అసమర్థులకు అవరోధాలుగా కనిపించేవి, సమర్థులకు అవకాశాలుగా కనిపిస్తాయి.

- రాగూర్



మనిషికి రోజుకు 70వేల ఆలోచనలు వస్తాయని అంచనా.

అతి పెద్ద చర్చి గోవాలో ఉన్న సెకెథెడ్రల్ చర్చి. 250 అడుగుల పొడవు, 181 అడుగుల వెడల్పున విస్తరించి ఉంది.

నవ్వండి! ఒళ్లు జాగ్రత్త!!

ఎవరు నేను?

నేనొక అయిదక్షరాల ఆంగ్లపదాన్ని. నాలోని మొదటి రెండక్షరాలకు కాదు అని, 1,2,4,5 అక్షరాలకు ముక్కు అని, 4,3,1 అక్షరాలకు పాపం అని, 4,2,1 అక్షరాలకు కొడుకు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

– తాన్న రవి, ఉద్దవోలు

పొడుపు కథలు

1. ఒక సీసాలో రెండు రంగులు?
2. మడి నిండా నీరు, నీరు పైన వేరు, వేరు పైన పువ్వు?

కవలలేవీ?



ఓ గొర్రె పిల్ల... పెద్ద నగరానికి వచ్చింది... హోటల్‌లో పనికి కుదిరింది... ఇంతకీ ఎక్కడ? ఓ కార్టూన్ ధారావాహికలో...

మహా నగరంలో గొర్రెగారు!

గడ్డి బయళ్లలో పచ్చిక మేస్తూ హాయిగా తిరగాల్సిన గొర్రె పిల్లకి హఠాత్తుగా కష్టాలు వచ్చి పడ్డాయి. ఎవరో కిడ్నాప్ చేశారు. ఇంత వరకు చెపితే చాలు మీకు ఆ గొర్రె వరో? ఎక్కడుంటుందో తెలిసిపోయుం టుంది కదూ! కార్టూన్ నెట్‌వర్క్‌లో 'షీప్ ఇన్ ది సిటీ' కార్టూన్ కార్యక్రమంలో వచ్చే గొర్రెపిల్లే ఇది. దీని కథ మీకు బాగా నచ్చింది కదా! మీకే కాదు చాలా దేశాల్లోని పిల్ల లెందరికో నచ్చింది. ఇది పుట్టి పదేళ్లయింది. మొదటిసారి 2000లో అమెరికాలో ప్రసార మైంది. అక్కడి పిల్లల చేత చప్పట్లు కొట్టించుకుని మిగతా దేశాలకు ప్రయాణమైంది.

ఈ గొర్రెపిల్లే కాదు దాని కథ కూడా బాగుంటుంది. ఒక రైతు దగ్గర బోలెడు గొర్రెలు ఉంటాయి. వాటిలో మన హీరోగారు కూడా ఒకరు. పేరు షీప్. హాయిగా రైతు వేసిన పచ్చిక మేస్తూ, స్నేహితులతో ఆడుకుంటూ గడిపేసేది. అయితే ఆ ఊళ్లో ఒక రహస్య మిలటరీ దళం ఉంది. దానికి నాయ కుడు జనరల్ స్పెసిఫిక్. అతని దగ్గర ఓ పిచ్చి శాస్త్రవేత్త ఉంటాడు. అతని పని కొత్త పరికరాల్ని కనిపెట్ట డమే. ఇతడు ఓ సైకిల్ తయారు చేస్తాడు. దాని మీద కూర్చుని తొక్కితే భవిష్యత్తులోకి, భూతకాలంలోకి వెళ్లిపో వచ్చు. అలాగే గొర్రెతో పనిచేసే ఒక తుపాకీని తయారు చేస్తాడు. మరి ఆ తుపాకి పనిచేయాలంటే గొర్రె కావాలి కదా? తన అనుచరులని 'మంచి గొర్రెని తీసుకురండి' అని పంపిస్తాడు. వాళ్ల కంటికి మన హీరో షీప్ కనిపిస్తుంది. ఇంకేముంది దానిని ఎత్తుకొచ్చేస్తారు.

అసలే హీరో గొర్రె, ఇక ఊరుకుం టుందా? వాళ్లకి బురిడీ ఇచ్చి తప్పించు కుంటుంది. అప్పటివరకూ ఇంటి గడప దాటని గొర్రెగారు ఆ నగర రోడ్లపై ఎన్ని కష్టాలు పడుతుందో! తర్వాత నగర జీవనం అలవాటైపోయి భలే పనులు కూడా చేస్తుంది. ఓ హోట ల్‌లో సర్వర్‌గా చేరుతుంది. డబ్బు సంపాదించి, టీవీ చూస్తూ హాయిగా కాలం గడుపుతుంటుంది. అయినా జనరల్ మనుషులు దానిని వదలరు. వెతుక్కుంటూ వచ్చి ఎలాగోలా ఎత్తుకుపోతుం టారు. ఇలా ఎత్తులు, పైఎత్తు లతో కథ నడుస్తూ ఉంటుంది.



నాకు నచ్చిన కార్టూన్ పాత్ర

అడిగినవారు: సాయిశ్రీహర్షిత, 7వ తరగతి, హైదరాబాద్

సినిమా బంధాలు!

ఖాళీల్లో సరైన పదాలు నింపి అటూ ఇటూ ఉన్న పదాలతో కలిపి చదివితే రెండు సినిమాలు వస్తాయి.

1. చంద			గారు
2. తొలి			దేశం
3. ప్రేమ			గారు
4. మహా			పేద
5. స్టేట్			అల్లుడు
6. గజ			దొంగది
7. ఆరో			ఖలీదు
8. కలి			మారింది
9. ఒరేయ్			వోడు
10. బొబ్బిలి			బిడ్డ
11. చిన్నారి			కోసం

- రాగం కనకభాస్కర్రావు, అంగర

ఒకసారి ఏమయిందంటే..

పోలీసుల సాయంతో...!

మా నాన్నగారి ఉద్యోగరీత్యా మేము దుబాయ్‌లో ఉంటున్నాం. ఓసారి తమ్ముడు, నేనూ స్కూల్ నుంచి ఇంటికి వస్తున్నాం. రోడ్డుకి అటువైపు ఓ పావురం పిల్ల కని పించింది. దానికి కాళ్లకి దారం చిక్కుకుని ఎగరలేక పోతోంది. వాహనాల నుంచి తప్పించుకుని అటూ ఇటూ భయంతో గెంతుతోంది. దానిని కాపాడదాం అంటే మేము రోడ్డుకి ఇటువైపు ఉన్నాం. మా ఆత్రుత చూసి అటుగా వస్తున్న ఓ పోలీసు వ్యాను ఆగింది. వాళ్లకి మేము పావురాన్ని చూపించాం. రోడ్డు దాటి వెళ్లి దానిని జాగ్రత్తగా మా వైపు తీసుకొని వచ్చారు. కాళ్లకి ఉన్న దారం చిక్కుని విడదీసి పావురాన్ని గాలిలోకి ఎగరేశారు. అంతే కాదు పావురం ప్రాణం కాపాడారని మమ్మల్ని మెచ్చుకున్నారు కూడా.

– వేముగంటి జతిన్, దుబాయ్

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Motion = చలనం
- నానుడి = సామెత

తాగలేని ద్రవం?

- బి. రాగదీపిక, పార్వతీపురం

జవాబులు: సినిమా బంధాలు: 1. మామ 2. ప్రేమ 3. ఖైదీ 4. రాజు 5. రౌడీ 6. దొంగ 7. ప్రాణం 8. కాలం 9. రిక్షా 10. పులి 11. స్నేహం **ఎవరునేను?:** Noise **పొడుపు కథలు:** 1. కోడిగుడ్డు 2. దీపం **చిలిపి ప్రశ్న:** ఉపద్రవం! **కవలలేవీ:** A,D

వాటి మధ్య ఏంటి తేడా?

ప్రశ్న: **ఆస్టరాయిడ్లకు, తోకచుక్కలకు మధ్య గల తేడా ఏమిటి?**

-డి. సూర్యారావు, మాచవరం (విజయవాడ)

జవాబు: ఆస్టరాయిడ్లను (Astoroids) గ్రహశకలాలంటారు. రాళ్లు, లోహాలతో కూడిన చిన్న గ్రహాంతర వస్తువులు. ఇవి చాలా వరకు అంగారక (మార్స్), గురు (జూపిటర్) గ్రహాల మధ్య ఉండే 'ఆస్టరా యిడ్ బెల్ట్' అనే ప్రాంతంలో ఉంటూ సూర్యుని చుట్టూ తిరుగుతూ ఉంటాయి. సూర్య కుటుంబం ఏర్పడుతున్న తొలి రోజుల్లో అంగారక, గురు గ్రహాల మధ్య ఒక గ్రహంగా రూపొందలేక మిగిలిపో యిన శకలాలుగా వీటిని భావించవచ్చు. ధూళి కణం నుంచి పెద్ద కొండల వరకు రకరకాల పరిమాణాల్లో ఉండే వీటిని సూర్యకుటుంబంలోని అల్లరిపిల్లలుగా, లఘుగ్రహాలుగా చెబుతుంటారు.

ఇక తోకచుక్కల్ని కామెట్స్ (comets) అంటారు. ఇవి దుమ్ము, తారు, మంచుగడ్డల (నీరు, అమోనియా, మీథేన్, కార్బన్‌డయా క్సైడ్) సమ్మేళనం. వీటిలోని కేంద్రం మాత్రం రాతిమయం. అందువల్ల వీటిని మురికి మంచుగోళాలని కూడా అంటారు.



సూర్యుడు తొలిరోజుల్లో దుమ్ము, వాయువులలాంటి పదార్థాలను రోద సిలోకి చిమ్మనారంభించాడు. ఆ పదార్థాల్లో కొంత భాగం నుంచి గురు, శని, వరుణ, ఇంద్ర గ్రహాలు ఏర్పడగా, మరి కొంత భాగం ప్లూటో కక్ష్య వెలుపల 'ఊర్ట్ మేఘం', 'కూపర్ బెల్ట్' అని పిలుచు కునే ప్రదేశాల్లో ఉంటూ సూర్యుని చుట్టూ ప్రదక్షిణలు చేయసాగింది. మరేదైనా నక్షత్రం సూర్యకుటుంబానికి దగ్గరగా పయనించినప్పుడు దాని గురుత్వాకర్షణ శక్తి వల్ల వీటి నుంచి తప్పించుకున్న పదార్థం సూర్యుని చుట్టూ తిరిగే తోకచు క్కలుగా మారతాయి. సూర్యుని సమీ పించేసరికి తోకచుక్కల్లోని మంచు భాగ మంతా వాయురూపంలోకి మారి తోకగా ఏర్పడుతుంది. గ్రహశకలాల్లో పెద్ద వాటి వ్యాసం వందల కిలోమీటర్లు ఉంటే, తోకచుక్కల వ్యాసం కొన్ని మీటర్లు మాత్రమే ఉంటుంది.

-ప్రొ॥ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

ప్రపంచంలోనే పెద్ద ప్లానిటోరియం!

నక్షత్రశాలకు వెళ్లి రోదసి వింతలు చూడ్డం ఓ సరదా! మరి ప్రపంచంలోనే అతి పెద్దది ఎక్కడుందో తెలుసా?



అంతరిక్షాన్ని కళ్ల ముందు ఆవిష్కరించే నక్షత్రశాల (ప్లానిటోరియం) ఎంతో విజ్ఞానాన్ని అందిస్తుంది. రోదసిలోని గ్రహాల్ని, నక్షత్రాలని, అవి పుట్టిన పరిస్థితుల్ని చూపించే ఇవి దేశదేశాల్లో ఎన్నో ఉన్నాయి. వీటిలో ప్రపంచంలోనే అతి పెద్దది జపాన్‌లోని నగోయా నగరంలో ఉంది. అక్కడి సైన్స్ మ్యూజియం ఆవరణలో నిర్మించిన దీంట్లో ఒకేసారి 350 మంది కూర్చుని చూడొచ్చు. నక్షత్రశాలల్లో ప్రేక్షకుల తలలపైనే పెద్ద గుండ్రని తెర ఉంటుందని, దానిపైకే రోదసి దృశ్యాలు పడతాయని తెలుసుగా? అందుకనే వీటి పైభాగాన్ని అర్ధ గోళాకారం (డోమ్)లో నిర్మిస్తారు. ఎంత పెద్ద డోమ్ ఉంటే అంత విశాలంగా, స్పష్టంగా దృశ్యాలు ఉంటాయి. అలా చూస్తే జపాన్‌లోని ప్లానిటోరియంలోని డోమ్ ఏకంగా 35 మీటర్లు (115 అడుగులు) వెడల్పుగా ఉంటుంది. దీనిలో 360 డిగ్రీలతో ఉండేలా అతి పెద్ద ఎల్సీడీ తెరను ఏర్పాటు చేశారు. ఈ తెరను 700 విడి ఫలకాలతో రూపొందించారు. ఎల్సీడీ టీవీలో దృశ్యాలు ఎలా స్పష్టంగా ఉంటాయో, ఈ ప్లానిటోరియంలో కూడా అంతరిక్ష దృశ్యాలు అద్భుతంగా కనువిందు చేస్తాయి.

ఇక దీంట్లో ప్రదర్శించడానికి విశ్వాన్ని త్రీడీ నమూనాగా తీశారు. అందుకోసం 40 కంప్యూటర్లను, 6 భారీ ప్రొజెక్టర్లను ఏర్పాటు చేశారు. ప్రొజెక్షన్‌కు వాడే అత్యాధునిక పరిజ్ఞానం వల్ల గల దృశ్యాలు ఎన్నో రెట్లు స్పష్టంగా ఉంటాయి. ఈ దృశ్యాలు 24,000 పిక్సల్స్‌తో కూడి ఉంటాయి. అంటే హెచ్.డి. వీడియో (హై డెఫినెషన్)లోని చిత్రాల కన్నా కన్నా 12 రెట్లు ఎక్కువ స్పష్టంగా చూడొచ్చు. ఈ ప్లానిటోరియంలో 12 రాశి చక్రాలు, 9,100 నక్షత్రాలనే కాదు వాటి ధూళిని కూడా చూడొచ్చు. ఇక గ్రహాలైతే అబ్బురపరుస్తాయి. ఇందులో లేజర్ ప్రదర్శలు భలే వినోదాన్నిస్తాయి. శబ్ద పరిజ్ఞానం కూడా ఆధునికమైనదే. ఇందులోని ప్రేక్షకుల కుర్చీలు కూడా 60 డిగ్రీల కోణంలో తిరుగుతూ చక్కని అనుభూతిని కలిగిస్తాయి.

వావ్! ఔర్ వో!!

పువ్వులలో వాసన, మనిషిలో ప్రతిభ ఎంత దాచినా దాగవు.
- నెహ్రూ



నా ఆటోగ్రాఫ్

దేవానంద్

ఏమిటివి?

పదాల అమరికను బట్టి జంతువుల్ని కనుక్కోగలరా?

చిలిపి ప్రశ్న

నింప లేని ఫారం?
- బి. దిలీప్, హైద్రాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Moralist = నీతిబోధకుడు
- జాడ = అడుగుల గుర్తు

పదంలో పదం!

ఆధారాలకు తగ్గ పదాల్ని గళ్లలో రాసి, పక్కనున్న అక్షరంతో కలిపి చదివితే కొత్త పదం వస్తుంది.

1. దండ ఆ
2. ఓ యుగం ఆ
3. కోరిక ఆ
4. ఓ రుచి ఆ
5. ప్రయాణం ఆ
6. రాజ్యము ఆ
7. కట్నం ఆ
8. వంగు ఆ
9. బండి ఆ
10. పువ్వు ఆ
11. బాధ ఆ
12. పలుచన ఆ
13. చోటు ఆ
14. సంతోషం ఆ
15. భూమి ఒక... ఆ

- తాన్న రవి, ఉద్దవోలు

టపాకాయలు పంచిపెట్టా!

నేను చేసిన మంచిపని!

దీపావళికి టపాకాయలు కొనుక్కోడానికి మా నాన్న నాకు రూ. 1000 ఇచ్చారు. ఆ డబ్బుతో నేను బోలెడు క్రాకర్స్ కొన్నాను. అయితే మా ఇంటి దగ్గరొక అనాథాశ్రమం ఉంది. అక్కడిపిల్లలు మేం టపాకాయలు కాలుస్తుంటే ఆనందంతో చూస్తుంటారు. వాళ్లను చూస్తే నాకు చాలా జాలనిపించింది. పాపం! కొనివ్వడానికి వాళ్లకు అమ్మానాన్నా ఉండరుగా అనిపించి నేను కొన్న టపాకాయలు తీసుకెళ్లి వాళ్లకు పంచిపెట్టాను. దానికి వాళ్లు చెప్పలేనంత సంతోషించారు. మా నాన్న కూడా నన్ను మెచ్చుకున్నారు.

- కందుల అర్జున్, ఇవ తరగతి, విజయనగరం

గబ గబా అనండి

* Cooks cook cuocakes quickly.
* A bragging baker baked black bread.
* The sixth sick sheiks son slept.

రాణి తేనెటీగ రోజుకి 1500 గుడ్లు పెడుతుంది.

జవాబులు: పదంలో పదం: 1. మాలిక 2. కలిమి 3. ఇంకా 4. ఇంపు 5. గమ్యం 6. రాజ్యం 7. కట్టెం 8. వాలు 9. వాహనం 10. పిచ్చి 11. దుఃఖం 12. పల్చన 13. స్థానం 14. సుఖం 15. భూమి ఒక్కటే Hundred

ఎవరు నేను?

నేనొక ఏడక్షరాల ఆంగ్లపదాన్ని. నా చివరి మూడక్షరాలకు ఎరుపు రంగు అని, 5,2,3 అక్షరాలకు పరుగు అని, 1,6,3 అక్షరాలకు కోడిపెట్ట అని, 7,6,3 అక్షరాలకు గుహ అని, 1,6,5,4 అక్షరాలకు మంద అని అర్థం. ఇంతకూ నేనెవరిని?

నవ్వుల జల్లులు!

టీచర్: రూపా! నోట్లో ఏం పెట్టుకుంటున్నావ్?
రూప: పిన్ టీచర్!
టీచర్: అలా పెట్టుకోవడం సేఫ్టీ కాదు
రూప: ఇది సేఫ్టీ పిన్ టీచర్...!

వెంగళప్ప: నా పేరు పుస్తకంలో వచ్చింది తెలుసా?
చిన్నారావు: అలాగా! ఇంతకీ ఏ పుస్తకంలో?
వెంగళప్ప: టెలిఫోన్ డైరెక్టరీలో...!

- బి. విశ్వాస్, సికింద్రాబాద్

చిత్రమైన పండు

కథ

ఓ ఉడతపిల్ల ఉంది. దానిపేరు రంగీలా. తాను ఇదివరకెన్నడూ కనని, వినని పండొకటుందని దానికి తెలిసింది. ఓ సారి అది చెరువు గట్టున ఆడుకుంటోంది. ఇద్దరు బైరాగులు చెరువుల్లో స్నానం చేసి గట్టుమీదికి వస్తున్నారు. ఒకడు ఏదో పండు పేరు చెప్పి 'నీ దగ్గరుందా అని అడిగాడు' 'లేదు' అన్నాడు రెండోవాడు. 'దుకాణంలో కొనుక్కుందాంలే!' అన్నాడు. ఇద్దరూ వెళ్లిపోయారు.

ఆ పండు పేరు వినడం అదే తొలిసారి రంగీలాకు. అయితే మరుక్షణంలోనే ఆ పేరు మరిచిపోయింది. తలబద్దలు కొట్టుకున్నా మళ్లీ గుర్తుకురాలేదు. రంగీలా అమ్మ దగ్గరికెళ్లింది. 'అమ్మా నేనెప్పుడూ తినని పండొకటుందమ్మా! దానిపేరు విన్నాను కానీ మరిచిపోయాను. ఏదీ, నీకు తెలిసిన పండల్ల పేర్లన్నీ చెప్పు!' అని అడిగింది. ఉడతమ్మ 'మేడి పండు, జామ పండు, నేరేడు పండు, రేగు పండు...' అంటూ తనకు తెలిసిన పేర్లన్నీ చెప్పింది. 'ఆ పండు పేరు మాత్రం నువ్వు కూడా చెప్పలేదమ్మా!' అంది రంగీలా.

అది చెట్ల కొమ్మల మీదుగా చకచకా దూకుతూ బస్టాండు వద్దకు చేరింది. అక్కడున్న పళ్ల దుకాణాలవైపు చూసింది. అరటిపండు, ఏపిల్ పండు, సపోటా పండు, చీనీ పండు, కమలా పండు, ద్రాక్ష పండు, దానిమ్మ పండు... అన్నీ తనకు తెలిసినవే! తెలియని పండు ఒకటీ లేదు.

మర్నాడు అది బడికి వెళ్లింది. మర్రిచెట్టే ఉడత పిల్లల బడి. తెలిసిన పండ్ల పేర్లు చెప్పమని నేస్తాల్ని అడిగింది రంగీలా. అవి చెప్పాయి... అనాస పండు, దోసపండు, కర్బూజాపండు, గుమ్మడిపండు, పనస పండు, ఈతపండు, బొప్పాయిపండు, మామిడి పండు, వెలగ పండు, తాటి పండు, సీతాఫలం... అన్నీ తనకు తెలిసినవే! బైరాగి చెప్పిన పండు ఎవరికీ తెలిసినట్టులేదు.

ఓ రోజున రోడ్డువార చెట్లమీదుగా ఈలవేస్తూ బడికి వెళ్తుంటే ఆ వింత పండుపేరు రెండోసారి రంగీలా చెవిన పడింది. చెట్టు కింద ఓ బడ్డీకొట్టు ముందర నిలబడి ఓ సాధువు ఆ పండు కావాలని అడుగుతున్నాడు. లేదంటున్నాడు కొట్టువాడు. రంగీలా పొంగిపోయింది. ఆ పేరు మననం చేసుకుంటూ ఒక్క పరుగున బడి చేరుకుంది. 'పంతులు గారూ! విబూదిపండు నేనెప్పుడూ చూడలేదు. ఎక్కడుంటాయి ఆ చెట్లు? ' అని అడిగింది.



'విబూది పండు చెట్లో కాసేది కాదురా దద్దమ్మా! సరే, మీకు విబూదిపండు చూపిస్తాను. రేపు మనం విజ్ఞాన యాత్రకు వెళుతున్నాం' అన్నాడు పంతులయ్య.

మర్నాడు మహాశివరాత్రి పర్వదినం. బడి పిల్లలంతా పంతులయ్యతో కలిసి ఊరి బయట గుట్టమీద ఉన్న శివాలయానికి విహార యాత్రకు వెళ్లారు. సాధువులు, బైరాగులూ గుడిమెట్ల మీద దారి తొలగి కూర్చుని ఉన్నారు. గుట్టకింద కొబ్బరి ఆకులతో కట్టిన దుకాణం ఒకటుంది. అందులో పూజాసామాగ్రి అమ్ముతున్నారు. ఓ పళ్లెం నిండా విబూది పండ్లు కూడా ఉన్నాయి.

'అవిగోరా పిల్లలూ, విబూది పళ్లు!' అన్నాడు పంతులయ్య.

'తలా ఒకటి కొనుక్కు తిందామండీ!' అంది రంగీలా.

'అవి తినటానికి కాదర్రా!'

'మరెందుకండీ? '

'మన వీపుల మీద రాములవారు వేళ్లతో నిమిరిన రేఖలున్నాయికదా! అలాగా, మహాశివుడు, శివభక్తులూ మహా ఇష్టంగా ఒళ్లంతా విబూది రేఖలు రాసుకుంటారు. అది పండుకాని పండు కథ. ఇలాగే, కాయకాని కాయలు కూడా ఉన్నాయి. కాయలేకాదు, వింతవింత పేర్లతో మరెన్నో వస్తువులున్నాయి. వాటి గురించి రేపు బళ్లో వివరంగా చెప్పుకుందాం. ఇక ఇళ్లకు పోదాం పదండి!' అన్నాడు ఉడతల పంతులు.

– కలువకొలను సదానంద

హాయ్! ఓజీ!!

ప్రపంచంలోనే... అత్యధికంగా అమ్ముడయిన పుస్తకాలు ఏవి?
ఎక్కువ డబ్బులు వసూలు చేసిన సినిమాలు ఏవి?
వీటికి సమాధానం ఒకటే... హ్యారీపోటర్!
ఇప్పుడు మరో కొత్త సినిమా వచ్చేస్తోంది!
ఇదే చివరిది కూడా...

'హాం ఫట్' హ్యారీ... అదిగో మళ్లీ!

విచిత్రమైన పాఠశాల. అందులో నేర్పే పాఠాలన్నీ మాయలు, మంత్రాలే. నేర్చుకునేది చిన్నపిల్లలు. ఇక ఆసక్తిలేకుండా ఎలా ఉంటుంది? అందువల్లనే హ్యారీపోటర్ కథలు, సినిమాలు కూడా అందరికీ నచ్చేశాయి. ఆ పాఠశాలలో చేరిన ఓ కుర్రాడే హ్యారీపోటర్ అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ కుర్ర మాయల మరాఠీ హీరో ఇప్పుడు తన స్నేహితులతో కలిసి మళ్లీ మరో సినిమా ద్వారా మన ముందుకు వస్తున్నాడు. అదే 'హ్యారీపోటర్ అండ్ ది డెత్లీ హేలోస్' రెండో భాగం. ఇంతవరకు 7 సినిమాలు విడుదలయ్యాయని తెలుసుగా! ఇది ఎనిమిదోదన్నమాట. దీని మొదటి భాగం కిందటేడాదే విడుదలైంది. ఈ కొత్త సినిమా తీయడానికి 12.5 కోట్ల డాలర్లు ఖర్చయ్యాయి.

హ్యారీపోటర్ హీరో అయితే, అతడిని అంతమొందించాలని చూసే వోల్డ్ మోర్ట్ విలన్ అని తెలుసుగా. ఆ విలన్‌తో ఆఖరిపోరాటానికి ఇందులో హ్యారీ సిద్ధమవుతాడు. అతడి ఆట కట్టించాలంటే ఏడు మాయ వస్తువులు కావాలి. వాటిని సాధించడానికి హ్యారీ, అతడి స్నేహితులు కలిసి ఎలాంటి సాహసాలు చేశారు? వాటి సాయంతో విలన్‌ను ఎలా తుద ముట్టించారు? అదే కథ మరి. ఈ సినిమాలో కనిపించే ఇళ్లు, స్కూలు, సొరంగాల వంటి ప్రదేశాల సెట్ వేయడానికి సుమారు రెండేళ్ల సమయం పట్టింది. వాటి కోసం సుమారు 300 మంది పనివాళ్లు, 25 మంది ఆర్ట్ డైరెక్టర్‌లు పనిచేశారు.

ప్రపంచ వ్యాప్తంగా అధిక ఆదరణ పొందిన బ్రిటిష్ గూఢచారి జేమ్స్‌బాండ్ సినిమాల కన్నా ఇప్పుడు హ్యారీ సినిమాలే ఎక్కువ వసూలు చేశాయని మీకు తెలుసా? బాండ్ 21 సినిమాలు కలిపి ప్రపంచ వ్యాప్తంగా సగటున 220 మిలియన్ డాలర్లని వసూలు చేస్తే, హ్యారీపోటర్ 7 సినిమాలు కలిపి 909 మిలియన్ డాలర్లని వసూలు చేశాయి. అసలు హ్యారీపోటర్ పేరు మీదనే 15 వందల కోట్ల డాలర్ల వ్యాపారం జరుగుతోంది. సుమారు 400 ఉత్పత్తుల అమ్మకాలు జరుగుతున్నాయి.

ఈ కథల్ని రచించిన జేకే రౌలింగ్ ప్రపంచంలోనే ధనవంతురాలైన రచయిత అయ్యింది. హ్యారీ కథతో ఈమె రాసిన ఏడు పుస్తకాలు అన్నీ కలిసి సుమారు 45 కోట్ల కాపీలు అమ్ముడయ్యాయి. హ్యారీ పోటర్ మొదటి పుస్తకం 1997లో విడుదలైతే, మొదటి సినిమా 2001లో విడుదలైంది.

మిత్రుల్ని బహిరంగంగా ప్రశంసించండి. ఒంటరిగా ఉన్నప్పుడే విమర్శించండి.
- సైరస్

నవ్వుల జల్లులు!

డైరెక్టర్: ఇది నువ్వు ఆ బిల్డింగ్ పైనుంచే దూకే సన్నివేశం
హీరో: అమ్మో! నేను చనిపోతే?

డైరెక్టర్: ఏం పర్లేదు. మన సినిమాలో ఇదే చివరి సన్నివేశం...!

- ఎస్. కవిత, నరసరావుపేట

బాగు బాగు!!

ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని కనుక్కోండి.

1. నుయ్యి	బా	
2. ఒక పక్షి	బా	
3. రహదారి	బా	
4. పాప కాదు	బా	
5. అప్పు	బా	
6. నొప్పి	బా	
7. శరం	బా	
8. చిన్నతనం	బా	
9. ఒట్టు	బా	
10. అవ్వ	బా	

- గుడిపూడి రాధికారాణి, మచిలీపట్నం

జవాబులు: బావుబావు: 1. బావి 2. బావుబావు 3. బావు 4. బాబు 5. బాకీ 6. బాధ 7. బాణం 8. బాలిం 9. బాస 10. బాబు

ఈ వారపు బావు: బావిక్రిం

వాళ్లింటికి దిగబెట్టా! ఒకసారి ఏమయిందంటే..

ఓసారి సెలవులకి మా పెద్దమ్మ వాళ్లింటికి వెళ్లాను. అక్కడ రోడ్డు మీద ఆడుకుంటుంటే ఓ తాత కనిపించాడు. చాలా సన్నగా, నీరసంగా ఉన్నాడు. పాపం నడవలేక తూలుతున్నాడు. నాకు అతన్ని చూస్తే చాలా జాలేసింది. అతని దగ్గరికి వెళ్లి 'ఎక్కడికి వెళ్లాలి తాతా? ' అని అడిగాను. ఆయన చిరునామా చెప్పాడు. 'నడవలేకపోతున్నావ్ కదా! నన్ను రమ్మంటావా తోడు' అని అడిగా. అతను సరేనన్నాడు. వెంటనే ఇంట్లో ఉన్న అన్నయ్యని, చెల్లిని కూడా పిలిచా. ముగ్గురం అతని చేయిపట్టుకుని ఇంటి వరకు దిగబెట్టి వచ్చాము.

- ముప్పిడి అఖిల్ రెడ్డి, 5వ తరగతి, బొల్లారం

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

అంకెల పిరమిడ్

పైన పిరమిడ్ ఆకారంలో ఉన్న గడులను చూశారు కదా. ఖాళీ గడుల్లో సరిపోయే సంఖ్యలను నింపాలి. పైన ఉండే ప్రతి సంఖ్య దాని కింద ఉండే రెండు అంకెల మొత్తానికి సమానమవుతుంది.



ఈ హీరో ఎవరు?

గబగబా అనండి

* A shapeless sash sags slowly.
* Stick strictly six sticks stumps.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mutual = పరస్పర
- తీర్పరి = న్యాయాధిపతి

నా ఆటోగ్రాఫ్

రాజ్‌కపూర్

చిలిపి ప్రశ్న

సైకిల్ రివర్స్‌లో వస్తే ఏమవుతుంది?
- పి. సత్యనారాయణ, దేవులపల్లి

నేనెవరు?

నేనొక నాలుగక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలుగు దిక్కుల ఆంగ్ల పదాలలో మొదటి అక్షరాలన్నీ నాలో ఉంటాయి. మొదటి మూడక్షరాలకు కొత్త అని అర్థం. ఇంతకీ నేనెవరిని?
- తాన్న రవి, ఉద్దవోలు

ఆ కెమేరా కబుర్లేంటి?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మొబైల్ ఫోన్లలో వీజీఏ కెమేరా అంటే ఏమిటి?
-వి. వసంత్, రేపల్లి (గుంటూరు)

జవాబు: సాధారణంగా సెల్‌ఫోన్లలో ఉండే కెమేరా సాయంతో ఫొటోలు, వీడియోలు తీసుకుంటే అవి అంతర్గత మెమోరీలోనో, ప్రత్యేక మెమోరీ కార్డులోనో నిక్షిప్తమవుతాయి. వీటిని కేబుల్ ద్వారానో, నిస్తంత్రీ (wireless) పద్ధతిలో బ్లూటూత్ సదుపాయంతోనో కంప్యూటర్, టీవీల తెరలపై చూసుకోవచ్చు. లేదా సీడీ, డీవీడీల్లాంటి డిస్క్‌ల్లో దాచుకోవచ్చు. అయితే వీజీఏ (వీడియో గ్రాఫిక్స్ అడాప్టర్) సదుపాయం ఉన్న సెల్‌ఫోన్ ఉంటే దాన్నే నేరుగా వెబ్ కెమేరాగా అప్పటికప్పుడే కంప్యూటర్‌లో చూస్తూ ఉపయోగించుకోవచ్చు. ఈ ఫోన్ల నుంచి కాంపోజిట్ కేబుల్ (పసుపు, ఎరుపు, తెలుపు తీగలు) ద్వారా అనుసంధానించి టీవీ తెరపై కూడా దృశ్యాలు చూసుకోవచ్చు.



-ప్రొ॥ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; రాష్ట్రకమిటీ, జనవిజ్ఞానవేదిక

చుక్కలు కలపండి



సున్నాకు అయిదు కలుపుకుంటూ వచ్చిన అంకెల్ని కలపండి.

గొప్ప ఆలోచనలు ఉన్న వారికి ఒంట రిగాఉన్నామన్న భావన కలగదు.

- జెసామిన్ వెస్ట్

సూర్యుడిని చుట్టొచ్చిన ఇంద్రుడు!

నన్ను పోల్చుకున్నారా? రోమన్ పురాణాల్లో సముద్ర దేవుణ్ణి. హిందూ పురాణాల్లో ఇంద్ర దేవుణ్ణి. కానీ మీ పాఠ్య పుస్తకాల్లో మాత్రం 'నెప్ట్యూన్' గ్రహాన్ని. ఇంతకీ మీ పేజీలోకి ఎందుకు వచ్చానో తెలుసా? మీకొక విచిత్రమైన సంగతి చెబుదామని. మీరు మీ శాస్త్రవేత్తల దగ్గరకి వెళ్లి 'అంకుల్! నెప్ట్యూన్ గ్రహాన్ని కని పెట్టి ఎంత కాలమైంది?' అని అడిగి చూడండి. '165 సంవత్స రాలు' అని చెబుతారు. కానీ నేనేమంటానో తెలుసా? కేవలం ఒక ఏడాదే అయిందని! ఇద్దరి జవాబులూ నిజమే. ఎలాగో చెప్పనా? మీ భూమ్మీద 165 సంవత్సరాలైతే, నాకు మాత్రం కేవలం ఒక్క ఏడాదే అయినట్టు! అంటే నేను సూర్యుడి చుట్టూ ఒక ప్రదక్షిణ చేయడానికి మీ భూమి లెక్కల ప్రకారం 165 సంవ త్సరాలు పడుతుంది. అలా మీరు నన్ను ఎక్కడుండగా కనిపె ట్టారో సరిగ్గా అక్కడకి ఇవాళే వచ్చాను.

నేనంటూ ఓ గ్రహాన్ని ఉన్నానని మీ వాళ్లు 1846 సెప్టెంబరు 23న కనిపెట్టారు. సూర్యుని నుంచి చూస్తే నేను ఎనిమిదో గ్రహాన్ని. సూర్యుని నుంచి నా దూరం సగటున 4,50,40,00,000 కిలోమీటర్లు. మీ భూమికి చంద్రుడు ఒక్కడే కానీ, నాకు మాత్రం 8 చందమామలు ఉన్నాయి. నా చుట్టూ నేను తిరగడానికి నాకు మీ లెక్కలో 16 రోజులు పడుతుంది. సూర్యకుటుంబంలోని పెద్ద గ్రహాల్లో నేను నాలుగో స్థానంలో ఉంటాను. ఇటలీకి చెందిన గెలీ లియో 1612లోనే నన్ను గుర్తించి సౌర కుటుంబం బొమ్మలో వేశాడు కానీ, నేనొక గ్రహాన్ని కనుగొనలేకపో యాడు. ఆ తర్వాత ఫ్రెంచ్ గణిత శాస్త్ర వేత్త లే వెరియర్, బ్రిటన్ శాస్త్రవేత్త జాన్ కోజ్ ఆడమ్స్ నా ఉనికిని గణిత సూత్రాల ప్రకారం వెల్లడించారు. 1846లో జాన్ గాట్ ఫ్రైడ్ గాలె అనే మరో పరిశోధకుడు నేను ఎక్కడు న్నానో కనిపెట్టాడు.

నేను హైడ్రోజన్, హీలియం, మీథేన్ వాయువులతో, మంచుతో ఏర్పడ్డాను. మీథేన్ వల్లనే నేను నీలంగా కని పిస్తాను. మీరొచ్చి నా మీద నిల్చున్నారనుకోండి. పాదాలు ఆన్చడానికి భూమ్మీదలాగా గట్టి నేల ఏదీ ఉండదు. మీ భూమి మీద కన్నా నా మీద గురుత్వాకర్షణ శక్తి 17 శాతం ఎక్కువ. మీ భూములు నాలుగు కలిస్తే ఎంతో అంతుంటాను నేను. ఇక నా మీద గంటకి 2,100 కిలోమీటర్ల వేగంతో భయంకర తుపాను గాలులు వీస్తుం టాయి. నాకు దగ్గరగా వచ్చిన ఒకే ఒక అంతరిక్ష నౌక ఏదో తెలుసా? వోయే జర్-2. 1989లో అది నాకు 3000 కిలోమీటర్ల దూరం నుంచి వెళ్లింది. నా ఉష్ణో గ్రత కూడా చాలా తక్కువ. మైనస్ 218 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతతో అతి శీతలంగా ఉంటాను.

లకలక!!

ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని రాయండి

1. Feather ☐ క
2. Husk ☐ క
3. Rupee ☐ క
4. Heat ☐ క
5. Cottage ☐ క
6. Arrival ☐ క
7. Goat ☐ క
8. Crowd ☐ క
9. Cheap ☐ క
10. Tail ☐ క
11. Ship ☐ క

-డి. రామారావు, కలిచేడు

ఎవరు నేను?

నేను అయిదక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలోని మొదటి నాలుగు అక్షరాలకు గతం అని. 4,5,2 అక్షరాలకు తేనీరు అని, 3,4,5,1 అక్షరాలకు మెట్టు అని, 1, 5, 4 అక్షరాలకు పెంపుడు జంతువని అర్థం. మరి నేనెవరు?

ఎస్. కార్తీక్, వేదాయపాలెం

ప్రపంచంలో

అతి పెద్ద మానవ నిర్మిత జలపాతం ఇటలీలోని 'ది కార్కటే డెల్లే మార్మోర్' ఇది 541 అడుగుల ఎత్తు నుంచి కిందికి దూకుతుంది.

బోయింగ్ 747 విమానం ఇంధన ట్యాంకు సామర్థ్యం 57,285 గ్యాలన్లు.

తమాషా ఇంగ్లిష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే Palindromes ఇవిగో.

* LAMINATED E.T. ANIMAL
* IN WORDS, DROWN I.
* KAY, A RED NUDE, PEEPED UNDER A YAK.
* LATE METAL.

ఒకటి తీసి భాగిస్తే సరి!

అంకెల గారడి

మీ మిత్రుడిని మూడు వరుస సంఖ్యల్ని తలచుకోమనండి. వాటిని ఒకదానితో ఒకటి కలిపి, వచ్చిన దానికి వర్గాన్ని కట్ట మనండి. అలాగే చివరి రెండు సంఖ్యల్ని కలిపి, దానికి వర్గాన్ని కట్టమ నండి. రెండు వర్గాల భేదాన్ని తలచుకు న్నవాటిలో మొదటి సంఖ్య చేత భాగిం చమనండి. వచ్చిన ఫలితాన్ని చెప్పమ నండి. ఆ సంఖ్య తెలియగానే మీరు తల చుకున్న సంఖ్యల్ని చెప్పేయచ్చు.

కిటుకు: అతను చెప్పిన జవాబులోంచి ఒకటి తీసివేయండి. వచ్చిన దాన్ని అయిదు చేత భాగిస్తే తలచుకున్న సంఖ్యల్లో మధ్య సంఖ్య వచ్చేస్తుంది.

ఉదాహరణ: మీ స్నేహితుడు 7,8,9 తలచుకున్నాడనుకుందాం. వీటి మొత్తం 24. దీనికి వర్గము కడితే 24×24= 576. చివరి రెండు అంకెల మొత్తము 8+9= 17. దీని వర్గము 289. రెండు వర్గాల భేదము 576-289= 287. దీనిని మొదటి సంఖ్య చేత భాగిస్తే 287÷7=41. ఈ ఫలితాన్నే అతను మీకు చెపుతాడు. దీనిలోంచి ఒకటి తీసివేసి, అయిదు చేత భాగిస్తే వచ్చే ఫలితం 8. ఇవి తలచుకున్న సంఖ్యలో మధ్యదేగా!

- ఎన్వీఆర్ సత్యనారాయణ మూర్తి, బొబ్బిలి

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mustard = ఆవాలు
- నాథుడు = భర్త, రాజు

చిలిపి ప్రశ్న

తాగలేని వైన్?

- బి. రాజేశ్వర్, పాస్కల్

నచ్చజెప్పి... గాయాన్ని కడిగి!

ఒకసారి ఏమయిందంటే..

నేను ఓ రోజు పాఠశాలకు నడుచుకుంటూ వెళుతున్నా. ఇంతలో ఒకబ్బాయి సైకిల్ తొక్కుతూ ఒక్కసారిగా అదు పుతప్పి పడిపోయాడు. దగ్గరికెళ్లి చూస్తే అతను నా స్నేహితుడే. చేతులకు బాగా గాయాలై, రక్తం విపరీతంగా వస్తోంది. వాడేమో ఏడుస్తున్నాడు. నేను నచ్చజెప్పి పక్కనే ఉన్న బోరుపంపు దగ్గర గాయాన్ని కడిగి, నా దగ్గ రున్న చేతిరుమాలు గాయానికి చుట్టి, నీళ్లు తాగించా. తర్వాత మా వాడిని ప్రిన్సిపల్ సార్ దగ్గరికి తీసుకెళితే, ఆయన ప్రథమ చికిత్స చేయించారు. స్నేహితుడికి సాయం చేసినందుకు నన్ను మెచ్చుకున్నారు.

- పాడిచేటి సృజన్‌రవి, 3వ తరగతి, సెంట్ ఆల్ఫన్‌సెస్ హైస్కూల్, నల్గొండ

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం.
మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

బొమ్మలో బొమ్మ!

మంత్రం మహిమ!

శ్యామల భర్త ఉపాధ్యాయుడు. ఆయనను ఉద్యోగానికి సాగనంపి, ఇంటిపనీ వంట పనీ చకచకా చేసుకునేది శ్యామల. అత్తమామల్ని ఆప్యా యంగా చూసుకునేది. మామగారు ఉదయాన్నే గుడికి వెళ్లి వచ్చేవారు. సాయంత్రం ఊళ్లోకి వ్యాహ్యాళిగా వెళ్లి మిత్రులతో కాలక్షేపం చేసేవారు. అత్త సరస్వతమ్మ మాత్రం ఎక్కడికీ కదిలేది కాదు. ఏ పనీ చేయకపోగా కోడలి మీద పెత్తనం చెలాయించేది.

ఒకసారి సరస్వతమ్మకు జబ్బు చేసింది. తిన్నది అరి గేది కాదు. రోజంతా ఒళ్లు నొప్పులని మూలుగుతూ ఉండేది. ఎందరి వైద్యులకు చూపించినా ఫలితం లేక పోయింది.

ఒకసారి వాళ్లూరికి ఒక స్వామీజీ వచ్చాడు. ఆయన మంత్రాలతో రోగాలను నయం చేస్తున్నట్టు అందరూ చెప్పుకోసాగారు. ఆ సంగతి తెలిసిన శ్యామల వెంటనే అత్తగారి దగ్గరకు వెళ్లి, 'మీరేం బెంగ పడకండి అత్తయ్యా. స్వామీజీకి మీ విషయం చెబుతాను' అంటూ అప్పటికప్పుడే బయల్దేరింది.

శ్యామల చెప్పిందంతా విన్న స్వామీజీ, 'ఒకసారి మీ అత్తను తీసుకొచ్చావంటే మంత్రోపదేశం చేస్తా' అన్నారు. ఆ మర్నాడే శ్యామల అత్తగారిని జాగ్రత్తగా చేయి పట్టుకుని తీసుకెళ్లింది. స్వామీజీ ఆమెను చూస్తూనే, 'అంతా స్వయంకృతం. పాప పరిహారం కావాలంటే మంత్రోపాసన చేయాల్సిందే' అన్నారు.

'మీరేం చెప్పినా చేస్తా స్వామీ! ఈ బాధలు భరించ లేకపోతున్నా' అంటూ మూలిగింది సరస్వతమ్మ.

స్వామీజీ ఆమెను దగ్గరగా రమ్మని చెవిలో ఏదో



మంత్రం చెప్పి, ఏం చేయాలో ఉపదేశించారు.

'మండలం రోజుల పాటు దీక్షగా చేయాలి. లేదా ప్రాణానికే ప్రమాదం' అంటూ హెచ్చరించారు.

సరస్వతమ్మకి భయం పట్టుకుంది. ఆ మర్నాటి నుంచే ఆమె పడుతూ లేస్తూ దగ్గర్లోని గుడికి వెళ్లి స్వామీజీ చెప్పినట్టు మంత్రోపాసన చేయసాగింది.

వారం రోజులకే ఆమెలో చాలా మార్పు కనిపిం చింది. దీక్ష పూర్తయ్యేసరికల్లా సంపూర్ణ ఆరోగ్యంగా తయారైంది. తర్వాత ఆమె స్వామీజీని స్వయంగా కలిసి కృతజ్ఞతలు చెప్పుకుంది. ఆ మంత్రోపాసనను రోజూ కొనసాగించాలని ఆయన ఆదేశించారు. శ్యామల కూడా స్వామీజీని కలుసుకుని, 'ఆరోగ్యాన్ని కాపాడే ఆ మంత్రం నాక్కూడా చెప్పండి స్వామీ' అని అడిగింది.

'నీకే మంత్రమూ అక్కర్లేదమ్మా. అది మీ అత్తకే పనికొస్తుంది' అన్నారు స్వామీజీ.

ఆ మాటలకు శ్యామల తెల్లబోవడం గమనించిన ఆయన నవ్వి, 'నా మంత్రంలో ఏ ప్రభావమూ లేదు. దాన్ని పఠిస్తూ రోజూ గుడి చుట్టూ 108 ప్రదక్షిణలు చేయాలని చెప్పాను. ఆ నడక వల్ల శరీరానికి వ్యాయామం కలిగి ఆరోగ్యం బాగుపడింది. తిని కూర్చునే వారికి ఎక్కడలేని రోగాలూ పట్టుకుంటాయి. ఇంటి పనంతా చకచకా చేసుకునే నీకు వేరే మంత్రం ఎందుకు? ' అంటూ నవ్వేశారు.

పద చిత్రం!

పక్కనున్న బొమ్మలు, గడుల్లోని అక్షరాల ఆధారంగా పట్టికను పూరించగలరా?

తా		చె		✸
	✸		✸	
	✸		✸	
పు		✸		లు
	✸		✸	నె

జవాబులు

చిత్ర పదం: తేనె, గాజులు, తాళంచెవి, పిల్లి, తాళంచెవి, చిలుక, పిల్లి, **ఆకారం:** 1. ఉసిరి 2. ఉసిరి 3. చెరకు 4. చెరకు 5. చెరకు 6. చెరకు 7. చెరకు 8. ఉసిరి 9. చెరకు 10. ఉసిరి 11. చెరకు

పదం చేయండి: Paste చిలుకు లేదా కాకి

లక్ష్యం పెట్టుకోవడం కాదు, సాధిస్తేనే సార్థకత

స్వామి వివేకానంద

హాయ్! ఓజీ!!

చక్కని కుక్కమ్మా... నెట్‌కి ఎక్కిందమ్మా!

ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టించింది... టీవీల్లో బహుమతులు సాధించింది... లక్షల అభిమానులను సంపాదించింది... ఇంతకీ ఎవరు? ఓ కుక్క!

అనగనగా ఓ కుక్క. అదొక విద్య నేర్చుకుంది. అది చూసిన యజమాని ముచ్చటపడిపోయాడు. వీడియో తీసి ఇంటర్నెట్‌లో పెట్టాడు. అంతే... ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది దాన్ని ఏకంగా 2,50,000 సార్లకుపైగా చూశారు! ఇంతకీ అదేం నేర్చుకుందో తెలుసా? స్కూటర్ నడపడం! స్కూటరంటే డాడీ నడిపేదనుకోకండి. పిల్లలు తోసుకుంటూ ఎక్కి బ్యాలన్స్ చేసుకుంటూ నడిపేది. దాని పేరు నార్మన్. ఉండేది అమెరికాలో.

ఓసారి నార్మన్ యజమాని కారెన్ తన కొడుకు కోసం ఓ బుల్లి స్కూటర్‌ను తెచ్చాడు. ముందూ వెనకా రెండు చిన్న చక్రాలుండే ప్లాట్‌ఫారం, దానికో హ్యాండిల్ ఉండే దాన్ని పిల్లలు బ్యాలన్స్ చేసుకుంటూ నడుపుతారు. అదెందుకో నార్మన్‌కి బాగా నచ్చేసింది. వీలున్నప్పుడల్లా దాని దగ్గరకి వెళ్లి ఆడుకునేది. అది గమనించిన యజమాని ఓసారి దాని ముందరి రెండు కాళ్లను హ్యాండిల్‌పై పెట్టించి, కాళ్లతో నేలను తోస్తూ నుంచోవడం చూపించాడు. అంతే... ఆపై దానికదే లోకమైంది. ఎక్కి నుంచోవడం, వెనక కాలితో తోయడం, ఆపై బ్యాలన్స్ చేస్తూ ముందుకు పోవడం. బాగా సులువు తెలిసిపోయి అదే ఆటగా మారింది. అలా అది రోడ్డు పైకెళ్లి ట్రాఫిక్‌లో కూడా చక్కర్లు కొట్టడం మొదలెట్టింది. జనమంతా ఆశ్చర్యపోయారు. కారెన్ దాన్ని వీడియో తీసి యూట్యూబ్‌లో పెట్టాడు. దాంతో కుక్కగారొక పెద్ద సెలబ్రిటీ అయిపోయారు. టీవీ వాళ్లు వచ్చి దానిపై షోలు చేశారు. దాని పేరు మీద ఇప్పుడొక ఫేస్‌బుక్ అకౌంట్ కూడా ఉంది. దానిలో బోలెడు అభిమానులు తయారయ్యారు.

అన్నట్టిది తెలివైన కుక్కగా పేరు తెచ్చుకుంది. ఇంట్లో అసలు అల్లరి చేయకుండా బుద్ధిగా ఉంటుంది. ఏ గది తలుపైనా తోసుకుని వెళితే వెనక్కి తిరిగి తలుపు వేయడం, నీళ్లు తాగాక తన తువ్వాలుతో మూతి తుడుచుకోవడం లాంటి మ్యానర్స్ కూడా దీనికి ఉన్నాయి. యజమాని చెప్పిన పనులన్నీ చక్కగా చేస్తుందిట. ప్రపంచంలోనే బుద్ధిగల కుక్కగా బిరుదిచ్చేశారు. తరచూ ఇది బోలెడు పోటీల్లో పాల్గొని బహుమతులు కూడా గెల్చుకుంటోంది.

రెంటికీ ఒక్కటే!

ఒక ఆధారంతో రెండేసి ఆంగ్ల పదాలు వచ్చేలా గడులు పూరించగలరా?

1. బంగారం		OLD
ధైర్యం		
2. నిషేధం		AN
మనిషి		
3. యుద్ధం		AR
జాడీ		
4. ద్వారం		ATE
ఆలస్యం		
5. భయం		EAR
సంవత్సరం		
6. వంగు		END
అరువిచ్చు		
7. పంజరం		AGE
పుట		
8. పెద్ద		IG
పంది		

తాటి అఖిల, నిఖిల, వేదాయపాలెం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Narrow = ఇరుకైన
- లాలి = ఊయల

చిలిపి ప్రశ్న

ప్రజలుండని పురం?

- రవీంద్రమోహన్, వికాస్‌నగర్

నవ్వుల జల్లులు

రంగారావు: హైదరాబాద్ ఎందుకెళుతున్నావు?

వెంగళప్ప: ఈ ఫారమ్ నింపడానికి

రంగారావు: ఇక్కడే నింపవచ్చుగా?

వెంగళప్ప: అక్షరాలన్నీ కేపిటల్‌లోనే నింపాలని రాశారు...!

టీచర్: రాజూ! విజయనగర రాజుల గురించి నీకేం తెలుసో చెప్పు

రాజు: వాళ్లంతా చనిపోయారని తెలుసు టీచర్...!

-ఎస్. ప్రణతి, తిరుపతి

చుక్కలు కలపండి



ప్రపంచంలో ఏ రెండు జీబ్రా చారలూ ఒకేలా ఉండవు

ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్లపదాన్ని. 1,6,7,4,5 అక్షరాలు కలిపితే స్థలం అని 1,3,4,5,6,7 అక్షరాలు బాధ అని, 2,3,1 అక్షరాలకు దొంగిలించు అని, 5,6,7 అక్షరాలకు ఆమె అని, 3,4,5,6,7 అక్షరాలకు ఇతర అని అర్థం. మరి నేనెవరో చెప్పగలరా?

- ఎస్. సంధ్య, విశాఖపట్నం

ప్రతివారం పాల్గొంటున్నా!

నేను చేసిన మంచిపని!

మా ఇంటి దగ్గర గుడిలో ప్రతి శనివారం మధ్యాహ్నం పేదలకు అన్నదానం జరుగుతుంటుంది. ఒకసారి వెళ్లినపుడు నేను కూడా వడ్డన చేశాను. అలా ప్రతి వారం చేస్తున్నా. మా అమ్మానాన్నా కూడా నన్ను ప్రోత్సహిస్తున్నారు. అంతేకాదు ఒకసారి మా నాన్నగారు కూడా డబ్బులు కట్టి మా పేర్ల మీద అన్నదానం జరిపించారు. ఈ సంగతి మా తాతగారికి తెలిసి నన్నెంతో మెచ్చుకున్నారు.

– పి. కార్తీక్, 8వ తరగతి, సైదాబాద్‌కాలనీ

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

ఏమిటిది చెప్పా?

వాటికి మేఘాలు అడ్డురావా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: ఆకాశంలో మేఘాలు అడ్డం వచ్చినా ఉపగ్రహాలు భూమిని పరిశీలించగలవా?

– కె.విశ్వనాథ్, 9వ తరగతి, తడ (నెల్లూరు)

జవాబు: ఉపగ్రహాలు కంటికి కనిపించే కాంతి ద్వారా మాత్రమే పరిశీలనలు జరుపవు. అంతరిక్షంలో భూమి చుట్టూ తిరిగే అవి కంటికి కనిపించని వికిరణాల సాయంతో పరిశీలనలు జరుపుతాయి. ఈ వికిరణాలు మేఘాల ద్వారా కూడా చొచ్చుకుపోగలిగే శక్తిని కలిగి ఉంటాయి. వేర్వేరు పౌనఃపున్యాలు కలిగిన వికిరణాలను శాస్త్రవేత్తలు వేర్వేరు పరిశీలనలకు వినియోగిస్తారు. ఉదాహరణకు పరారుణ కిరణాలను (Infrared Rays) భూమిపై వివిధ ప్రాంతాలలోని ఉష్ణోగ్రతలను కనుగొనడానికి వినియోగిస్తే, భూమి లోపలి పొరలలోని రసాయనిక పదార్థాల అవక్షేపాల (precipitate) ఉనికిని కనుగొనడానికి మైక్రో తరంగాలను ప్రసరింప చేస్తారు. రాడార్ పరికరాన్ని వాడడం ద్వారా ఉపగ్రహాలలోని సెన్సార్లు మేఘాలు అడ్డం వచ్చినా పరిశీలనలు జరుపగలవు. రాడార్ పరిశీలనలు భూమిపై ఉండే ఎత్తుపల్లాల సమాచారాన్ని కచ్చితంగా తెలుపగలవు. ఉపగ్రహాలు భూమి పైపొర (crust) కదలికలకు సంబంధించిన అతి సూక్ష్మ చలనాలను సైతం కనిపెట్టడం ద్వారా రాబోయే భూకంపాలు, అగ్నిపర్వతాల విస్ఫోటనాల గురించి ముందుగానే హెచ్చరికలు చేయగలుగుతాయి.

– ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

అఆఇఈ సినిమాలు!

హీరోల ఆధారంగా సినిమాలను నింపండి.

1. చిరంజీవి	అ	
2. జూ॥ఎన్టీఆర్	ఆ	
3. మోహన్‌లాల్	ఇ	
4. ప్రభాస్	ఈ	
5. అజిత్	ఉ	
6. శ్రీకాంత్	ఊ	
7. ఆర్.నారాయణమూర్తి	ఎ	
8. వరుణ్‌సందేశ్	ఏ	
9. శశాంక్	ఐ	
10. మహేశ్‌బాబు	ఒ	
11. సిద్ధార్థ్	ఓ	

- తాన్న రవి, ఉద్దవోలు

కవలలేవీ?

జవాబులు

రంగుల్లో పేర్లు: 1. Gold, Bold 2. Ban, Man 3. War, Jar 4. Gate, Late 5. Fear, Year 6. Bend, Lend 7. Cage, Page 8. Big, Pig

ఆరుగురు వ్యక్తులు: 1. ఆస్ట్రేలియా 2. ఆవు 3. ఇయ్యకో 4. ఈశ్వర్ 5. ఉపాధ్యాయ 6. ఊరంతా 7. ఎత్తుకు 8. ఏమైంది 9. ఐదు 10. ఒక్కడు 11. ఓటు **ఐదుగురికి:** 2, 4

ఐదు పేర్లు: Brother

ఇరుకు పేర్లు: రోజుకొకటి

ఏడుగురు చెప్పారు: ఇంగ్లీషు

ఇదోయ్! ఓజ్జీ!!

దేశంలో..

అతిపురాతనమైన చర్చి కేరళలోని త్రిచూర్ జిల్లాలో ఉన్న సెయింట్ థామస్ చర్చి. క్రీస్తుశకం 52లో నిర్మించారు. 17వ శతాబ్దంలో విస్తరించారు.

భాష, సంభాషణా శక్తి మనిషికి దేవుడిచ్చిన వరాలు. వాటిని సద్వినియోగం చేసుకోవాలి.



- వెబ్‌స్టర్

టైప్ రైటర్‌ని పూర్వం Writing Piyano అని పిలిచేవారు.

నా ఆటోగ్రాఫ్

సమీరారెడ్డి (సినీనటి)

నవ్వుల జల్లులు!

వెంగళప్ప: ఏమిటలా ఆలోచిస్తున్నావు?

సుబ్బు: మళ్లీ కొడుకు పుట్టాడు. మొదటివాడికి నిరంజన్ అని, రెండోవాడికి చిత్తరంజన్ అని పేరు పెట్టా. వీడికి ఏం పేరు పెట్టాలా అని ఆలోచిస్తున్నా...!

వెంగళప్ప: ఏముంది, అమృతాంజన్ అని పెట్టు!

- **ఆర్. స్వరాజ్యలక్ష్మి,** హైదరాబాద్

ఒళ్లంతా కళ్లు... తాకితే కాలం చెల్లు!

ప్రపంచంలోనే... అత్యంత విషపూరితం... పారదర్శకమైన శరీరం... ఒళ్లంతా 24 కళ్లు... ఈ జీవేంటో తెలుసా? బాక్స్ జెల్లీఫిష్ దీని గురించి కొత్త విషయం తెలిసింది.

చూడటానికి లేత నీలిరంగులో తళుకులీనుతూ కనిపిస్తుంది. అందంగా ఉంది కదా అని ముట్టుకోవాలని చూస్తే ప్రాణాల మీదకు తెచ్చుకున్నట్టే. అదే బాక్స్ జెల్లీఫిష్. భూమి మీద ఉన్న విషపూరితమైన జీవుల్లన్నింటిలో దీనిదే మొదటి స్థానం. దీనికి మెదడు ఉండదు, ఊపిరితిత్తులు ఉండవు. ఉండేదల్లా ఒంటి నిండా కళ్లే. ఒకటా రెండా ఏకంగా 24. రెండు జతల కళ్లు ఎప్పుడూ నీటి నుంచి బయటికే చూస్తాయి. ఈ విషయాన్ని పరిశోధకులు ఇటీవలే కనిపెట్టారు. నీటిలో ఉండే ఇది బయటికి ఎందుకు చూస్తుంది?

ఈ జీవిలో మెదడు చేయాల్సిన పనులన్నీ కళ్లే చేస్తుంటాయి. కాంతికి తగ్గట్టు స్పందించడం, అవరోధాలు ఎదురయితే తప్పించుకుని వెళ్లేటట్టు చేయడం ఇవన్నీ కళ్లే చేస్తాయి. వాటి నరాల వ్యవస్థ చాలాఅధునాతనంగా ఉంటుంది.

కరీబియన్ దీవుల్లోని సముద్ర తీరంలో ఉండే ఈ బాక్స్ జెల్లీఫిష్‌లు అక్కడుండే దట్టమైన పాదల చుట్టూ తిరుగుతుంటాయి. ఎందుకంటే వాటి గుబురుల్లో క్రస్టసీన్స్ వంటి చిన్న జీవులంటే ఇష్టం. ఎప్పుడైనా ఈ మొక్కల నుంచి దూరంగా వెళ్లాల్సి వస్తే 24 కళ్లల్లో నాలుగు జతల కళ్లు ఈ మొక్కల వైపే ఉంటాయి. జీవుల కదకలికలు కనిపించగానే వేగంగా ఈదుకుంటూ వచ్చి తినేస్తాయి. ఇవి ఇలా ఎనిమిది మీటర్ల దూరం వరకు మొక్కల్ని స్పష్టంగా చూడగలుగుతాయి. ఈ విషయాన్ని కోపెన్‌హాగెన్‌కు చెందిన పరిశోధకులు కనిపెట్టారు.

పారదర్శకంగా ఉండే బాక్స్ జెల్లీఫిష్‌కి 15 వరకు వేలాడే టెంటకిల్స్ ఉంటాయి. ఇవి పదేసి అడుగుల పొడవు పెరుగుతాయి. సుమారు రెండు కిలోల బరువు పెరిగే ఇవి ఏడాది పాటు జీవిస్తాయి. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, హవాయి, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా, వియాత్నాం, కరీబియన్ సముద్ర ప్రాంతాల్లో నివసిస్తాయి.

- 28 గ్రాముల బాక్స్‌జెల్లీఫిష్ విషం మూడు నిముషాల్లో 60 మంది మనుషుల్ని చంపగలదు.
- పార్కుల కన్నా దీని బారిన పడి చనిపోయిన వారి సంఖ్య ఎక్కువ.
- 1954 నుంచి ఇప్పటి వరకు 5,568 మంది దీని కాటు వల్ల చనిపోయారు.

ఇటూ అటూ మాయం!

ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని కనుక్కోండి.

1. వేట		UN	
2. నిధి		UN	
3. ఒక నెల		UN	
4. అత్త		UN	
5. రాగం		UN	
6. ఊపిరితిత్తి		UN	
7. వెండి		UN	
8. అడ్డుకట్ట		UN	
9. ఇసుక దిబ్బ		UN	

- **రాగం కనకభాస్కర్రావు,** అంగర

నేను చేసిన మంచిపని!

చేయి విడిచి... జనంలో కలిసి

ఓసారి మా కుటుంబమంతా కలిసి తిరుపతి వెళ్లాం. దర్శనం చేసుకుని తిరిగి రైల్వేస్టేషన్‌కు వచ్చాం. ఆ రోజు బాగా రద్దీగా ఉంది. నేను నాన్న చెయ్యి పట్టుకుని నడుస్తున్నా. అమ్మా, నాయనమ్మ, మామయ్య వెనుక వస్తున్నారు. ఇంతలో రైలు రావడంతో సీట్ల కోసం నాన్న పరిగెత్తారు. నా పక్కన అమ్మ, నాయనమ్మ ఉన్నారనుకున్నారు. కానీ వాళ్లు చాలా దూరంలో ఉండటంతో నేను జనంలో కలిసిపోయాను. ఏడవడం మొదలుపెట్టాను. ప్రయాణికులు గుంపుగా నా చుట్టూ చేరి సముదాయించడానికి ప్రయత్నిస్తున్నారు. ఓ 20 నిముషాల తరువాత నాన్న నన్ను వెతుక్కుంటూ వచ్చారు. గుంపును తోసుకుంటూ వచ్చేసరికి మధ్యలో నేనున్నా. వెంటనే ఎత్తుకుని తీసుకెళ్లిపోయారు.

- **హర్షవర్ధన్ చారి,** మాంటిస్సోరి స్కూల్, కర్నూల్

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

ఈ నాయిక ఎవరు?

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- **Monk** = సన్యాసి, సాధువు
- తెంపరి = సాహసము కలవాడు

పొడుపు కథలు

1. తోవలో పుట్టేది, తోవలో పెరిగేది, దారిన పోయే వారి కొంగు పట్టేది?
2. మేకు ఎక్కిన చిలక, మేను మెత్తని చిలుక, ముక్కు పిండితే మూతెల్ల ఎరుపు?

గబగబా అనండి!

She saw sherif"s Shoes in the sofa. But was she so sure she saw Sherifs shoes on the sofa?

మనిషికి పెట్టలేని పేరు?

- **చల్లపల్లి సూర్యనందన్,** పాల్వంచ

పుడమి మోయలేని పాప భారం

కథ

ఓ అవకతవక రాజ్యంలో ఓ పెద్ద కొండ. పక్కనే చెరువు. నిలువ నీడలేని నిరుపేదలు చెరువు చుట్టూ పాకలు వేసుకున్నారు. ఆస్తి పాస్తుల్ని పెంచుకోవడమే పనిగా పెట్టుకున్న ఓ పెద్ద మనిషి కన్ను ఆ చెరువుపై పడింది. దాన్ని కబ్జా చేశాడు. పెద్ద మనిషి బండ్ల కొద్దీ మట్టి తోలించి, సగం చెరువు పూడ్చేశాడు. ఇనుము, సిమెంటు, ఇసుక, రాళ్లు, గ్రానైట్ పలకలు, పాలరాళ్లు, కలప వగైరా సామాగ్రి తెప్పించి, ఏడంతస్తుల మేడ కట్టేశాడు. చుట్టూ ఎత్తయిన ప్రహరీ గోడలు కట్టించాడు. పాత ఇల్లు వదిలి వచ్చి నూతన గృహ ప్రవేశం చేశాడు.

ఆ మర్నాటి రాత్రి గాలివాన వచ్చింది. పేదల పాకలు ఎగిరిపోయాయి. వానలో తడుస్తూ, చలికి వణుకుతూ ఆ పేదలందరూ ఏడంతస్తుల మేడ వద్దకు చేరారు. రాత్రికి తలదాచుకునేందుకు చోటిమ్మంటూ వేడుకున్నారు. పెద్దమనిషి ఒప్పుకోలేదు. పో పొమ్మంటూ కసిరి తరిమాడు.

పేదలు నానా కష్టాలు పడి ఈసారి కొండ కింద మెరక నేలలపై పాకలు వేసుకున్నారు. నెల రోజుల తరవాత ప్రకృతి రెచ్చిపోయింది. ఢాండమ్మాలంటూ ఉరుములు. సర సర సరుక్కుమంటూ మెరుపులు. పెటపెట ఫెటిల్లుమంటూ పిడుగులు. మేడ కంపించింది. పెద్ద మనిషి బెదిరిపోయాడు. ఇంట్లోకి బుడబుడమంటూ నీరు వచ్చేస్తోంది. వరదొచ్చిందనుకుని తన వాళ్లందరితో పై అంతస్తుకి చేరాడు. అక్కడికీ వచ్చేసింది నీరు. అలా ఒకో అంతస్తు నుండీ డాబాపై వరకూ తరుముతూ వెళ్లింది. చుట్టూ పరిశీలనగా చూసిన తర్వాత వాళ్లకు అర్థమైంది అదంతా వరద కాదనీ, మేడే భూమిలోకి దిగబడిపోతున్నదని! చివరికి అందరూ డాబా పైనుంచి బయట పడి గట్టి నేల మీదకి వచ్చారు.

ఆ చీకట్లో వారికి పాకలే దగ్గర్లో కనిపించాయి. పేదలు ఎదురొచ్చి వారికి ఆశ్రయమిచ్చారు. తెలవారింది. ప్రకృతి శాంతించింది. ప్రాణ భయంతో చిక్కి సగమైన ఆ కలవారి కుటుంబానికి నిరుపేదలు తేనీరు కాచి ఇచ్చారు. టీ తాగుతూ ఆలోచిస్తున్నాడు పెద్దమనిషి. 'మహా మహా పర్వతాలను సైతం సునాయసంగా మోస్తున్న భూదేవికి నా ఏడంతుత్తల మేడ మాత్రం ఎందుకు భారమైపోయింది?' అనే సందేహంలో మునిగి పోయాడు.



- **కలువకొలను సదానంద**

ఎవరు నేను?

నేను ఆరు అక్షరాల ఆంగ్లపదాన్ని, నాలో 1,3,4,5,6 అక్షరాలు కలిపితే యుద్ధం అని, 2,3,4,5,6 అక్షరాలు కలిపితే వెలుగు అని, 5,3,4,5,6 అక్షరాలు కలిపితే ఎత్తు అని, 6,3,4,5,6 అక్షరాలు కలిపితే బిగించడం అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- **దాసరి సాయిప్రసాద్,** పాతగాజువాక

జవాబులు: జథ్ థ్ థ్ థ్ థ్ థ్ థ్:
1. Hunt 2. Fund 3. June 4. Aunt 5. Tune 6. Lung 7. Luna 8. Bund 9. Dune

ఎవరు నేను: Flight పాలుపుకథలు:
1. తోవలో పుట్టేది, తోవలో పెరిగేది, దారిన పోయే వారి కొంగు పట్టేది? 2. మేకు ఎక్కిన చిలక, మేను మెత్తని చిలుక, ముక్కు పిండితే మూతెల్ల ఎరుపు?

ఈ నాయిక: ఝాన్సీ

ఎదుటి వారి ఆత్మగౌరవాన్ని అభిమానాన్ని కించపరచనంత కాలం నీవు మంచివాడివే. -కన్ఫ్యూషియస్

తాజ్‌మహల్ అనగానే... భార్యకు గుర్తుగా భర్త కట్టించినదే తెలుసు... మరి తల్లికి గుర్తుగా... ఓ కొడుకు కట్టించినది తెలుసా?

అమ్మ కోసం కట్టిన తాజ్‌మహల్!

'తాజ్‌మహల్ ఎక్కడుంది?' అని అడిగితే 'ఆగ్రా' అనే జవాబు సరైనదే. కానీ ఈసారి ఎవరైనా ఇలా అడిగితే, 'పెద్దదా? చిన్నదా?' అని అడగండి. ఎందుకంటే ఆగ్రాలో ఉన్న తాజ్‌మహల్ లాంటిదే మరొకటి ఔరంగాబాద్‌లో ఉంది. చిత్రమే మిటంటే తాజ్‌మహల్‌ని కట్టించిన షాజహాన్ మనవడే ఈ చిన్న తాజ్‌ను నిర్మించాడు.

ఢిల్లీ రాజధానిగా పరిపాలన సాగించిన మొగలాయి చక్రవర్తి షాజహాన్ తన భార్య ముంతాజ్ జ్ఞాపకాలకు చిహ్నంగా ఆగ్రాలో తాజ్‌మహల్‌ను కట్టించాడని చదువుకుని ఉంటారు. ఆ షాజహాన్ కొడుకు ఔరంగజేబు. ఔరంగజేబు కొడుకు అజామ్‌షా. ఇతడే మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో ఓ చిన్న తాజ్‌మహల్‌ని కట్టించాడు. తన తల్లి రబియా దుర్రాని ఎలియాస్ దిల్‌రాస్ బాను బేగం జ్ఞాపకాలకి చిహ్నంగా దీన్ని కట్టించాడు. మరెందుకు చిన్నగా కట్టించడం? నిజానికి ఆగ్రాలో తాజ్‌మహల్ కన్నా పెద్దగా, అందంగానే కట్టించాలనుకున్నాడు. అందుకోసం తన తండ్రి ఔరంగజేబుని నిధులు అడిగాడు. అయితే ఆయన అంత ఖర్చుకు ఒప్పుకోలేదు. కొద్ది నిధులే మంజూరు చేశాడు. దాంతో ఉన్నంతలోనే చక్కగా కట్టించాడు. అందుకే దీన్ని 'పేదవాడి తాజ్‌మహల్' అంటారు. ఇంకా బీబీకా మక్బరా, మినీ తాజ్‌మహల్, దక్షిణ భారత తాజ్ లాంటి పేర్లతో వ్యవహరిస్తారు.

ఆగ్రా తాజ్‌మహల్ నిర్మాణం 1632లో ప్రారంభమై 1653కల్లా 21 ఏళ్లకు పూర్తయ్యింది. ఉద్యానవనాలతో కలిపి 42 ఎకరాల సువిశాల స్థలంలో ఉంది. తర్వాత 20 ఏళ్లకు మినీతాజ్ నిర్మాణం మొదలైంది. అంటే 1673లో ప్రారంభమై ఆరేళ్లలో పూర్తయ్యింది. దీన్ని మొత్తం 13,700 చదరపు మీటర్ల స్థలంలో నిర్మించారు. ఆగ్రా తాజ్ నిర్మాణానికి అప్పట్లోనే సుమారు మూడు కోట్ల 20 లక్షల రూపాయలు ఖర్చయ్యాయని అంచనా. మినీతాజ్‌ను మాత్రం కేవలం 6,68,203 రూపాలయల 7 అణాలతో కట్టేశారు.

ఆగ్రాలోని తాజ్‌కు అచ్చుగుద్దినట్టుండే దీని నిర్మాణానికి పర్షియా నుంచి కళాకారులను రప్పించారు. తెల్లచలువ రాయి, సున్నపు రాయిల మిశ్రమంగా కనిపించే ఇందులో కూడా చక్కని నగిషీలు కనిపిస్తాయి.

కల... కల...

ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని కనుక్కోండి.

1. చెక్క — కల [ ]
2. ఒక పక్షి — కల [ ] [ ]
3. గొడవ — కల [ ] [ ]
4. ఓ మొక్క — కల [ ] [ ]
5. పటికబెల్లం — కల [ ] [ ]
6. కంగారు — కల [ ] [ ]
7. లేఖిని — కల [ ]

-టి. రామకృష్ణ, పొందూరు

నా ఆటోగ్రాఫ్

రేఖ (సినీనటి)

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mythical = పౌరాణిక, కల్పిత
- తామ్రము = రాగి

చిలిపి ప్రశ్న

తాగలేని టానిక్?

- పి. విజయలక్ష్మి, హైద్రాబాద్

బొమ్మల్లో సినిమా

బొమ్మలకు తగ్గ తెలుగు పదాల్ని గళ్లలో రాసి, రంగు గళ్లలోని అక్షరాలని సరైన క్రమంలో చదివితే ఒక సినిమా వస్తుంది.

ఎవరు నేను?

నేను ఎనిమిది అక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో చివరి నాలుగక్షరాలకు ఇసుక అని, 2,3,1 అక్షరాలను కలిపితే వేడి అని, 3,4,1 అక్షరాలను కలిపితే బయట అని, 2,6,7,8 అక్షరాలను కలిపితే చేయి అని, 2,3,5,1 అక్షరాలను కలిపితే అతిథి అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- సీతిని హర్ష, పాతగాజువాక

జంతువులేవీ?

గడుల్లో జాతీయాలతో ముడిపడి ఉన్న జంతువుల పేర్లను సరిగ్గా నింపితే అవి అర్థవంతమైన వాక్యాలుగా మారతాయి.

1. [ ][ ][ ] భక్తిలా అందరికీ చేతనైన సాయం చేయాలి.
2. [ ][ ][ ] కన్నీరు కార్చేవారిని నమ్మరాదు.
3. [ ][ ] లా విశ్వాసం కలిగి ఉండాలి.
4. [ ][ ][ ] బరువులాంటి పుస్తకాల మోత నేటి బాలలకు శాపం!
5. [ ][ ] లా పగబట్టిన వారితో జాగ్రత్తగా మెలగాలి.
6. [ ][ ][ ][ ] గాంభీర్యం మొదటికే మోసం తెస్తుంది.
7. [ ][ ][ ][ ][ ] లా రంగులు మార్చే నాయకులకు ఓటేయొద్దు.
8. [ ][ ][ ] పట్టుతో దేన్నయినా సాధించవచ్చు.

- టి. లాలస, శ్రీకాకుళం

డ్రైవర్‌కి సహాయం...!

నేను చేసిన మంచిపని!

నేను, నా స్నేహితుడు ఇద్దరం కలిసి ఆటోలో వేరే ఊరికి వెళ్తున్నాం. దారి మధ్యలో మా ఎదురుగా లారీ వస్తోంది. దాని టైరు హఠాత్తుగా పంచరై లారీ ఇటూ అటూ పోయి, ఓ చెట్టును గుద్దేసింది. డ్రైవర్ కిందపడ్డాడు. తలకి చిన్న దెబ్బ తగిలి రక్తం రాసాగింది. మేము వెంటనే ఆటో ఆపించి, ఆ డ్రైవర్‌ని మా ఆటోలో ఎక్కించుకున్నాం. దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి కట్టు కట్టించాము. ఆయన మాకు థ్యాంక్సు చెప్పి వెళ్లిపోయాడు.

- జి. సందీప్, 8వ తరగతి, మామూనూర్ (వరంగల్)

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

ముచ్చటగా మూడు! క్విజ్

1. 'వైట్ హౌస్' ఏ దేశ అధ్యక్షుని భవనం?
2. మన దేశంలోనే అత్యంత ప్రాచీన విశ్వవిద్యాలయం ఏది?
3. వాల్మీకి రామాయణాన్ని రచించిన ప్రాంతం ఇప్పుడు ఏ రాష్ట్రంలో ఉంది?

మధ్యవి... ఏవి?

ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని కనుక్కోండి.

1. నిప్పు — F [ ][ ] E
2. కిరాయి — F [ ][ ] E
3. ముఖము — F [ ][ ] E
4. విధి — F [ ][ ] E
5. కీర్తి — F [ ][ ] E
6. అయిదు — F [ ][ ] E
7. జరిమానా — F [ ][ ] E
8. ముందర — F [ ][ ] E
9. కాంతిహీనం — F [ ][ ] E
10. ఉచితం — F [ ][ ] E

- సీతిని హర్ష, పాతగాజువాక

చుక్కలు కలపండి!



వాటికి నవ్వు, ఏడుపు ఉండవా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మనుషులలాగే జంతువులు, మొక్కలు కూడా నవ్వుతాయా? ఏడుస్తాయా?

-కె. అనిత, కనిగిరి (ప్రకాశం)

జవాబు: భావాలను వ్యక్తీకరించడం చాలా జంతువుల్లో ఉంది. ఇది ఏకకణజీవులు, మెదడు లేని జీవులకు సాధ్యం కాదు. ఎందుకంటే భావం అంటేనే పరిసర పరిజ్ఞానాన్ని పొందడం, దాన్ని జ్ఞాపకంగా పదిల పరుచుకోవడం, ఆ సమాచారం ఆధారంగా తోటి జీవితో తన ప్రవర్తనను నిర్ణయించుకోవడం అన్నమాట. మెదడున్న జీవులన్నీ వివిధ పద్ధతుల్లో సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటాయి. మనుషుల్లో కన్నీరు, ఏడుపు, దిగులు మొహాన్ని చాటే కండరాల ప్రవృత్తిలాంటి రూపాల్లో దుఃఖం ప్రదర్శితమైతే, నవ్వు, మెరిసే కళ్లు లాంటి ప్రవృత్తుల ద్వారా ఆనందం ప్రకటితమవుతూ ఉంటుంది. కొన్ని జంతువుల్లో భావాలను రసాయనిక పదార్థాలను స్రవించడం ద్వారా కూడా వ్యక్తపరుస్తాయి. హార్మోను వ్యవస్థ ఉన్న జంతువుల్లో భావ వ్యక్తీకరణ ప్రస్ఫుటంగా ఉంటుంది. అయితే మొక్కలకు మెదడు, వినాళగ్రంథి (endochrine system) ఉండకపోవడం వల్ల ఏడుపులు, నవ్వులు ఉన్నట్టు ఆధారాలేమీ లేవు. అయితే కొన్ని రసాయనాలను వెదజల్లడం ద్వారా సమాచార మార్పిడి జరుగుతుంది.

-ప్రొ॥ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; రాష్ట్రకమిటీ, జనవిజ్ఞాన వేదిక

పాడుపు కథలు

1. మిద్దె మీద మిరప చెట్టు నీళ్లు లేక ఎండిపోయే?
2. వంగచెట్టు కింద లింగడు, పెరుగుతూ తరుగుతూ ఉంటాడు?
3. ముప్పావలా ఆకు, ముప్పై రూపాయల కుట్టు

జవాబులు: జంతువులవి: 1. ఉమ్మడి 2. ముసలి 3. కుక్క 4. గాలి 5. పాము 6. ఏనుగు 7. కుందేలు 8. ఉడుత **కథలు...:** 1. కుండ 2. కుండ 3. కుక్కలు 4. కుటుంబం 5. కుటుంబం 6. కుటుంబం 7. కుటుంబం **చుక్కలు కలపండి:** 1. బాతుగుడ్డు 2. ఆక్టోపస్ 3. ఏనుగుతో **చిలిపి ప్రశ్నలు:** 1. మిద్దెపైన కట్టిన చెరువు 2. Fare 3. Face 4. Fate 5. Fame 6.Five 7. Fine 8. Fore 9. Fade 10. Free **పదసంపద:** Thousand **కథలు:** 1. ఉంగరం 2. ఉంగ 3.పైసాలు

అతి పొడవైన రైలు మార్గం రష్యాలోని ట్రాన్స్ సైబీరియన్. ఇది సుమారు 9438 కి.మీ ఉంటుంది.





హాయ్! బుజ్జీ!!

రోజుకి మనిషి సగటున కిలోన్నర ఆహారాన్ని తింటాడు.



తన కళ్లెదుట ఉండే మనుషుల్ని ప్రేమించని వాడు, తాను చూడని దేవుణ్ని ఎలా ప్రేమించగలడు.
– బైబిల్

అంతరిక్షలోకం చూసొద్దాం!

రాకెట్‌లో ఎక్కొచ్చు... రోదసిలో ఉన్న అనుభూతి పొందొచ్చు... వ్యోమగామిలా మారిపోవచ్చు... ఇంతకీ ఎక్కడో తెలుసా?

బస్సెక్కుతాం. రైలెక్కుతాం. విమానమెక్కుతాం. కానీ రాకెట్ ఎక్కగలమా? అది కేవలం వ్యోమగాములకే సాధ్యం అనుకుంటే ఆ అభిప్రాయాన్ని మార్చుకోండి. సరదాగా ఉంటే అమెరికాలోని అలబామా దగ్గరి 'స్పేస్ మ్యూజియం'లోకి అడుగుపెట్టండి. అక్కడ నిజం రాకెట్లోకి ఎక్కి వ్యోమగామి కుర్చీలో కూర్చోవచ్చు. రాకెట్ ఎగిరి వెళ్తుంటే ఎలాంటి అనుభూతి కలుగుతుందో స్వయంగా తెలుసుకోవచ్చు. ఇలా ఎన్నో విశేషాలతో నిండి ఉండే ఇది ప్రపంచంలోనే అతి పెద్ద అంతరిక్ష ప్రదర్శన శాల.

ఈ మ్యూజియంలోకి అడుగుపెడితే అంతరిక్షానికి సంబంధించి సకల విషయాలూ అర్థం అవుతాయి. పుస్తకాలు, ఫొటోలు, వీడియోలు, ఐమాక్స్ సినిమా థియేటర్లతో వేర్వేరు సందర్భాల్లో అమెరికా ప్రయోగించిన రాకెట్లను, అంతరిక్ష నౌకలను ప్రత్యక్షంగా చూడవచ్చు. రోదసి ప్రయాణం ఎలా సాగుతుందో '3డి', '4డి' థియేటర్ల ద్వారా తెలుసుకోవచ్చు.

దీన్ని 1.9 బిలియన్ డాలర్ల ఖర్చుతో 1970లో నెలకొల్పారు. వ్యోమగాములు వేసుకునే స్పేస్‌సూట్ల దగ్గరి నుంచి చంద్రుడి నుంచి తెచ్చిన శిలల వరకూ వేలాది పరికరాలను చూడవచ్చు. అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి సాలీడు శరీరాన్ని కూడా ఇక్కడ భద్రపరిచారు. వ్యోమగాములకు ఇచ్చే శిక్షణను ఇక్కడ అందరికీ అందుబాటులో ఉంచారు. వేసవి సెలవుల్లో ప్రపంచవ్యాప్తంగా ప్రతిభావంతులైన విద్యార్థుల్ని ఇక్కడికి తీసుకొచ్చి శిక్షణనిస్తారు.

ఇందులోని రాకెట్ పార్కులో పిల్లలకి, పెద్దలకి వేర్వేరు రైడ్స్ ఉంటాయి. రైడ్లంటే రోలర్ కోస్టర్, జెయింట్ వీల్ లాంటివి అనుకోకండి. ఇక్కడివన్నీ అంతరిక్షానికి సంబంధించినవే. వీటిలోకి ఎక్కితే భూమ్యాకర్షణ శక్తి కన్నా నాలుగు రెట్ల ఒత్తిడిని కలుగజేసేంత వేగంగా గిరగిరా తిరగేయవచ్చు. చంద్రుడిపై ఉన్న అనుభూతిని కూడా కృత్రిమంగా కల్పిస్తారు.

తొలిసారి చంద్రుడిపైకెళ్లింది అపోలో అంతరిక్షనౌక అని తెలుసుగా. దాని రూపకర్త వెర్నర్ 100వ పుట్టిన రోజు త్వరలో రానుంది. ఆయన జ్ఞాపకార్థం ఇక్కడ ఆయన జీవిత విశేషాలతో పెద్ద ఎగ్జిబిషన్ నిర్వహించబోతున్నారు.

నా ఆటోగ్రాఫ్

కమల్ హాసన్ (సినీనటుడు)



నేనెవరు?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 3,7,4 అక్షరాలకు కళ అని, 2,3,4 అక్షరాలకు తిను అని, 5,6,3,7 అక్షరాలకు విను అని, 5,2,3,4 అక్షరాలకు వేడి అని, 1,3,4,6 అక్షరాలకు ఆలస్యం అని, 7,3,4,2 అక్షరాలకు ధర అని, 3,1,2,7,4 అక్షరాలకు అప్రమత్తం అని, 4,5,6,7,2 అక్షరాలకు అక్కడ అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- సీతిని సాయివినయ్, పాతగాజువాక

అంకెల పిరమిడ్

పిరమిడ్ ఆకారంలో ఉన్న గడులను చూశారు కదా. ఖాళీ గడుల్లో సరిపోయే సంఖ్యలను నింపాలి. పైన ఉండే ప్రతి సంఖ్య దాని కింద ఉండే రెండు అంకెల మొత్తానికి సమానమవుతుంది.



ఎగుడు దిగుడు మెట్లు

ఆధారాలకి తగ్గ ఆంగ్ల పదాల్ని కనుక్కోండి.

1. తగిన FI
2. చేప FI
3. పొలము FI
4. వేలు FI
5. పదిహేను FI
6. వంటచెరుకు FI
7. చివరికి FI
8. ముగింపు FI
9. యాభై FI
10. పిడకిలి FI
11. అత్తిపండు FI

- తాన్న రవి, ఉద్దవోలు

అందరూ నవ్వారు!

ఒకసారి ఏమయిందంటే..

ఓ రోజు తరగతిలో మా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మమ్మల్ని బ్రహ్మజెముడు మొక్క బొమ్మను గీయమన్నారు. ఆ మొక్క ఆకారాన్ని బాగానే గీశాను కానీ ఆకులపై ముళ్లను వేయడం మరిచిపోయాను. తర్వాత మా సార్ ఆ పటాన్ని చూసి 'ఏంటమ్మా! పటంలో ముళ్లు ఎందుకు గీయలేదు? నీకు మార్కులు తగ్గిస్తున్నా' అని నవ్వుతూ అన్నారు. అప్పుడు నేను 'ముళ్లు గీస్తే గుచ్చుకుంటాయని గీయలేదు సార్!' అన్నాను. నా సమయస్ఫూర్తికి సార్‌తోపాటు క్లాసులో అందరూ గొల్లున నవ్వారు.

- బి. నివేదిత, 9వ తరగతి, కుచూలాపూర్, ఆదిలాబాద్

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

ఏమిటిది?

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Melodious = శ్రావ్య, మధుర
- అంకురము = మొలక

చిలిపి ప్రశ్న

కాకినాడ నుంచి కాశీ వెళ్లిన కాకి ఏమంటుంది?

- ఎన్. దుర్గాప్రసాద్, పనసపాడు

బొమ్మకో సినిమా

బొమ్మలతో ముడిపడి ఉన్న కొత్త తెలుగు సినిమా పేర్లను కనుక్కోండి.

తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే Palindromes ఇవిగో.

* Lay a wallaby baby ball away, al.
* Lid off a daffodil.
* Lion oil.

పొడుపు కథలు

1. వింత వింత బండి, ఎగిరిపోయే బండి, మండుతూ మండుతూ మాయమయ్యే బండి?
2. రెండు గదుల మధ్య నట్టనడి గదిలోన నిలిచి యున్నది గోడ బలంగాను?

జవాబులు: అక్కడ ఇక్కడ మొక్క మొక్క: 1. Fit 2. Fish 3. Field 4. Finger 5. Fifteen 6. Firewood 7. Finally 8. Finish 9. Fifty 10. First 11. Fig

తన్నుకు కథలు: Leather 1. చుంబకం 2. ఇనుప్పి ఉపయోగాలు: పైపుతో ఇనుప్పి ఉపయోగాలు: 1. కంపాస్ 2. ఉత్తరాలు 3. ఉత్తరాలు: 577, 277, 148, 125, 76, 72, 45, 20, 52, 28

హాయ్! ఓజీ!!

ప్రపంచంలో...

అతి ఎత్తయిన ఫౌంటెయిన్ సౌదీ అరేబియాలోని జెడ్డా ఫౌంటెయిన్. ఇది నీటిని 1024 అడుగుల ఎత్తుకు చిమ్ముతుంది.

చేసిన తప్పును సమర్థించుకోవడానికి ప్రయత్నించకండి.
- స్వామి వివేకానంద

అప్పుడే పుట్టిన జిరాఫీపిల్ల ఆరడుగుల పొడవు ఉంటుంది.

ఎవరు నేను?

నేను ఎనిమిదక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటిఅయిదక్షరాలకి కలిపితే బిడ్డ అని, 5,7,8 అక్షరాలను కలిపితే గుహ అని, 5,3,7 అక్షరాలు కలిపితే మరణించు అని, 2,7,6 అక్షరాలు కలిపితే ఆమె అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

– నీతిని హర్ష, పాతగాజువాక

గబగబా అనండి!

Give papa a cup of proper coffee in a copper coffe cup

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పద సంపద మీదే!

- Muddy = బురదగా ఉన్న
- నాగవల్లి = తమలపాకు తీగ

నా ఆటోగ్రాఫ్

ఊర్మిళ (సినీనటి)

ఒకే చోట 16వేల జంతువులు!

700 ఎకరాలు... 16000 జంతువులు... 491 జాతులు... 26 లక్షల మంది సందర్శకులు... ఇవన్నీ దేని విశేషాలో?

సెలవుల్లో జంతు ప్రదర్శనశాలకి తప్పక వెళతారు. మరి ప్రపంచంలోనే అతి పెద్ద జూ చూడాలని ఉందా? అయితే కెనడాకు తీసుకెళ్లమని డాడీని అడగండి. ఎందుకంటే ఆ దేశంలోని టొరంటోలోనే అతి పెద్ద జూ ఉంది. గిన్నిస్ రికార్డు పొందిన ఇందులో 491 జాతులకు చెందిన జంతువులు మొత్తం 16,000 ఉన్నాయి. వీటిలో అతి పెద్దది 4000 కిలోల బరువుండే ఆఫ్రికా ఏనుగు అయితే, అతి చిన్న జీవి కేవలం 7 మిల్లీమీటర్ల చీమ.

దాదాపు 710 ఎకరాల్లో ఉండే దీన్ని 1974లో ప్రారంభించారు. అప్పట్లోనే దీని ఏర్పాటుకు సుమారు 84 కోట్ల రూపాయలకుపైనే ఖర్చయింది. ఇందులోని జంతువులన్నీ అడవిలో ఉన్నట్టే స్వేచ్ఛగా తిరగాడుతాయి. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల జంతువుల్నీ ఇక్కడ చూడొచ్చు. దీన్ని అయిదు జోన్లుగా విభజించి వేర్వేరు వాతావరణాల్లో బతికే జంతువులను ఉంచారు. భూమ్మీద అంతరించిపోతున్న ఎన్నో జాతుల జంతువులను ఇక్కడ సంరక్షిస్తున్నారు.

చూడ్డానికి వచ్చే పిల్లల్ని ఆకర్షించే ఏర్పాట్లు ఇందులో బోలెడు ఉంటాయి. 'కిడ్స్ జూ' అనే విభాగంలో సరదా రైడ్లు, ఓ సినిమా థియేటర్, సింహాలను, పులులను దగ్గర నుంచి చూసే సఫారీలు కూడా ఉన్నాయి. ధ్రువపు ఎలుగుబంట్ల కోసం ఏర్పాటు చేసిన టండ్రాటెక్ ద్వీపం నీళ్ల లోపల ఉంటుంది. అందులోకి వెళితే సహజమైన మంచు వాతావరణంలో తెల్ల ఎలుగులను దగ్గర నుంచి చూడవచ్చు. జూలోని మొత్తం రహదారుల పొడవు పది కిలోమీటర్లకు పైగా నడవాలి. జంతువుల బాగోగులు చూడ్డానికి మొత్తం 242 మంది సిబ్బంది, మరో 200 మంది వలంటీర్లు ఉన్నారు. ఇన్ని వేల జంతువులూ కలిసి ఎంత తిండి తింటాయో తెలుసా? రోజుకి సుమారు రెండున్నర టన్నుల ఆహారాన్ని ఇక్కడ అందిస్తారు. జంతువుల తిండికే ఏటా 2 కోట్ల రూపాయలకు పైగా ఖర్చవుతుంది. దీన్ని ఏటా సుమారు 26 లక్షల మంది సందర్శిస్తున్నారు.



హ్హా...హ్హా...హ్హా

ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని రాయండి

1. చేయి	HA		
2. సగము	HA		
3. డేగ	HA		
4. చావడి	HA		
5. జుట్టు	HA		
6. గట్టి	HA		
7. ద్వేషించు	HA		
8. హాని	HA		
9. మజిలీ	HA		

- రాగం కనకభాస్కర్రావు, అంగర

చిలిపి ప్రశ్న

పనిచేయని మర?

- గాదె కన్నతల్లి, బరంపురం

బయటికి తీసి బతికించా!

నేను చేసిన మంచిపని!

మా ఇంటి దగ్గరలో ప్రతి ఏటా సుబ్రమణ్యేశ్వర స్వామి గుడి వద్ద ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా అలాగే జాతర చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. పందిళ్లు వేయటానికి రెండు రోజుల ముందే గోతులు తీసారు. అయితే మొదటి రోజు రాత్రి ఒక గోతిలో చిన్న కుక్కపిల్ల పడిపోయింది. అందులోంచి బయటికి రాలేక రాత్రంతా గోతిలోనే ఉండిపోయింది. ఉదయానికి నీరసించిపోయి అరవలేని స్థితికి వచ్చేసింది. ఎవరూ దానిని చూడలేదు. నేను ఆడుకుంటూ అటువైపు వెళ్లి తీసిన గోతుల్ని తొంగి చూస్తున్నా. ఒక గోతిలో నల్లని కుక్కపిల్ల కనిపించింది. వెంటనే పెద్దవాళ్లని తీసుకుని వచ్చి చూపించా. వాళ్లు వెంటనే ఆ కుక్కపిల్లని బయటికి తీసి పాలు తాగించారు. ఇప్పుడది నాతోపాటు మా వీధిలో పరుగులు పెడుతోంది.

- పారేపల్లి పూజాంబిక, రెండోతరగతి, దేవులపల్లి, ప.గో.జిల్లా

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

పట్టికలో వాయిద్యాలు

B	R	D	O	L	A	C	U	X
T	Y	W	V	B	G	R	S	Y
V	N	R	O	P	A	Q	H	L
L	F	L	U	T	E	O	E	O
G	B	O	I	R	N	T	H	P
F	N	U	S	A	D	A	N	H
B	G	O	I	T	L	B	A	O
D	Y	P	V	I	O	L	I	N
R	J	O	G	S	R	A	G	E

కింద ఇచ్చిన సంగీత పరికరాల పేర్లు దాగి ఉన్నాయి. వెతికి పట్టుకోండి.

Piano, Violin, Sitar, Tabla, Dolac, Flute, Xylophone, Shehnai, Guitar

టి. రామకృష్ణ, పొందూరు

పొడుపు కథలు

1. వెయ్యి మంది దొంగలను కట్టేందుకు ఒకటే తాడు?
2. రమ్మంటే వస్తాడు, పోమ్మంటే పోతాడు?

జవాబులు:
1. Half 2. Half 3. Hawk 4. Hall 5. Hair 6. Hard 7. Hate 8. Harm 9. Half

పొడుపు కథలు: 1. పిడికిలి 2. లేఖిని

కవలలేవీ?



మిణుగురుల వ్యవహారమేంటి?

ప్రశ్న: మిణుగురు పురుగుల ఆహారం ఏమిటి? ఎలా సంపాదించుకుంటాయి?

-కె. తేజస్విని, 10వ తరగతి, హైదరాబాద్

జవాబు: మిణుగురు పురుగులు నిజానికి పురుగులు కావు. మాంసాహార లార్వా జాతికి సంబంధించిన చిన్న పాటి ఈగలు. ఈ లార్వా మూడు మిల్లీమీటర్ల వరకు పెరిగి తేమ ప్రదేశాలైన గుహలు, రాళ్లు, చెట్ల ఆకుల అంచుల్లో ముడుచుకుని నివసిస్తూ ఉంటాయి. ఇవి వాటి ఆహారాన్ని సంపాదించుకోడానికి ఒక వినూత్నమైన పద్ధతిని అవలంబిస్తాయి. తాము నివసించే చోటును అంటిపెట్టుకుని తమ శరీరాల నుంచి ఒకరకమైన ద్రవాన్ని స్రవిస్తాయి. ఈ ద్రవం సాలెపురుగు దారాల్లాగా మారి పైనుంచి వేలాడుతూ ఉంటాయి. తడిగా, అంటుకుపోయే విధంగా ఇలాంటి దారాలను వదిలాక ఈ మిణుగురు పురుగులు తమ శరీరాలలో నీలం రంగు కాంతులను వెదజల్లుతాయి. ఆ వెలుగుకు ఆకర్షితమైన చిన్న పురుగులు అక్కడకి వచ్చి, అక్కడి దారాలకు అతుక్కుపోతాయి. మిణుగురులు వాటిని చుట్టుకుపోయి నిదానంగా భక్షిస్తాయి.

-ప్రొ॥ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్



చుక్కలు కలపండి!

ఆహాయ్! ఓహోజ్!!

ముచ్చటగా మూడు! క్విజ్

1. మన దేశంలో మొట్టమొదటిసారిగా అణుపరీక్షలు నిర్వహించిన ప్రాంతం ఏది?
2. శ్రీ రంగ పట్టణాన్ని రాజధానిగా చేసుకున్న రాజు?
3. అమరావతికి మరో పేరు?



ధైర్యంగా కార్యాచరణకు దిగేవారికే విజయం లభిస్తుంది. పర్యవసానాల గురించి భయపడేవారికి కాదు.

- నెహ్రూ

కొత్త దేశం కబుర్లివిగో!

ప్రపంచ దేశాలెన్ని? 192 అని చెప్పాలనుకున్నారా! ఆగండి... దానికి ఒకటి కలపండి... మరో కొత్త దేశం పుట్టిందిగా? అదే దక్షిణ సూడాన్!

గ్లోబుని గిరగిరా తిప్పి ఆఫ్రికా ఖండం దగ్గర ఆగండి. సూడాన్ ఎక్కడుందో వెతకండి. ఆ దేశంలో దక్షిణ భాగం ఇప్పుడొక సరికొత్త దేశంగా ఆవిర్భవించింది. అదే దక్షిణ సూడాన్. కెన్యా, ఉగాండా, ఇథియోపియో, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, కాంగో, సూడాన్ దేశాల మధ్య ఇరుక్కుపోయి ఉంటుంది. ఈ ఏడాది జూలై 9, అర్ధరాత్రి నుంచి ఇది ప్రపంచ దేశాల జాబితాలో ఒకటిగా కలిసింది.

- అత్యంత అనారోగ్య దేశాల్లో ఇదీ ఒకటి. ప్రతి అయిదు లక్షల మందికి ఒక్క వైద్యుడే ఉన్నారిక్కడ.
- సుశిక్షితులైన టీచర్లు దేశం మొత్తమ్మీదే ఆరుగురే.
- ఇక్కడి ప్రజల్లో 85 శాతం మందికి చదవడం, రాయడం రాదు. మహిళల్లో 92 శాతం మంది నిరక్షరాస్యులే.
- చమురు నిల్వలు ఎక్కువ. 98 శాతం ఆదాయం దాని వల్లనే.
- యురేనియం, బంగారం, వజ్రాల గనులు ఉన్నాయి.
- దక్షిణ సూడాన్ నుంచి నైలునది ప్రవహిస్తుంది.

ఈ ప్రాంతానికి పెద్ద చరిత్రే ఉంది. సుమారు పదో శతాబ్దంలో కొందరు గిరిజన తెగల వాళ్లు ఇక్కడకు వలస వచ్చి నివసించినట్టు చెపుతారు. 16వ శతాబ్దానికల్లా అజాండే తెగ వారు ఆక్రమించారు. తరువాత సూడాన్ బ్రిటన్, ఈజిప్టు దేశాల పాలనలోకి వెళ్లింది. 1956లో స్వాతంత్ర్యం పొందిన ఉత్తర ప్రాంతంపై అరబ్బుల ఆధిపత్యం మొదలైంది. దాంతో దక్షిణ సూడాన్‌ను కూడా ప్రత్యేక దేశంగా ప్రకటించమని 1962 నుంచి పోరాటం మొదలైంది. ఆ పోరాటంలో ఇప్పటి వరకు 20 లక్షల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అంచనా.

ఈ ఏడాది జనవరిలో దక్షిణ సూడాన్‌కు స్వాతంత్ర్యం ఇవ్వాలో వద్దో తేల్చడానికి సూడాన్ అధ్యక్షుడు ఒమర్ అల్ బషీర్ ప్రజాభిప్రాయ సేకరణ జరిపించాడు. 99 శాతం మంది అనుకూలంగా ఓటు వేశారు.

పూర్తి పేరు: రిపబ్లిక్ ఆఫ్ సౌత్ సూడాన్
విస్తీర్ణం: 6,40,000 చ.కి.మీ.
అధ్యక్షుడు: సల్వా కిర్
రాజధాని: జుబా
జనాభా: 110 లక్షలు (అనధికారికంగా)
మతం: సున్ని ముస్లిం, క్రిస్టియానిటీ
అక్షరాస్యత: 15 శాతం
అధికారిక భాష: ఆంగ్లం



మధ్యవి మాయం!

ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని కనుక్కోండి

1. సంతోషం	H				Y
2. ఎండుగడ్డి				H	Y
3. బరువైన	H				Y
4. అభిరుచి	H				Y
5. మసకగా			H		Y
6. తేనె	H				Y
7. తొందర	H				Y
8. పవిత్ర			H		Y

- టి. రవి, ఉద్దవోలు

పదాల్లో సామెత

ఆంగ్ల ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని రాసి, రంగు గళ్లలోని అక్షరాలను కలిపి చదివితే ఒక సామెత వస్తుంది

1. Crab
2. Pair
3. Tree
4. Promise
5. Right
6. Number
7. Wet
8. Donkey
9. Tiger

-టి. రామకృష్ణ, పొందూరు

నా ఆటోగ్రాఫ్

మాధురీ దీక్షిత్
(సినీనటి)

నేను చూడకపోతే...!

ఒకసారి ఏమయిందంటే..

ఒకరోజు బంద్ సందర్భంగా మా స్కూలుకి సెలవు ఇచ్చారు. స్నేహితులమంతా కలిసి మా ఇంటి డాబా మీద ఆడుకుంటున్నాం. అసలే వర్షం పడి ఆగడంతో అంతా తేమగా ఉంది. డాబాని ఆనుకుని కరెంటు స్తంభం ఉంది. మేము బట్టలు ఆరేసే తీగ ఆ కరెంటు ఫీజుపై పడి ఎర్రగా కాలిపోతోంది. మేమది చూసి చాలా భయపడిపోయాం. నాకు ఏం చేయాలో తెలియక నా స్నేహితులందర్ని ఒక మూలన నిల్చోమని చెప్పా. వెంటనే పక్కింటి అన్నయ్య కనిపిస్తే కేకేసి పిలిచి, కాలిపోతున్న తీగను చూపించా. అతను వెంటనే పెద్ద కర్రను పట్టుకొచ్చి ఆ తీగను పక్కకి నెట్టేశాడు. దాంతో అందరం ఊపిరిపీల్చుకున్నాం.

- డి. శ్రీహిత, 5వ తరగతి, సదాశివపేట

ఫన్నీగా...

మనసున ఉన్నది చెప్పాలనున్నది... మాటలు రావే ఎలా....?

చిలిపి ప్రశ్న

పాడలేని రాగం?

– ఎన్. శ్రీనివాసు, కాకినాడ

ఎవరు నేను?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాకు సొంత ఇల్లు లేదు. నాలో మొదటి మూడక్షరాలకు పది అని, 1,2,3,6 అక్షరాలకు గుడారం అని, 3,2,1 అక్షరాలకు వల అని, 4,5,6 అక్షరాలకు చీమ అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- యం. ధరిత్రీదేవి, కర్నూలు

పొడుపు కథలు

1. చక్కెర కన్ను తనదంటా, ఎక్కువ తీపి కలదంటా, పెక్కు చీమలు చేరంటా, పాపలకెక్కువ ప్రీతంటా?
2. కాళ్లు, చేతులు లేకున్నా చకచకా పోయేది?

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mountaineer = పర్వతారోహకుడు
- నళినము = కలువపువ్వు

జవాబులు: 1. ఇరుగు 2. ఇరుగు పొరుగు: పొరుగింటి పుల్లకూర అందం కాదు రుచి ముఖ్యం 3. Tenant పొరుగు అద్దెకుండేవాడు 4. ఇష్టపడి పెళ్లి చేసుకోవడం 5. Hurry 8. Holy పుణ్యస్థల పుణ్యం: 1. Happy 2. Hay 3. Heavy 4. Hobby 5. Hazy 6. Honey 7. ఇరుకు 8. పొరుగు 9. ఇరుకు 5. ఇరుకు 6. అందం 7. ఇరుకు 8. పొరుగు 9. ఇరుకు 1. పొరుగింటి 2. ఇరుకు 3. ఇరుకు 4. ఇరుకు పొరుగు: పొరుగింటి పుల్లకూర అందం కాదు రుచి ముఖ్యం

కథ

మొగలాయి

మొగలాయి! ఆత్మగౌరవాన్ని గుర్తుచేసే బిరుద నామాలలో ఇదీ ఒకటి. ఈ పేరొక్కటి మినహా, తల్లిదండ్రులిచ్చిపోయిన సామ్రాజ్యం ఏమీ లేదు వాడికి. అల్లారు ముద్దుగా చూసుకునే తల్లిదండ్రులిద్దరూ ఒకేసారి పుటుక్కున చచ్చిపోయారు.

కడుపులో ఆకలి కణకణలాడుతుంటే ఏడుస్తూ తన గుడిసె పక్కన పెద్ద జువ్వి చెట్టు కింద పడుకున్నాడు. 'మొగలాయీ!' అంటూ చెట్టుపైనుంచి ఓ పిలుపు వినిపించింది. వాడు చటుక్కున లేచి కూర్చుని, 'ఎవరదీ? ' అంటూ కొమ్మల్లోకి చూశాడు.

'నేనొక దేవతను. నా పేరు అభయశ్రీ. నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి చిన్న చిన్న వరాలు ఇస్తుంటాను. ఇదిగో ఈ కానుక అందుకో' అనే మాటలు వినిపించాయి. వెంటనే ఓ పెద్ద కంచం విష్ణు చక్రంలా వచ్చి అతని ముందర పడింది.

'నాకెందుకిదీ? ' అన్నాడు మొగలాయి.

'ఈ కంచంతో ఏ ఇంటి ముందు నిలబడినా ఆ పూటకి వాళ్లు చేసుకున్న వంటకాలన్నీ నీకు పెడతారు. నువ్వు నిస్సహాయంగా ఉన్నంత వరకూ ఇది నీకు ఉపయోగపడుతుంది'

వెంటనే పైకి లేచాడు మొగలాయి. గబగబా ఊళ్లోకి నడిచి ఓ ఇంటి వాకిట నిలబడ్డాడు. వెంటనే ఆ ఇంటి ఇల్లాలు కంచం నిండా అన్నం పెట్టింది. ఆరోజు నుంచీ ముప్పూటలా సుష్టుగా తింటున్నాడు మొగలాయి. కొన్నాళ్లు గడిచేసరికి వాడు బాల్య దశ దాటి బలంగా తయారయ్యాడు.

ఓ రోజు తెల్లవారుతుండగా నేస్తగాడు వాడిని లేపాడు. 'ఒరే మొగలాయీ! పని దొరికిందిరా మనకు. షావుకారు కొత్త మేడ కడుతున్నాడు. పద!' అంటూ తొందర చేశాడు.

'నేను రానుపో!' అంటూ మొగలాయి బద్ధకంగా అటు తిరిగిపడుకున్నాడు.

మధ్యాహ్నం అయ్యేసరికి ఆకలేసి కంచం తీసుకుని ఓ ఇంటి ముందు నిలబడ్డాడు. 'పోపో!' అన్నారు వాళ్లు. ఎన్ని గడపలు తొక్కినా వాడికి తిండి దొరకలేదు.

మొగలాయి ఉస్సురంటూ జువ్విచెట్టు దగ్గరకి వచ్చి కొమ్మల్లోకి చూస్తూ, 'ఓ... అభయశ్రీ! నువ్వు నన్ను మోసం చేశావు. ఎవరూ నాకు అన్నం పెట్టలేదు' అంటూ అరిచాడు.

'నువ్వు నిస్సహాయ స్థితిలో ఉంటేనే కంచం ఉపయోగపడుతుందని ముందే చెప్పాను కదా? ఇవాళ పని దొరికినా వెళ్లకపోవడం నీ తప్పుకాదా? ' అనే మాటలు వినిపించాయి.

ఆలోచనలో పడిపోయాడు మొగలాయి. దేవత మాటల్లో నిజం అర్థమైంది. 'అమ్మా! అభయశ్రీ! ఈ కంచం నాకిక వద్దు. దీన్ని నమ్ముకుంటే బతికినంత కాలం ముష్టివాడిగానే ఉండిపోతాను. ఆత్మగౌరవానికి మించిన సంపద మరేదీ లేదు. నీ ముష్టి కంచం నువ్వే తీసుకో!' అంటూ దాన్ని చెట్టు కొన కొమ్మల్లోకి విసిరాడు.

అది రివ్వున వెళ్లి గుబురుటాకుల్లో మాయమైపోయింది.

మొగలాయి పనిలోకి వెళ్లాడు. డబ్బు, పేరు సంపాదించుకున్నాడు. వీడురా మొగలాయి అనిపించుకున్నాడు.

- కలువకొలను సదానంద

ఎన్నో వింతల అద్భుత ఆలయం!

హాయ్! బుజ్జీ!!

100 ఎకరాల స్థలం... 200 కోట్ల వ్యయం... 11,000 మంది శ్రమ... 20,000 శిల్పాలు... అన్నీ కలిస్తే ఓ అద్భుత ఆలయం! ప్రపంచ వింతల్లో ఒకటి!

ప్రపంచ వింతల జాబితాలో ఎప్పటికప్పుడు కొత్తవి చేరుతూ ఉంటాయి. అలా తాజాగా రీడర్స్‌డైజెస్ట్ పత్రిక గుర్తించిన ఏడు వింతలో ఢిల్లీలోని అక్షర ధామ్ స్వామి నారాయణ్ ఆలయం కూడా ఉంది.

ప్రపంచంలోనే అతి పెద్ద హిందూ దేవాలయంగా పేరొందిన దీన్ని 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు. వంద ఎకరాల ప్రాంగణంలో నెలకొల్పిన ఇందులో మొత్తం 20,000 పైగా శిల్పాలను నిలువెత్తున అపురూపంగా మలిచారు. ఏకంగా 11,000 మంది శిల్పకారులు ఐదేళ్ల పాటు శ్రమించారు. రాజస్థాన్ నుంచి ఎర్ర చలువరాయిని తెప్పించారు. ప్రధాన ప్రాంగణం 356 అడుగుల పొడవు, 316 అడుగుల వెడల్పు, 141.3 అడుగుల ఎత్తుగా ఉంటుంది. మొత్తం 234 స్తంభాలు అపూర్వమైన శిల్పకళతో కనువిందు చేస్తాయి. తొమ్మిది గుమ్మటాలు, 20 శిఖరాలతో ఇది అబ్బురపరుస్తుంది.



* ఇక్కడ నిర్మించిన మెట్ల బావి దేశంలోనే అతి పెద్దది. దాదాపు 2,870 మెట్ల మధ్య 300 అడుగుల పొడవు, వెడల్పులతో కమలాకారంలో యజ్ఞ గుండం ఉంటుంది. రాత్రివేళల్లో ఇది ఫౌంటేన్‌గా మారుతుంది.
* కృత్రిమ నదిలో పడవ విహారం మరిచిపోలేని అనుభూతిని స్తుంది. పది వేల ఏళ్ల భారతీయ చరిత్రకు అద్దం పట్టే కట్టడాల మీదుగా ప్రయాణం సాగుతుంది. ప్రపంచంలోనే మొదటిదైన తక్షశిల విశ్వ విద్యాలయం, ప్రాచీనుల జీవన శైలికి సంబంధించిన నిర్మాణాలు ఆకట్టుకుంటాయి.
* ఆలయంలో పదకొండు అడుగుల ఎత్తున స్వామి నారాయణ్ విగ్రహం చుట్టూ వేర్వేరు దేవతల రూపాలు కొలువై ఉంటాయి. గొప్ప ఆధ్యాత్మిక వేత్తగా పేరొందిన స్వామి నారాయణ్ శిష్యులే దీన్ని రూపొందించారు.
* స్వామి జీవితంలోని ముఖ్య ఘట్టాలను నిలువెత్తు విగ్రహాలతో ప్రదర్శిస్తారు. వీటిలో ఏర్పాటు చేసిన రోబోట్ల సాయంతో ఇవి కదులుతూ ఆకట్టుకుంటాయి.
* ఇక్కడ ఢిల్లీలోనే అతి పెద్ద తెరగల థియేటర్ ఉంది. ఏకంగా ఆరు అంతస్తుల భవనమంత ఎత్తుండే ఈ తెరపై స్వామి నారాయణ్‌పై తీసిన చిత్రాలను ప్రదర్శిస్తారు.
* ఇక్కడి సరోవరంలో మానస సరోవరం సహా 151 పుణ్య నదుల జలాల్ని తెచ్చి కలిపారు. 108 గోముఖ శిల్పాల నోటి గుండా పవిత్ర జలాలు పడేలా అమర్చారు.
* ఆ ఆలయాన్ని ఏటా 40 లక్షల మంది పర్యాటకులు సందర్శిస్తారు.

పతులెవరు?

కింది పురాణ స్త్రీల భర్తల పేర్లు చెప్పగలరా?

1. సీత ☐☐ డు
2. మండోదరి ☐☐☐ డు
3. శశిరేఖ ☐☐☐☐ డు
4. రతీదేవి ☐☐☐ డు
5. రుక్మిణి ☐☐ డు
6. శకుంతల ☐☐☐ డు
7. దేవకి ☐☐☐☐ డు
8. సుభద్ర ☐☐☐ డు
9. పార్వతి ☐☐ డు
10. అహల్య ☐☐☐ డు
11. ఊర్మిళ ☐☐☐ డు

రాగం కనకభాస్కర్రావు, అంగర

పూపింగ్ కొంగపిల్లలు నిల్చునే నిద్రిస్తాయి

ఆలోచనల పరిణామమే మనిషి. ఎలా ఆలోచిస్తే అలా తయారువుతాడు

- గాంధీజీ

పొడుపు కథలు

1. చిన్నబావికి వెండిమెట్లు?
2. కాటుకరంగు, కమలము హంగు, విప్పిన పొంగు, విడిచిన కుంగు?

దారేదీ?



నేను చేసిన మంచిపని

గడుగ్గాయిల్ని గాడిలో పెట్టా!

మా ఇంటి చుట్టు పక్కల చాలా మంది పిల్లలుంటారు. వారు బడి నుంచి రాగానే ఆటపాటల్లోనే మునిగితేలుతూ అల్లరి చేస్తుంటారు. ఒక రోజు మా ఇంట్లో పిండివంటలు చేస్తే నేను వాళ్లందరికీ పెట్టాను. అలా ఆ పిల్లలు నాకు స్నేహితులయ్యారు. తర్వాత రోజు నుంచి వాళ్లను పుస్తకాలు తీసుకొని మా ఇంటికి రమ్మన్నాను. వాళ్లకు ట్యూషన్ చెప్పడం మొదలెట్టా. ఇప్పుడు పదిమంది వరకు పిల్లలు నా దగ్గరకు వస్తూ బుద్ధిగా చదువుకుంటున్నారు. ఉచితంగా వాళ్లకు ట్యూషన్ చెబుతుండడంతో ఆ పిల్లల తల్లిదండ్రులు నన్నెంతో మెచ్చుకుంటున్నారు.

- తాళ్లపల్లి ప్రవల్లిక, పదో తరగతి, చొప్పదండి

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

దేశంలో...

గుజరాత్ రాష్ట్ర తీర రేఖ అతి పొడవైనది. దీని పొడవు 1290 కి.మి

తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే Palindromes ఇవిగో.

* MADAM IN EDEN, IM ADAM.
* MAIL LIAM.
* MALAYALAM.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mythical = పౌరాణిక,
- తామ్రము = రాగి

చిలిపి ప్రశ్న

ఆఫ్రికా కోతి కొబ్బరి చిప్ప ఎలా తింటుంది?

- పి.వి. సత్యనారాయణ, దేవులపల్లి

కవలలేవీ?



నవ్వుల జల్లులు!

చింటు: మీ అన్నయ్య ఎక్కడున్నాడు?
సీమ: ఆసుపత్రిలో
చింటు: ఎందుకు?
సీమ: పోటీలో గెలిచాడు
చింటు: ఏం పోటీ?
సీమ: కిటికీలోంచి దూకే పోటీ...!

ఇంటర్వ్యూ జరుగుతోంది
బాస్: పదేళ్ల తర్వాత ఈ సమయానికి నువ్వు ఎక్కడుంటావ్?
వెంగళప్ప: ఆఫీస్‌లో నా కుర్చీలో...!

- ఎ. వికాస్, బోధన్

కనుక్కోండి చూద్దాం?

ఒక వ్యక్తి నల్లబట్టలేసుకుని, నల్లటోపీ, నల్ల షూ ధరించి వీధిలో నడుస్తున్నాడు. ఒక్క స్ట్రీట్ లైట్ కూడా వెలిగిలేదు. ఆ వ్యక్తి ఎదురుగా ఒక కారు వేగంగా దూసుకొస్తోంది. కారు హెడ్ లైట్లు కూడా వేసి లేవు. అయినా సరే నడుస్తున్న వ్యక్తిని ఢీకొట్టకుండా కారును అతనికి అంగుళం ముందు ఆపాడు. ఇదెలా సాధ్యం?

[illegible]

ఆ మూడో పిన్ను దేనికి?

ప్రశ్న: టీవీలు, ఇస్త్రీపెట్టెలు, కూలర్ల లాంటి విద్యుత్ పరికరాల ప్లగ్గులో మూడో పిన్ను ఎందుకు ఉంటుంది?

-ఎమ్. కళ్యాణి, దురాజ్‌పల్లి

జవాబు: మన ఇళ్లలోకి సరఫరా అయ్యే విద్యుత్ పొరపాటున మన శరీరానికి తగిలితే ప్రమాదం. సాధారణంగా ఇళ్లలో వాడే విద్యుత్ పరికరాలకు ఫేజ్, న్యూట్రల్ అనే రెండు వైర్లే ఉంటాయి. ఇలాంటి తీగల చివర ఉండే ప్లగ్‌కు రెండు పిన్నులే ఉంటాయి. అయితే ప్లగ్ సాకెట్ ద్వారా వచ్చే విద్యుత్ వివిధ రకాలుగా మార్పు చెందే పరికరాలు, ఎక్కువ సార్లు మనం చేతులతో ముట్టుకుంటూ వాడాల్సిన పరికరాలకు ఉండే ప్లగ్‌ల్లో ఎర్త్ అనే మరో పిన్ కూడా ఉంటుంది. ఆ పరికరానికి అందే విద్యుత్ పొరపాటున లీకై ప్రమాదకరంగా మారే పరిస్థితి ఉన్నప్పుడు ఆ విద్యుత్‌ను ఎప్పటికప్పుడు భూమిలోకి పంపేస్తుంది. ప్లగ్ పెట్టేప్పుడు మొదట తానే కనెక్ట్ అయ్యేందుకు, ప్లగ్ తీసేప్పుడు చివరగా తానే డిస్కనెక్ట్ అయ్యేందుకు వీలుగా ఈ పిన్ను మిగతా రెండింటి కంటే పొడవుగా ఉంటుంది. వీటికుండే లావు పాటి వైర్లలో విద్యుత్ ప్రవాహం కూడా అధికంగా ఉంటుంది కాబట్టి దీనిని లావుగా కూడా తయారు చేస్తారు. మొత్తం మీద దీని ఉపయోగం విద్యుత్ ప్రమాదాలను నివారించడమే.



-ప్రొ॥ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; రాష్ట్రకమిటీ, జనవిజ్ఞాన వేదిక

ప్రపంచంలో...

అత్యధిక వైశాల్యం గల దేశం రష్యా. దీని విస్తీర్ణం 1,70,75,200 చ.కి.మీ

ఫన్‌డే! ఓపెన్!!

నింద, ప్రతినింద, ద్వేషం, కోపం వంటివి పతనానికి కారణాలు.

- షిర్డీ సాయిబాబా



చెఫ్ తలపై పెట్టుకునే టోపీని Toque అంటారు.

నాడు కోట్లు కురిపించారు... రెండు ఆస్కార్‌లు సాధించారు...
నేడు త్రీడీ తళుకులద్దుకున్నారు... మళ్లీ మన ముందుకు వస్తున్నారు...
ఇంతకీ ఎవరు వారు? మృగరాజు గారు!

సింహరాజు త్రీడీ గర్జన!



'లయన్ కింగ్ సినిమా విడుదల కాబోతోంది' అని అమ్మానాన్నలతో అనండి... 'ఓస్ మా చిన్నప్పుడే చూశాం. మళ్లీ రావడమేంటి? ' అంటారు. అప్పుడు చెప్పండి... 'అప్పటి సినిమానే ఇప్పుడు కొత్తగా త్రీడీలో' అని. 'అవునా? అయితే పద' అంటారేమో కూడా!

ఎప్పుడో పదిహేడేళ్ల నాటి మాట. వాల్ట్‌డిస్నీ వారి 'లయన్ కింగ్' యానిమేషన్ సినిమా విడుదలైంది. ఇప్పుడు పెద్దలైన అప్పటి పిల్లల్నందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. అందుకనే ప్రపంచవ్యాప్తంగా 783 మిలియన్ డాలర్లను కురిపించింది. రెండు ఆస్కార్ అవార్డులు, గోల్డెన్ గ్లోబ్ బహుమతిని పొందింది.

మరి ఇప్పుడు? ఆ సినిమానే త్రీడీలోకి మార్చారు. అంటే ఈసారి కళ్లజోళ్లు పెట్టుకుని చూడాలన్నమాట. అంతేకాదు ఈసారి ఇది తొలిసారిగా మన దేశంలో కూడా విడుదల అవుతుండడం ఒక విశేషం.

కథ గుర్తుందిగా? అనగనగా పేద్ద అడవి సామ్రాజ్యం. సింహ రాజుగారు దాన్ని పాలిస్తుంటాడు. పేరు ముఫాసా. రాణిగారు సరబి. వాళ్లకో కొడుకుపుడతాడు. సింబా అని పేరు పెట్టి అల్లారుముద్దుగా పెంచుతుంటారు. 'భావి రాజువు నువ్వే' అని సింహరాజు ఒకరోజు తన కొడుకు సింబాను వెంటబెట్టుకుని తమ సరిహద్దులను చూపిస్తుంటాడు. సినిమా అన్నాక విలనుండాలిగా? వాడే స్కార్. వీడు ఎవరో కాదు సింహరాజు తమ్ముడే. అంటే యువరాజావారి బాబాయేనన్నమాట. ఇతడు అన్న కుటుంబాన్ని అంతమొందించి రాజైపోవాలని పన్నాగం పన్నుతాడు. అందుకోసం శత్రువులైన హైనా రాజ్యంతో చేయిగలుపుతాడు. హైనాల గుంపులో చిక్కేలా చేసి సింహరాజు ముఫాసను చంపిస్తాడు. అన్న మరణానికి యువరాజు సింబానే కారణమని తప్పుడు ప్రచారం చేసి యువరాజును రాజ్యం నుంచి తరిమేసి రాజైపోతాడు. పాపం! మన హీరో సింబాగారు గాయాలపాలై ఎక్కడో లోయలో పడిపోతాడు. ఆ సింబాను టిమోన్, పుంబాలు కాపాడతారు. వీళ్లెవరో తెలుసా? ఓ ముంగీస, అడవి పంది. కాపాడ్డమేకాదు సింబాకు అన్ని విద్యలూ నేర్పిస్తారు. కథలో హీరోయిన్ ఉండాలిగా? ఆమే సివంగి నలా. మధ్యలో యుగళగీతాలు కూడా ఉన్నాయి. ఇక మిగిలింది క్లైమాక్స్. సింబా మళ్లీ తన రాజ్యానికెళ్లి దుర్మార్గుడైన బాబాయ్‌ను ఓడించి, అన్నను చంపించింది తానేనని ప్రకటించేలా చేస్తాడు.

ఇంకేముంది? కథ కంచికి... కళ్లజోళ్లు ఇచ్చేసి మనం ఇంటికి!

తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే Palindromes ఇవిగో.

* MA HAS A HAM.
* MA IS A MADAM, AS I AM.
* MAD AS ADAM.

నవ్వుల జల్లులు!

రామ్: సైకిల్ తొక్కే పోటీల్లో నువ్వే ఫస్టు వస్తానని చెప్పావు, ఓడిపోయావేంటీ?

మహేష్: నేను వేగంగానే తొక్కానురా, కాకపోతే స్టాండ్ తీయడం మరిచిపోయా.

- పన్నా సౌమ్య, ఆర్మూర్

రెండు భాషల తమాషా!

ఇటు ఆధారాలతో G తో అంతమయ్యే ఆంగ్ల పదాలు. అటు ఆధారాలతో G ఉచ్చారణతో మొదలయ్యే తెలుగు పదాలు రాయగలరా?

1. కాలు			G		ఒక జంతువు
2. సంచి			G		ఒక మొక్క
3. ఒక పండు			G		వేతనం
4. పంది			G		అరుగుదల
5. గుడ్డు			G		బంక
6. పెద్ద			G		ప్రాణి
7. కుక్క			G		ఒక స్వీటు
8. తవ్వు			G		కోరిక

- గుడిపూడి రాధికారాణి, మచిలీపట్నం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Narration = కథనం
- వాస్తవం = నిజం

కాసేపు తోటపని!

నేను చేసిన మంచిపని!

మా క్లాస్ లీడర్‌ను నేనే. ఒక రోజు మా ప్రధానోపాధ్యాయులు నన్ను పిలిచి రోజూ తరగతులు అయ్యాక కాసేపు తోట్లోని చెట్లకు నీళ్లు పోయమని చెప్పారు. మా స్నేహితులందరికి కూడా ఈ విషయం చెప్పాను. ఇప్పుడు రోజూ మేమంతా చెట్లకు నీళ్లు పోస్తూ వాటిని సంరక్షిస్తున్నాము. మొన్న కొన్ని మొక్కల్ని కూడా నాటాము. అలా తోట పనిచేస్తుంటే మంచి వ్యాయామం కూడా అవుతోంది. ఉల్లాసంగా అనిపిస్తోంది.

- జె. కిరణ్‌కుమార్, 9వ తరగతి, ఎ.పి.ఆర్.స్కూల్, గ్యారంపల్లి

పద చిత్రం!

పక్కనున్న బొమ్మలు, గడుల్లోని అక్షరాల ఆధారంగా పట్టికను పూరించగలరా?

ఖ				
	✸	✸	ద	✸
			✸	
✸	✸	✸	✸	
అ				డు

నా ఆటోగ్రాఫ్

దారేదీ?

చిలిపి ప్రశ్న

పడుకోలేని చాప?

-బి. రాగదీపిక, పార్వతీపురం

ఆ సూక్ష్మజీవుల్లో తేడాలేంటి?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: బ్యాక్టీరియా, వైరస్‌ల మధ్య తేడా ఏమిటి?

-ఎన్. కిరణ్‌కుమార్, ఇంటర్, గుడివాడ

జవాబు: బ్యాక్టీరియా, వైరస్‌ల మధ్య ప్రధానమైన ఒక తేడా వాటి పరిమాణం. బ్యాక్టీరియా వ్యాసం ఒక మైక్రోమీటర్ (మిల్లీమీటర్‌లో వెయ్యో వంతు) ఉంటే, వాటి పొడవు 1 నుంచి 3 మైక్రోమీటర్లు ఉంటుంది. అదే ఒక వైరస్ పొడవు 0.02 నుంచి 0.3 మైక్రోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇక బ్యాక్టీరియా స్వతంత్రంగా సంతానోత్పత్తి చేయగల సూక్ష్మజీవి. వైరస్ వాటి పునరుత్పత్తికి జీవమున్న వేరే కణాలపై ఆధారపడతాయి. వైరస్‌లలో ఒక రకమైన న్యూక్లియక్ యాసిడ్ మాత్రమే ఉండి, వాటి ప్రాజనిక రూపం (genotype) అయిన వాటి సంతతి డీఎన్ఏ లేదా ఆర్ఎన్ఏ మాత్రమే కలిగి ఉంటుంది. బ్యాక్టీరియా డీఎన్ఏలో జన్యు సంబంధిత సమాచారం పూర్తిగా ఉండడమే కాక, ఇతర జీవ ప్రక్రియలను కొనసాగించడానికి కావలసిన అన్ని రకాల ఆర్ఎన్ఏను కలిగి ఉంటుంది. బ్యాక్టీరియాను ఎదుర్కోవడం సులభం. ఎందుకంటే వాటి జీవప్రక్రియ (metabolism)ను యాంటీబయోటిక్స్ మందులతో అంతమొందించ చంపవచ్చు. వైరస్‌ల ఉత్పత్తి వేరే కణాల జీవ ప్రక్రియపై ఆధారపడి ఉండడంతో, వాటిపై యాంటీబయోటిక్స్ పనిచేయవు. ప్రస్తుత కాలంలో వైరస్‌లను అంతమొందించడానికి ఏవో కొన్ని మందులను మాత్రమే కనిపెట్టగలిగారు.

-ప్రొ॥ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: రెండు భాషల తమాషా: 1. Leg , జంతువు 2. Bag, జీతం 3. Fig, జీతం 4. Pig, జీర్ణం 5. Egg, జంతువు 6. Big, జంతువు 7. Dog, జంతువు 8. Dig, జీతం పదసంపద: ఈక్వి, గుర్రం, ఈక్వి, ఖుర్రి, క్వెస్టు, ఖుర్రం, ఖుర్రం, ఖుర్రం చిలిపి ప్రశ్న: బెరుకు

అయ్యారే నత్తా! చూపించు సత్తా!!

అదో పరుగుపందెం... పోటీదారులంతా సిద్ధంగా ఉన్నారు... ఒక్కసారిగా పరుగులు పెట్టారు... చివరికి ఒకరు గెలిచారు... విజేత ఎవరో తెలుసా? ఓ నత్త!

మనుషుల పరుగు పందెం తెలుసు... గుర్రాల రేసులు తెలుసు... మరి నత్తల పరుగు పందెం గురించి విన్నారా? నత్తలేంటీ, పరుగులు పెట్టడం ఏంటీ అనుకోవద్దు. కదలడానికే కష్టపడే నత్తలకి కూడా ఏటా పందేలు పెట్టే సందడొకటి ఉంది. ఎక్కడో తెలుసా? ఇంగ్లాండుకి పక్కనే ఉండే నార్‌ఫోక్ దేశంలో. విజేతకి 'అత్యంత వేగంగా పరిగెట్టే నత్త' బిరుదు దక్కుతుంది. ఇంతకీ ఇవి ఎంత దూరం పరిగెడతాయో తెలుసా? 13 అంగుళాలు! వాటి వేగానికి ఆ దూరమే భారం కదా!

ఈ పోటీకి చాలా దేశాల్లో అభిమానులు ఉన్నారు. వాళ్లంతా తమ పెంపుడు నత్తల్ని తీసుకుని మరీ ఇక్కడకి వస్తారు. ఈసారి రెండు వందల వరకు నత్తలు పోటీ పడ్డాయి. గుండ్రంగా ఉండే ఓ టేబుల్ పైన పోటీ జరుగుతుంది. దానిపై ఒక చిన్న వృత్తాన్ని, దాని చుట్టూ మరో పెద్ద వృత్తాన్ని గీస్తారు. పోటీ పడే నత్తల వీపులపై అంకెలు వేసి వదులుతారు. నిర్వాహకులు 'రెడీ, స్టడీ, స్లో' అనగానే ఇవి ఆపసోపాలతో పాకడం మొదలుపెడతాయి. చిన్న వృత్తం నుంచి పెద్ద వృత్తం పరిధిని ఏది ముందు చేరుకుంటుందో అదే గెలిచినట్టు. ఇవి పరిగెట్టే ట్రాక్ దూరం 13 అంగుళాలు ఉంటుంది. ఈసారి నార్‌ఫోక్‌కే చెందిన నత్త జూమర్ విజేతగా నిలిచింది. ఇది 3 నిముషాల 23 సెకన్లలో గమ్యస్థానాన్ని చేరి అందరి చేత చప్పట్లు కొట్టించుకుంది. జూమర్ యజమాని ఆరేళ్ల పిల్లాడు లూకస్. ఈ అబ్బాయి ఆనందానికి అంతేలేదు. ఈ సందర్భంగా జూమర్‌కి స్వేచ్ఛని ప్రసాదించాడు. దానిని అడవిలో తన స్నేహితుల దగ్గరే వదిలేసి వస్తాడంట. రేసు నిర్వాహకులేమో ఓ వెండి గిన్నెలో నత్తలకి ఇష్టమైన క్యాబేజీని పెట్టి బహుమతిగా ఇచ్చారు. ఒకే దెబ్బకి రెండు బహుమతులన్నమాట జూమర్‌కి.

అసలీ ఆలోచన వచ్చిందెవరికి? ఫ్రాన్స్‌కు చెందిన టామ్‌ఎల్‌ఫ్ అనే తాతయ్యకి. రాన్రానూ పెద్ద సందడై, ఆపై అంతర్జాతీయ పండగైపోయింది. 1960 నుంచి 'ప్రపంచ నత్తల పోటీ' జరుగుతోంది. ఇంతవరకు ఆర్చీ అనే నత్తగారు 1995లో అతి తక్కువ కాలంలో గెలిచారు. ఈ రికార్డు ఇంకా బద్దలవలేదు!

ఇవాయ్! ఒబుజ్జీ!!



పుస్తకానికి మించిన ఉత్తమ స్నేహితుడు లేడు.

- ఎమర్సన్

పాపం పసివాడు

నేను రోజూ మధ్యాహ్నం స్కూలు నుంచి ఇంటికి భోజనానికి వస్తుంటాను. నేనొచ్చే దారిలో ఒక ఇల్లు ఉంది. ఆ ఇంట్లో ఉండే రెండేళ్ల పిల్లవాడిని ఓ ముసలమ్మ ఆడిస్తూ ఉంటుంది. ఓ రోజు ఎప్పటిలాగే మధ్యాహ్నం ఇంటికి వస్తున్నా. బాగా ఎండగా ఉండడంతో దారిలో ఎవరూ లేదు. ఆ ముసలమ్మ ఇంటి ముందు పెద్ద కాలువ ఉంది. ఆమె అక్కడ ఏడుస్తూ కనిపించింది. 'ఏమైందా' అని దగ్గరికి వెళ్లి చూస్తే బాబు అందులో పడిపోయాడు. నీళ్లు చాలా తక్కువగా ఉండడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వెంటనే నేను దిగి బాబుని పైకి అందించాను. ఇంట్లో, స్కూల్లో వాళ్లు అందరూ నన్ను మెచ్చుకున్నారు.

ఒకసారి ఏమయిందంటే..

- చెర్కం పూజశ్రీ, 6వ తరగతి, శేరిపల్లి, మెదక్‌జిల్లా

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

ఈ హీరోయిన్ ఎవరు?

తర'రం'పం!

ఆధారాలతో 'రం'తో ముగిసే పదాలు రాయండి.

1. చేయి ☐ రం
2. మొసలి ☐☐ రం
3. తల ☐ రం
4. బరువు ☐ రం
5. ప్రేమ ☐☐☐ రం
6. పట్టణం ☐☐ రం
7. గాలి ☐☐ రం
8. పసిడి ☐☐ రం
9. బాధ ☐☐ రం

- ఆర్. మోహన్‌రావు, పాలకొల్లు

ఎగుడు దిగుడు మెట్లు

తెలుగు ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాలు రాయండి.

1. ఉండు B ☐
2. గబ్బిలం B ☐☐
3. కాల్చు B ☐☐☐
4. గుర్తు B ☐☐☐☐
5. పీపా B ☐☐☐☐☐
6. తప్పు B ☐☐☐☐☐☐
7. బుట్ట B ☐☐☐☐☐
8. కడుపు B ☐☐☐☐
9. వెనుక B ☐☐☐
10. సంచి B ☐☐
11. దగ్గర B ☐

-ఎ. శ్రీనివాసరావు, లింగాపురం

కాసేపు కాలక్షేపం!!



నా ఆటోగ్రాఫ్

రాజీవ్‌గాంధీ

చిలిపి ప్రశ్న

అందరికీ నచ్చే నస?

- ఎమ్. కొండల్రావ్‌గౌడ్, రామవరం

ఎవరు నేను?

నేనొక ఎనిమిది అక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో చివరి నాలుగు అక్షరాలకు ఎలుకలు అని, 1,6,7 అక్షరాలకు పిల్లి అని, 4,6,8 అక్షరాలకు వాయువు అని, 2,3 అక్షరాలకు మీద అని అర్థం. ఇంతకీ నేనెవరు?

- జి. రమ్య, హైదరాబాద్

గబగబా అనండి

* Upper roller, lower roller.
* Can you can a canned can into an uncanned can like a canner can can a canned can into an uncanned can?

అక్షరాల బొమ్మ!



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Nave = మధ్యభాగం
- జనపతి = రాజు

తైవాన్‌లో ఓ కంపెనీ గోధుమపిండితో పళ్లాలు తయారుచేస్తుంది. భోజనం అయ్యాక కంచాన్ని కూడా తినేయొచ్చు.

జవాబులు

ఎగుడు దిగుడు మెట్లు: 1. Be 2. Bat 3. Bake 4. Badge 5. Barrel 6. Blunder 7. Basket 8. Belly 9. Back 10. Bag 11. Bye

తప్పులు లేకుండా రాయండి: 1. కుడి 2. కుటుంబం 3. తరం 4. ఘర్షణ 5. కుటుంబం 6. తరం 7. కుడి 8. బంగారం 9. తరాలు

పదసంపద: Congrats

ఆ గొడ్రాలికి ఏ తల్లిసాటి? కథ

మునెమ్మ కడుపున ఒక్క కాయైనా కాయలేదు. లోకం ఆమెను గొడ్రాలన్నది. అనుకోకుండా భర్త కూడా పోయాడు. ఏడ్చిఏడ్చి చూపు పోగొట్టుకుంది. ఏకాకిగా బతకలేక చెల్లెలి కొడుకును ఇంటికి తెచ్చుకుంది. వాడికి శివ అని పేరు పెట్టి అల్లారుముద్దుగా పెంచింది. వాడి కోసం అప్పూసప్పూ చేసింది.

అతి గారాబం వాణ్ని మూర్ఖుడుగా, ముక్కోపిగా తయారుచేసింది. దేనికోదానికి గొడవ పెడుతూ ఉండేవాడు. చేతిలో ఏదుంటే దాన్ని బద్దలు కొట్టేవాడు. ఆమెను నానా తిట్లూ తిట్టేవాడు.

ఊళ్లో వాడి చదువు పూర్తయింది. చిన్న ఉద్యోగం కూడా వచ్చింది. దాంతో వాడికి పొగరు కూడా పెరిగింది. ఓసారి ఎందుకో మునెమ్మ మీద పిచ్చి కోపం వచ్చి కొట్టబోయాడు. మునెమ్మ గబగబా వీధిలోకి నడిచింది. వాడు వెంబడించి, కిరోసిన్ సీసాను ఆమె వీపుమీద పడేసి, అగ్గిపుల్ల గీచి విసిరాడు. వీధి బిత్తరపోయింది. మునెమ్మను నేలమీద దొర్లించి మంటలు ఆర్పారు జనం. వీపంతా కాలిపోయింది. కొందరు ఆమెను వైద్యుడి వద్దకు చేర్చారు. మరి కొందరు శివాను పోలీసు స్టేషన్‌కు లాక్కుపోయారు.

ఆసుపత్రిలో కోలుకుంటున్న మునెమ్మ దగ్గరకి ఓ పోలీసు వచ్చి, ఏదో కాగితం ఇచ్చి 'ఇందులో వేలిముద్ర వెయ్యమ్మా!' అన్నాడు.

'ఎందుకండీ? ' అంది ఆమె.

'ఈ రాక్షసుడు నిన్ను చంపబోయాడు కదా! నీనుంచి ఫిర్యాదు తీసుకుంటున్నాం'

ఎండుటాకులా వణికి పోయింది మునెమ్మ. 'అయ్యో, వాడేం నేరం చేశాడు బాబూ! చీమకైనా అపకారం చెయ్యని శ్రీరామచంద్రుడు నా బిడ్డ. కళ్లులేని గుడ్డి దాన్ని, ఏం చేస్తున్నానో తెలియకుండా నేనే ఒళ్లు కాల్చుకున్నానో, ఏమో' అంటూ గోల పెట్టింది. ఎవరెంత చెప్పినా ససేమిరా అంది. గత్యంతరం లేక పోలీసులు శివాను వదిలేశారు.

ఇంటికి రాగానే 'పెద్దమ్మా' అంటూ ఆమె కాళ్ల మీద పడ్డాడు శివ. 'నిన్నెంతో కష్టపెట్టినా నన్ను కాపాడావు పెద్దమ్మా' అని ఏడుస్తూ తల గోడకేసి కొట్టుకోసాగాడు వాడు. 'అయ్యో నా తండ్రీ ఊరుకోరా నాయనా' అంటూ మునెమ్మ ఒక్క ఉదుటున ముందుకురికి, తలకొట్టుకోనివ్వకుండా వాడిని గట్టిగా పట్టుకొంది!



- కలువకొలను సదానంద

హాయ్! బుజ్జీ!!

ముచ్చటగా మూడు! క్విజ్

1. భాంగ్రా నాట్యం ఏ రాష్ట్రానికి చెందింది?
2. సూర్యుడిలో ఎక్కువశాతం ఏ మూలకం ఉంటుంది?
3. భారత నావికా దళ ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?

మన ప్రతి అడుగూ లక్ష్య సాధన కోసం వేసే ముందడుగు కావాలి.
– కన్‌ఫ్యూషియస్

ప్రాచీన ఈజిప్షియన్లు రాళ్లను దిండుగా తయారుచేసి వాడుకునే వారు.

కవలలేవీ?



భూగర్భంలో భలే కొత్త జీవి!

చుట్టూ చిమ్మచీకటి... విపరీతమైన వేడి... అక్కడో కొత్త జీవి బయటపడింది! అది కాదు విచిత్రం... అలాంటి ప్రదేశంలో... ఓ జీవిని కనుగొనడం ఇదే తొలిసారి!

భూమి మీద అనేక జీవజాతులు నివసిస్తుంటాయి కదా! మరి భూమి లోపలో? కీటకాలు, పాములు లాంటివి ఉన్నా అవన్నీ కొంత లోతు వరకే. ఇలా భూమిలో రెండు కిలోమీటర్ల లోతుకు వెళితే ఏవీ బత కలేవు. అక్కడి వాతావరణం చాలా వేడిగా ఉంటుంది, ఒక వేళ నీరున్నా ఆక్సిజన్ చాలా తక్కువగా ఉంటుంది. కేవలం సూక్ష్మజీవులైన బాక్టీరియాలు, అమీబాలు, ఫంగస్‌లాంటి ఏకకణ జీవులు మాత్రమే అక్కడి వాతావరణ పరిస్థితులను తట్టుకుని జీవించగలవు. అయితే ఇప్పుడు ఓ కొత్త విషయం బయటపడింది. భూమికి మూడు కిలోమీటర్ల లోతులో చక్కగా బతికేస్తున్న ఒక బహుకణ జీవి బయటపడింది. అనేక కణాలతో ఏర్పడిన ప్రాణిని బహుకణ జీవి అంటారని మీకు తెలుసుగా!

భూమికి అంత లోతులో ఒక జీవంటూ ఉందని బయటపడడం ఇదే తొలిసారి కావడంతో ప్రపంచమంతా ఇదొక పెద్ద వార్తయి కూర్చుంది. ఇంతకీ ఇది ఉన్నట్టు ఎలా బయటపడింది? దక్షిణాఫ్రికాలోని బంగారు గనుల్లో తొలిసారిగా దీన్ని గుర్తించారు. మొదట శాస్త్రవేత్తలు నమ్మలేదు. కానీ నిర్ధారణ చేసుకోవాలి. కానీ ఎలా? అందుకోసం భూమి లోపల చాలా లోతుకు బోర్లు తవ్వి అక్కడున్న నీటిని, మట్టిని పరిశీలించారు. చివరికి ఈ జీవులు అంత లోతులో నివసిస్తున్నాయని నిరూపణ అయింది. ఇంతకీ ఏంటీ జీవి? ఎంత ఉంటుంది? ఇది కేవలం అర మిల్లీమీటరు మాత్రమే ఉంటుంది. అంత చిన్నది. కానీ ఇది సూక్ష్మజీవుల కంటే లక్షలాది రెట్లు ఎక్కువ. అందుకే భూగర్భంలో ఇది అక్కడ ఉండే సూక్ష్మజీవుల్ని తాపీగా భోంచేస్తూ కాలక్షేపం చేసేస్తోంది.

వాక్యమేంటీ?

ఆధారాలతో తెలుగు పదాలు రాసి, రంగు గళ్ల లోని అక్షరాలు చదివితే ఒకవాక్యం వస్తుంది.

1. కంఠం
2. విష్ణువు
3. సైన్యము
4. హారము
5. నాన్నతండ్రి
6. ఒక పువ్వు
7. పవనము
8. వర్ణము
9. శరీరం
10. ఓ రుచి

పి. సూర్యప్రకాశ్, ఆరెంద

సైకిల్ దిగి కాపాడా!

ఓ రోజు పాఠశాల అయ్యాక నేను సైకిల్‌పై ఇంటికొస్తున్నాను. తోవలో ఒకాయన స్కూటర్‌మీద వెళుతూ అదుపు తప్పి కిందపడిపోయాడు. నేను వెంటనే సైకిల్ ఆపి అతని దగ్గరికెళ్లా. అతని తలకు దెబ్బతగిలి బాగా రక్తం కారిపోతోంది. అప్పుడు నా బ్యాగ్‌లోని వాటర్‌బాటిల్ తీసి ఇస్తే నీళ్లు తాగాడు. తర్వాత ఆయన జేబులో నుంచి సెల్ తీసి 108కి కాల్ చేశా. తర్వాత వాళ్ల బంధువులకు కూడా ఫోన్ చేసి చెబితే వాళ్లొచ్చి అంబులెన్సులో ఆసుపత్రికి తీసుకెళ్లారు.

- బి. ప్రసాద్, 8వ తరగతి, వెంకటాపూర్

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

ఈ హీరో ఎవరు?

దారి కనుక్కోండి



బొమ్మల్లో సామెతలు!

బొమ్మలతో ముడిపడి ఉన్న సామెతలు కనుక్కోగలరా?

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Narcotic = నిద్రమందు
- జంబుకం = నక్క

పదాల మెట్లు!

తెలుగు ఆధారాలతో ఇంగ్లీషు పదాలను రాయండి.

1. జాడీ J
2. చెరసాల J
3. నగ J
4. కనికట్టు J
5. గురుడు J
6. కూడలి J
7. తీర్పు J
8. విలేకరి J

-జి. భార్గవి, సికింద్రాబాద్

వానలో ఎగరేయకూడదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: వర్షాలు పడుతున్న సమయంలో గాలిపటాలను ఎగరేయకూడదంటారు. ఎందుకు?

-ఎస్. నరేష్, కనిగిరి (ప్రకాశం)

జవాబు: వర్షాకాలంలో మేఘాల కదలికల వల్ల వాటి అణువుల మధ్య ఘర్షణ ఏర్పడుతుంది. ఫలితంగా కొన్ని అణువులు ఎలక్ట్రాన్లను కోల్పోతే, మరి కొన్ని వాటిని గ్రహిస్తాయి. ఎలక్ట్రాన్లను ఎక్కువగా కోల్పోయిన మేఘాల్లో రుణ విద్యుత్ పోగుపడితే, గ్రహించిన వాటిలో ధన విద్యుత్ పోగుపడుతుంది. ఇలాంటి మేఘాలు దగ్గరగా వచ్చినప్పుడు వాటి మధ్య ఎలక్ట్రాన్ల ప్రవాహం జరుగుతుందని, అదే మెరుపు (lightning)గా కనిపిస్తుందని, ఆ సందర్భంలో కలిగే శబ్దాన్నే ఉరుము (Thunder) అంటారనీ పాఠాల్లో చదువుకుని ఉంటారు. ఒకోసారి మేఘాల్లోంచి విద్యుదావేశం నేలవైపు కూడా ప్రసరిస్తుంది. పొడవాటి స్తంభాలు, చెట్లు, భవనాలు, ఆరుబయట తిరిగే మనుషులు, పశువుల ద్వారా కూడా విద్యుత్ ప్రవాహం జరిగే పరిస్థితులు ఉంటాయి.

ఆ విద్యుత్ ప్రవాహం అతి పెద్ద స్థాయిలో ఉండడం వల్ల విపరీతమైన ఉష్ణం ఉద్భవించి ప్రమాదాలకు కారణమవుతుంది. దీన్నే మనం పిడుగుపాటు (thunderbolt) అంటాము. ఇలాంటి వాతావరణ పరిస్థితుల్లో గాలిపటాలను ఎగరవేయడం వల్ల మేఘాల్లోని విద్యుత్ కిందికి ప్రవహించే ప్రమాదం ఉంటుంది. నిజానికి గాలిపటంలో వాడే కాగితం, దారం అధమ విద్యుత్ వాహకాలే అయినా, అవి వాతావరణంలోని తేమకి తడిసినప్పుడు వాటి ద్వారా విద్యుత్ ప్రవహించే అవకాశం ఉంది. అందువల్లనే వర్షం పడుతున్నప్పుడు గాలిపటాలు ఎగరవేయకూడదని చెబుతారు.

-ప్రొ॥ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; రాష్ట్రకమిటీ, జనవిజ్ఞానవేదిక

చిట్టి ప్రశ్న

తిన లేని జామ?

- బి. రాగదీపిక, పార్వతీపురం

జవాబులు: పదాలు: 1. Jar 2. Jail 3. Jewel 4. Juggle 5. Jupiter 6. Junction 7. Judgement 8. Journalist **వాక్యమేంటి?:** పరిశోధకులు బంగారం కోసం బోర్లు వేస్తే ఈ జీవులు కనిపించాయి. **దారి కనుక్కోండి:** 1. మనం 2. మేడ 3. కన్ను 4. మంచి 5. తాత 6. జాజి 7. గాలి 8. రంగు 9. శరీరం 10. చేదు **ఈ హీరో ఎవరు:** రవితేజ **బొమ్మల్లో సామెతలు:** 1. శంఖంలోకొస్తేనే తీర్థం అయినట్లు 2. కంచుమోగినట్లు బయట చూడాలా 3. జంట్లో పెళ్లి, పిల్లలకు పెళ్లి **పదసంపద:** 1. పంజాబ్ 2. హైడ్రోజన్ 3. ఉత్తర్‌ప్రదేశ్: లక్నో **జవాబులు:** b,d

హాయ్! బుజ్జీ!!

ప్రపంచంలో...

అత్యంత పొడవైన రైలు సొరంగం స్విట్జర్లాండ్‌లో ఉన్న గోథ్‌హార్డ్. దీని పొడవు 57 కి.మీ.

జీవించడమూ ఇతరులను జీవించనివ్వడం, ఇంతకంటే ఉత్తమమైన సామాజిక న్యాయం లేదు.
– సర్ కోజిర్

ఓ సగటు మనిషి శరీరంలో ఏడు సబ్బుల్ని తయారు చేసేంత కొవ్వు ఉంటుంది.

కకాకికీ...

ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని గళ్లలో రాయండి. వాటిల్లో వాచ్చే అక్షరాలన్నీ క గుణింతంలోనివే అవుతాయి.

1. ఒక పక్షి
2. వేడి
3. అరుపు
4. దశరథుని భార్య
5. చీర
6. శునకం
7. వెన్ను
8. నెమలి

– టి. రవి, ఉద్దవోలు

చిన్న వయసులో పెద్ద పని!

ఓ పరికరాన్ని కనిపెట్టాడు... ఓ చిత్రాన్ని తీశాడు... లక్షల విరాళం ఇచ్చాడు...రికార్డుల పుస్తకాల్లోకి ఎక్కాడు... ఎవరో తెలుసా? ఎనిమిదో తరగతి కుర్రాడు!

శాస్త్రవేత్తలు కనిపెట్టిన పరికరాల గురించి పాఠాల్లో చదువుకునే వయసులో సొంతంగా ఓ పరికరం కనిపెట్టాడో కుర్రాడు. అతడే పూణెకు చెందిన విరాజ్. ఎనిమిదో తరగతి చదువుతున్న ఈ పదమూడేళ్ల కుర్రాడు అందుకనే లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కాడు. తను కనిపెట్టిన పరికరం ద్వారా లక్షలు సేకరించి ఆ సొమ్మును విరాళంగా ఇచ్చేసి ఆశ్చర్యపరిచాడు. అంతేనా? ఇంట్లో ఉండే చిన్న కెమేరాతో ఓ చిత్రాన్ని తీస్తే అది అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి ఎంపికైంది.

ఇంతకీ విరాజ్ కనిపెట్టిన పరికరమేంటో తెలుసా? ఇళ్లపైన ఉండే ట్యాంకు నిండిపోయాక నీరు వృథాగా పోకుండా నివారించేది. దీనికి 'విరాజ్ సెమీ ఆటోమేటిక్ వాటర్ పంప్ కంట్రోలర్' అని పేరు పెట్టాడు. ఇప్పుడీ పరికరం విరాజ్ చుట్టుపక్కల ఇళ్లలో చాలా చోట్ల కనిపిస్తుంది. స్కూల్లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ కోసం దీన్ని తయారుచేశాడు. పనికిరాని వస్తువులతో రూపొందించడం విశేషం. ఆపై వాటిని చుట్టు పక్కల ఇళ్ల వాళ్లకి చూపించాడు. 'ఉచితంగా ట్యాంకుకు అమర్చి చూడండి. నచ్చితే ఎంతో కొంత ఇవ్వండి' అని కోరాడు. ఆ కుర్రాడిలో ఉత్సాహాన్ని, ఆసక్తిని గమనించి దాన్ని తీసుకున్న వాళ్లందరూ దాని పనితీరుకు మెచ్చుకుని డబ్బులు చెల్లించారు. అలా ఎంత మొత్తం పోగయిందో తెలుసా? రెండు లక్షల యాభై వేల రూపాయలు! ఆ సొమ్మును అతడు తన స్కూల్లో భవన నిర్మాణానికి విరాళంగా ఇవ్వడం విశేషం. ఈ పరికరంపై మేధోహక్కుల కోసం దరఖాస్తు చేసుకున్నాడు కూడా.

ఇక ఇంట్లో ఉన్న వీడియో కెమేరాతో అతడెంత మంచి సినిమా తీశాడో తెలుసా? స్నానాలు చేసే నీళ్లని ఎలా ఉపయోగించుకోవచ్చో ప్రత్యక్షంగా చూపిస్తూ దృశ్యాలు తీసి, వాటిని కంప్యూటర్లోకి ఎక్కించి ఎడిట్ చేసి 12 నిమిషాల లఘు చిత్రంగా రూపొందించాడు. అది పుణెలో జరిగిన వసుంధరా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కి ఎంపికైంది.

ఎన్ని పదాలో?

తెలుగు ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని కనుక్కోండి.

1. ఏమిటి	W				T
2. గోధుమ	W				T
3. ఎదురుచూచు	W				T
4. నడుము	W				T
5. కోరు	W				T
6. మణికట్టు	W				T
7. పోయెను	W				T
8. నీచమైన	W				T
9. మొటిమ	W				T

– రాగం కనకభాస్కర్రావు, అంగర

రాజా రాజాధి రాజాధి రాజా!
పూజా... చెయ్యాలి కుర్రకారు పూజ
నిన్నా కాదు, నేడూ కాదు, ఎప్పుడూ నే రాజా!

నా ఆటోగ్రాఫ్



అమ్రిష్ పురి
సినీనటుడు

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పద సంపద మీదే!

- Narrow = ఇరుకైన
- జనకుడు = తండ్రి

గబగబా అనండి

- There are two minutes difference from four to two to two to two, from two to two to two too.
- Does the rapid rabid wrap it?

ఈ నాయిక ఎవరు?

చిలిపి ప్రశ్న

చెట్టుకు కాయని కాయ?

– బి. వనిత, పనసపాడు

పదాల వృత్తం



ఇంగ్లీషు ఆధారాలతో తెలుగు పదాలతో వృత్తాన్ని నింపండి.

1.Building 2. Street
3. Calf 4. Shadow
5. Pot 6.Ladies Finger
7. Wall 8. Thigh 9. Hill
10. Ship 11. Neck
12. Plait

ఎవరు నేను?

నేను నాలుగు అక్షరాల ఆంగ్లపదాన్ని. నాలో 2,4 అక్షరాలు కలిపితే మీద అని, 4,2 అక్షరాలు కలిపితే కాదు అని, 1,2 అక్షరాలు కలిపితే వరకు అని, 1,3,2 అక్షరాలు కలిపితే రెండు అని, 2,3,4 అక్షరాలు కలిపితే సొంతము అని, 4,2,3 అక్షరాలు కలిపితే ఇప్పుడు అని, 3,2,4 అక్షరాలు కలపితే గెలిచెను అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- సీహెచ్. గాయత్రి, భద్రాచలం

త్రీడీ చిత్రం

ఇదొక త్రీడీ మాయాజాలం. దీన్ని చూడాలంటే ఈ చిత్రాన్ని మీ మొహానికి దగ్గరగా పెట్టుకోండి. ఆపై అందులోంచి చూస్తూ నెమ్మదిగా దూరంగా జరపండి. ఓపిగ్గా ప్రయత్నిస్తే అందులో అద్భుతం బయట పడుతుంది.



జవాబులు: పదాల వృత్తం: 1. What 2. Wheat 3. Wait 4. Waist 5. Want 6. Wrist 8. Went 8. Worst 9. Wart

ఈ నాయిక: 1. ఐశ్వర్య 2. ఐశ్వ 3. ఐశ్వ 4. ఐశ్వ 5. ఐశ్వ 6. ఐశ్వ 7. ఐశ్వ 8. ఐశ్వ Town పదాలు: గోత్రి పదం! పదాలు: 1. ఐశ్వ 2. ఐశ్వ 3. ఐశ్వ 4. ఐశ్వ 5. ఐశ్వ 6. ఐశ్వ 7. ఐశ్వ 8. ఐశ్వ 9. ఐశ్వ 10. ఐశ్వ 11. ఐశ్వ 12. ఐశ్వ

జవాబులు: ఈ నాయిక

హోటల్లో దొంగ దొంగా..!

ఒకసారి ఏమయిందంటే..

ఒకసారి మా కుటుంబమంతా కలిసి హైదరాబాదు వెళ్లాము. ఓ హోటల్‌కి వెళ్లి భోజనం చేస్తున్నాము. మా ముందు కూర్చున్న అంకుల్ తినేసి, బిల్లు కట్టి పర్సును ప్యాంటు జేబులో పెట్టుకున్నాడు. అయితే ఆ పర్సును లోపలికి సరిగ్గా పెట్టకపోవడంతో బయటికి కనిపిస్తూ ఉంది. అంకుల్ వెనుకనే వెళ్లిన ఒకతను ఆ పర్సున మెల్లగా తీసి వెళ్లిపోయాడు. ఆ విషయాన్ని అంకుల్ చూసుకోకపోవడంతో నేను పరిగెట్టుకుంటూ వెళ్లి చెప్పాను. వెంటనే అంకుల్ దొంగ దొంగ అని అరుచుకుంటూ పరిగెట్టాడు. కొందరు ఆ దొంగని పట్టుకుని పోలీసులకి అప్పగించారు. అంకుల్ పర్సును తీసుకుని నాకు చాలా థ్యాంక్సు చెప్పారు.

- ఎమ్‌డీ సోహబ్, 7వ తరగతి, కృష్ణవేని హై స్కూల్,నాగార్జునసాగర్.

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజిగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

ఫన్‌యే! ఓ జోక్!!



మనిషికి ఆరోగ్యం కంటే విలువైనది ఏదీ లేదు.

– హిపోక్రటిస్

ఆడ ఫ్లీ కీటకం తన బరువు కన్నా 15 రెట్లు ఎక్కువ బరువున్న రక్తాన్ని ఒకేసారి తాగేయగలదు.

ముచ్చటగా మూడు! క్విజ్

1. బలానికి ప్రమాణం ఏమిటి?
2. స్టెయిన్‌లెస్ స్టీల్‌ను ఏఏ లోహాల మిశ్రమంతో తయారుచేస్తారు?
3. అమెజాన్ నది ఏ ఖండంలో ప్రవహిస్తోంది?

నా ఆటోగ్రాఫ్

విక్రమ్ సారాభాయ్

శాస్త్రవేత్త

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Nativity = వాస్తవ్యత
- జాల = చేపల వల

చిలిపి ప్రశ్న

వేటగాడు చేయని వేట?

- ఎస్. శ్రీపాల్, నంగునూరు

తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే *Palindromes* ఇవిగో.

* MARGE, LETS SEND A SADNESS TELEGRAM.
* MARGOT TRADES USED ART TO GRAM.

బుడతగాళ్ల సాహసాలు భలే!

వేలెడంత బుడతలు... విచిత్రమైన వేషాలు... మన లోకానికి వచ్చారు... ఇంతకీ ఎవరు వాళ్లు? ఓ సినిమాలో పాత్రలు!

ఓ లోకం వాళ్లు మరో లోకంలోకి వచ్చిపడితే మాలోకమే. అలా మన లోకంలోకి వచ్చి పడిన బుడతగాళ్ల కథతో ఓ హాలీవుడ్ సినిమా రూపొందింది. ఆ బుడతగాళ్లు ఎంతుంటారో తెలుసా? మన వేలెడంత! ఇక్కడ వాళ్ల ప్రాణానికి తాటి చెట్టంత ఉండే మన మనుషుల మధ్య వాళ్లు పడిన పాట్లు, చేసిన సాహసాలతో తీసిన సినిమానే 'ద స్మర్ఫ్స్' (The smurfs). యానిమేషన్, లైవ్‌యాక్షన్ కలగలిపి త్రీడీలో తీసిన ఇది త్వరలో మన ముందుకు రాబోతోంది. దీని కోసం దేశదేశాల్లోని పిల్లలు ఎదురుచూస్తున్నారు. ఎందుకో తెలుసా? స్మర్ఫ్స్ అనే కార్టూన్ పాత్రల్ని వాళ్లెన్నో ఏళ్ల నుంచి చూస్తూనే ఉన్నారు మరి. 50 ఏళ్లకు పైగా కామిక్ పుస్తకాలు, టీవీ ప్రసారాలతో ఆకట్టుకున్న ఈ పాత్రలు తొలిసారిగా వెండితెరపై సందడి చేయనున్నాయి.

మన లోకంలోకి వచ్చి పడిన బుడతగాళ్ల రూపమే చాలా చిత్రంగా ఉంటుంది. వేలెడంత ఉండే వీరి శరీరమంతా నీలం రంగులో ఉంటుంది. దానికి సాయం విచిత్రమైన దుస్తులు, పైగా తోక ఒకటి. అసలు వీళ్లందరిదీ వేరే లోకం. వాళ్లనే స్మర్ఫ్స్ అంటారు. ఆ లోకంలో వాళ్ల మానాన వాళ్లు కాలక్షేపం చేస్తుంటే ఓ మాంత్రికుడు వచ్చి పడతాడు. ఆ లోకాన్ని లోబరుచుకుని మహిమలేవో సాధించాలనేది వాడి ప్రయత్నం. వాడు చేసే హడావిడిని తట్టుకోలేక కొందరు బుడతగాళ్లు పారిపోతూ ఓ నిషిద్ధమైన ప్రాంతంలోకి వచ్చి దాక్కుంటారు. ఆ ప్రాంతం నుంచి అనుకోకుండా మన మనుషుల లోకంలోకి వచ్చి పడతారు. చుట్టూ చూస్తే అన్నీ భారీ ఆకారాలే. భయపడి ఓ మూల దాక్కున్న వీరిని ఓ జంట తమ ఇంటికి తీసుకెళుతుంది. తర్వాత వాళ్లేం చేశారు? మాంత్రికుడి వాళ్లని కనుగొన్నాడా? వాడి బెడద తప్పించుకోడానికి వీళ్లు ఏం చేశారు? ఇవన్నీ కలిపితే సినిమా.

ఈ బుడతగాళ్లు కార్టూన్ పాత్రలుగా పుట్టి 53 ఏళ్లయ్యింది. తొలిసారిగా 1958లో బెల్జియానికి చెందిన కార్టూనిస్ట్ పేయో వీరిని గీశాడు. అప్పటి పత్రికల్లో వీరి కామిక్‌లు ప్రచురితమయ్యేవి. తరువాత అమెరికాలో 1981 నుంచి టీవీల్లో ప్రసారమై ఉత్తమ పిల్లల ధారావాహికలుగా అవార్డులను కూడా సాధించాయి. ఉత్తర అమెరికాలో స్మర్ఫ్స్ కోసం పార్కుని కడితే, కెనడాలో 'స్మర్ఫ్స్ విలేజ్' పేరిట ఏకంగా ఊరినే నిర్మించారు. వీళ్ల పేరిట బోలెడన్ని బొమ్మలు, వీడియో గేములు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధమే.

తమాషా వాక్యం!

వాక్యాల్లోని రెండు గడుల్లో ఒకే పదం సరిపోతుంది. మరి కనిపెట్టండి.

1. ఈ [ ][ ] చీర కాసేపు [ ][ ] కో
2. జూలో [ ][ ] [ ][ ] హోర పెడితే తినలేదు.
3. నాగ [ ][ ] నగరంలో మహా [ ][ ] లా బతుకుతున్నాడు.
4. [ ][ ] విండ్‌కు [ ][ ] టి పండు అంటే ఇష్టం.
5. [ ][ ] కూతకు ముందే ప [ ][ ] చేశాను.
6. చీర [ ][ ] కోవాలని ఆ ఇంటి [ ][ ] బాటు.

- పి. సత్యసాయి, మామిడ్కాల

ఎవరు నేను?

నేనొక ఎనిమిది అక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో చివరి నాలుగు అక్షరాలకు ఎలుకలు అని, 1,6,7 అక్షరాలకు పిల్లి అని, 4,6,8 అక్షరాలకు వాయువు అని, 2,3 అక్షరాలకు మీద అని అర్థం. ఇంతకీ నేనెవరు?

- జి. రమ్య, హైదరాబాద్

నవ్వుల జల్లులు!

వెంగళప్ప: నా కుడికాలు బాగా నొప్పెడుతోంది డాక్టర్!

డాక్టర్: పెద్ద వయసు వల్ల!

వెంగళప్ప: నా ఎడమ కాలుదీ అదే వయసు కదా, అది బాగానే ఉందే...!

చివరివన్నీ ఒకటే!

తెలుగు ఆధారాలతో ఇంగ్లీషు పదాలు కనుక్కోండి.

1. కొంతిపంతమైన [ ][ ][ ] GHT
2. ఎనిమిది [ ][ ] GHT
3. రాత్రి [ ][ ] GHT
4. పోట్లాట [ ][ ] GHT
5. హక్కు [ ][ ] GHT
6. తిన్నని [ ][ ][ ][ ] GHT
7. ఎత్తు [ ][ ][ ] GHT
8. బరువు [ ][ ][ ] GHT

- సామ లక్ష్మారెడ్డి, కరీంనగర్

యూనిఫాం కొనుక్కోడానికి ఇచ్చా!

ఒకసారి విహార యాత్రకు నాగార్జున సాగర్ వెళ్లాం. అక్కడ డ్యాం దగ్గర నిల్చుని ఫొటోలు దిగుతుంటే, ఒక తాత పల్లీలు అమ్ముతూ వచ్చాడు. నాకు తినాలనిపించి కొన్నాను. ఆ తాతతో పాటు ఓ చిన్న పిల్లాడు చిరిగిపోయిన స్కూల్ యూనిఫాం వేసుకుని ఉన్నాడు. 'ఈ కుర్రాడెవరు తాతా!' అని అడిగా. 'నా మనవడు బాబూ! వాడి తల్లిదండ్రులు చనిపోయారు, వీడిని చదివించడం చాలా కష్టంగా ఉంది' అన్నాడు. నాకు ఆ అబ్బాయిని చూస్తే చాలా జాలనిపించింది. నాన్ననడిగి ఆ అబ్బాయికి స్కూల్ యూనిఫాం కొనుక్కోవడానికి రూ. 500 ఇచ్చాను. అందుకు ఆ తాత చాలా సంతోషించాడు.

- పి. శ్రవణ్‌కుమార్, 9వ తరగతి, హైదరాబాద్

నేను చేసిన మంచిపని!

తడికి ముడతలేల?

ప్రశ్న: ఎక్కువ సేపు స్నానాల తొట్టెలో ఉంటే చర్మం ముడుతలు పడుతుంది, ఎందుకని?

-సి. శివాని, 10వ తరగతి, నెల్లూరు

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: మన శరీరంపై ఉండే చర్మం, నీరు అంటని 'సెబం' (sebum) అనే నూనె పదార్థంతో కూడిన పలుచని పొరతో కప్పబడి ఉంటుంది. సెబాసియాస్ అనే గ్రంథుల నుంచి స్రవించే ఈ పదార్థం చర్మాన్ని మృదువుగా ఉంచడమే కాకుండా, చర్మంలోని తడి ఆరిపోకుండా, వెలుపలి నీరు శరీరంలోకి చొరబడకుండా కాపాడుతుంది. కానీ ఎక్కువ సేపు ఈత కొట్టినప్పుడు, స్నానాల తొట్టిలో గడిపినప్పుడు ఈ సెబం పొర సామర్థ్యం కొంత మేరకు దెబ్బతింటుంది. ఈ ప్రక్రియ సబ్బు లాంటి పదార్థాల వల్ల మరీ వేగమంతమవుతుంది. దాంతో నీరు చర్మం పైపొరలోకి ప్రవేశిస్తుంది. ఫలితంగా ఆ పొర వ్యాకోచించి ఉబ్బుతుంది. కానీ ఈ పొర నీరు ప్రవేశించలేని లోపలి పొరతో గట్టిగా అనుసంధానమై ఉండడంతో దానిపై ముడుతలు ఏర్పడుతాయి. ముఖ్యంగా అరికాలు, అరచేయిలపై ఉండే చర్మం గట్టిగా ఎక్కువ మందంగా ఉండడం వల్ల ఈ భాగాల్లోకి నీరు సులువుగా ప్రవేశించి ఎక్కువ ముడుతలు ఏర్పడుతాయి. నీటిలో నుంచి బయటకి రాగానే చర్మం పీల్చుకున్న నీరు ఆవిరైపోవడంతో ముడుతలు మాయమవుతాయి.



-ప్రొ॥ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

పదచిత్రం!

బొమ్మలు, గడుల్లోని అక్షరాల ఆధారంగా పట్టికను పూరించగలరా?

	త			✸
✸		✸	✸	
ప			✸	
	✸	ర	✸	
		✸		ము



జవాబులు: చదరపు ఒత్తిడి: 1. Bridge 2. Eight 3. Night 4. Fight 5. Right 6. Straight 7. Height 8. Weight తమాషా ఇంగ్లీష్: 1. మార్జ్ 2. టెల్ 3. సాడ్ 4. టెలిగ్రామ్ 5. టెలిగ్రామ్: Congrats చదవ చక్కెం: చదవడం, చదివేయడం, ఆలోచన, తెలివి, చదువు, చదివి, చదువు, చదువు తమాషా వాక్యం: 1. మార్జిన్ 2. చిరిగి, బాగుకో, 3. చక్కెర తాగేశాడు చదివేసి: తమాషాకి 2. చిరిగి, బాగుకో, క్రిస్మస్‌కు 3. చక్కెర తాగేశాడు

ప్రపంచంలో...

అతిపెద్ద ద్వీపకల్పం అరేబియా. సుమారు 32,50,000 చ.కి.మీ ఉందిది.

షార్కులు నిద్రిస్తున్నప్పుడు కూడా ఈదుతూనే ఉంటాయి.

బంగారం కంటే పరువే విలువైనది

- గాంధీజీ

హాయ్! ఓజీ!!

నవ్వుల జల్లులు!

వెంగళప్ప: మెదడుపై బాగా నొప్పెడు తోంది డాక్టర్

డాక్టర్: మెదడు అంటూ మోకాలును చూపిస్తావేంటయ్యా?

వెంగళప్ప: నా మెదడు ఇక్కడే ఉంటుందని మా నాన్న ఎప్పుడూ అంటాడు డాక్టర్...!

బిచ్చగాడు: 20 రూపాయలు ధర్మం చేయండమ్మా. భోజనం చేస్తా

ఇంటావిడ: ఆ డబ్బుతో సినిమాకి పోదామనా?

బిచ్చగాడు: సినిమా కెళ్లడానికి ఉన్నాయమ్మా. తినడానికే లేవు...!

- పి. ప్రశాంత్, ఔన్నలపాడు

పాటలతో ప్రపంచ స్థాయికి!

ఏడు గంటల్లో 125 పాటలు... ప్రపంచ రికార్డు... చిత్రలేఖనం, వాయిద్యాలలో దిట్ట... ఇన్ని ప్రత్యేకతల కుర్రాడు ఎవరో తెలుసా? ఏడేళ్ల శ్రీకాంత్!

చాలా మంది పిల్లలు పాటలు పాడుతారు. శ్రీకాంత్ కూడా అంతే అయితే ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనే లేదు. కానీ ఈ కుర్రాడు పాటలతో ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఓ ఇల్లు కూడా గెల్చుకున్నాడు. ఇతర దేశాల అవార్డులు పొందాడు. దేశ, అంతర్జాతీయ గుర్తింపు సాధించాడు. మోడల్‌గా, నటుడిగా కూడా ముందున్నాడు.

చెన్నైలో మూడో తరగతి చదువుతున్న శ్రీకాంత్ మొన్నీమధ్యనే ఏడుగంటల్లో 125 పాటలు పాడి రికార్డు సాధించాడు. ఎన్నో అవార్డులు కూడా పొందిన ఇతడు కీబోర్డు వాయించగలడు. చక్కగా బొమ్మలు వేయగలడు. అంతేకాదు ఏకకాలంలో ఓ చేత కీబోర్డు వాయిస్తూ, బొమ్మగీస్తూ, డ్రమ్స్ కొడుతూ అయిదు నిముషాలు పాటపాడి లిమ్కా బుక్ రికార్డు సాధించాడు. ఇతడు చిన్నప్పటి నుంచే సంగీతం నేర్చుకున్నాడు. నాలుగేళ్లకే తొలి కచేరీ ఇచ్చాడు. టీవీ పాటల పోటీల్లో విజేతగా నిలిచాడు. బహుమతిగా ఓ ఇల్లును కూడా పొందాడు. టీవీ సీరియళ్లలో కూడా నటిస్తున్నాడు. త్వరలో మణిరత్నం దర్శకత్వం వహిస్తున్న చిత్రానికి ఎంపికయ్యాడు. పలు సంస్థలకు అంబాసిడర్‌గా పనిచేస్తున్నాడు. అలాగే పెద్దపెద్ద సంస్థల ప్రకటనల్లో నటించాడు. ఇన్ని కార్యక్రమాల మధ్య కూడా 97 శాతం మార్కులు సాధిస్తూ చదువులో కూడా చురుగ్గా ఉన్నాడు.

-టి. ఉదయ్‌కుమార్, న్యూస్‌టుడే, చెన్నై

అవార్డులు రికార్డులు

- అమేజింగ్ కిడ్స్ ఫోటో అవార్డు
- యూనివర్శల్ వరల్డ్ రికార్డు (యూకే)
- వరల్డ్ రికార్డ్ వండర్ పబ్లిక్ (న్యూయార్క్)
- ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్
- ఇండియన్ బుక్ ప్రపంచ రికార్డు

అక్షరాల బొమ్మ!



శ్రీనివాస్

ఎవరు నేను?

నేను పది అక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో చివరి ఆరక్షరాలకు చూపు అని, 9, 10 అక్షరాలకు మీద అని, 8, 10, అక్షరాలకు లోపల అని, 7, 9, 10 అక్షరాలకు కొడుకు అని, 10, 2, 1 అక్షరాలకు వల అని, 7, 6, 1 అక్షరాలకు కూర్చో అని, 1, 9, 10 అక్షరాలకు పెద్దబరువు అని, 3,8 9, 10 అక్షరాలకు సింహం, 5, 6, 7, 8, 1, అక్షరాలకు పర్యటన అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- ఆర్. మోహనరావు, పాలకొల్లు

పదాలలో సామెత

ఇచ్చిన పదాలకు తగ్గ వ్యతిరేకాలను రాసి, రంగు గళ్లలోని అక్షరాలను కలిపి చదివితే ఒక సామెత వస్తుంది.

1. దగ్గర
2. శాపము
3. పాపము
4. అధికము
5. మగవారు
6. చీకటి
7. ముందు
8. ప్రతికూలము
9. చావు

- డి. విశాలాక్షి, పాతగుంటూరు



కొద్ది గాయాలతో బతికిపోయాం!

ఒకసారి ఏమయిందంటే..

ఒకసారి మా తాతయ్యతో సైకిల్‌పై నేనూ, చెల్లి మా ఊరికి వస్తున్నాము. హైవే పైకి ఎక్కగానే మా ఎదురుగా ఒక ఆర్టీసీ బస్సు వస్తోంది. దాని వెనకే ఒక లారీ వేగంగా రాసాగింది. మేము ఎదురుగా ఉన్నామని కూడా చూడకుండా ఆ లారీ బస్సును ఓవర్‌టేక్ మా సైకిల్‌పైకి దూసుకొచ్చింది. వెంటనే తాతయ్య సమయస్ఫూర్తితో రోడ్డు పక్కకు తోలాడు. కానీ సైకిల్ అదుపుకాకపోవడంతో అందరమూ కిందపడ్డాం. అప్పుడు ముగ్గురికీ కొంచెం గాయాలయ్యాయి. కానీ తాతయ్య తప్పించకపోతే పెద్ద ప్రమాదమే జరిగేది. ఆ సంఘటన ఊహించుకుంటే ఇప్పటికీ భయమేస్తుంది.

- వై. సత్యేంద్రకుమార్, 8వ తరగతి, రాజవోలు

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Naval = నౌకాసంబంధి
- ధరణి = భూమి

చిలిపి ప్రశ్న

కేలండర్‌లో ఉండని వారము?

వసుంధర, కూర్నాల

గబగబా అనండి

Do Scientists see thieves seize skies? If scietists see thieves seize skies, then where are the skies, the scientists see the thieves seize?

కావడి కుండలు

కథ

తెరిపి లేకుండా కురిసిన వానల్లో ఏరు పొంగి పారింది. వరదల్లో ఓ యువకుడు ఆ ఊరి రేవుకి కొట్టుకొచ్చాడు. ఊరివాళ్లు సపర్యలు చేసి బతికించారు. ఎవరు ఏమడిగినా, తన గురించి అతడు ఏమీ చెప్పలేదు. పేరు అప్పన్న అని మాత్రం చెప్పాడు.

ఆనాటి నుంచి అప్పన్న ఆ ఊళ్లోనే ఉండి పోయాడు. ఏటి ఒడ్డున ఉన్న రామాలయ మండపంలో పడుకునేవాడు. పూజారి సలహాపై కావడితో అవసరమైన వారికి నీళ్లు మోస్తూ ఉండేవాడు.

అప్పన్న తొందరగానే మంచి వాడనిపించుకున్నాడు. ఓసారి ఓ పూరిల్లు అగ్నికి ఆహుతైపోతుంటే పసిపాపను రక్షించాడు. మరోసారి ఓ శ్రీమంతుడి ఇంటికి కన్నం వేస్తున్న దొంగలతో పోరాడి, ఒకణ్ని పట్టుకున్నాడు. ఊరి పెద్దల సాయంతో అతనికొక చిన్న నౌకరీ కూడా దొరికింది. చౌకలో స్థలం కొని, పూరిల్లు కూడా కట్టుకున్నాడు.

ఓ రోజున గుడి పూజారి అతడిని పిలిచి, 'ఒకరిద్దరు కుటుంబీకులు నీకు పిల్లనిద్దామనుకుంటున్నారు. మాట్లాడమంటావా?' అన్నాడు. అప్పుడు అప్పన్న తన కథ ఇలా చెప్పాడు. 'అయ్యా! నాకు భార్యా, బిడ్డా ఉన్నారు. పనీ పాటా చేసుకుంటూ హాయిగా ఉండేవాణ్ని. చెడు సావాసాలకు మరిగి, జూదానికి, తాగుడుకి అలవాటు పడ్డాను. పనీపాటా మానేశాను. పెళ్లాం మంచి చెబితే వినకుండా కొట్టాను. చంటివాణ్ని చంకనేసుకుని ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. ఉన్నదంతా పోయి బికారినైపోయాను. బతుకుమీద రోతపుట్టి, ఏట్లో దూకాను. తరువాత కథ మీకు తెలిసిందే'

అతని మామగారి ఊరేదో అడిగి తెలుసుకున్నాడు పూజారి. మరునాడే అతని పెళ్లాం పిల్లల్ని తీసుకొచ్చి కొత్త ఇంట్లో దిగ విడిచి దీవించి వెళ్లాడు.

'కష్టాలూ సుఖాలూ కావడికుండల్లా పైకి కిందికీ ఊగుతుంటాయి. చెడు దారిలో వెళితే అన్నీ కష్టాలే. మంచి నడత కలిగిన వాడికి కావడి కుండలు రెండూ సుఖాలే. ఆ సంగతి నేను తెలుసుకున్నాను. నిన్ను, బిడ్డని కంటికి రెప్పలా చూసుకుంటాను' అంటూ అప్పన్న భార్యతో ఆనందంగా చెప్పాడు.

- కలువకొలను సదానంద

జవాబులు: దగ్గరకు దాపులకు: మంచికి చెడు 1. మంచిదు 2. దరిదు 3. పుణ్యము 4. తొందరు 5. ఆడదాన 6. ఇరుగు 7. వెనుక 8. అనుకూలం 9. పుట్టుక **చిలిపి ప్రశ్న:** వైశాఖము
గబగబా అనండి: Television

హాయ్! బుజ్జీ!!

ముచ్చటగా మూడు! క్విజ్

1. పుదుచ్చేరి పాత పేరేంటి?
2. రామన్‌మెగసెసె పురస్కారాన్ని ఏ దేశ ప్రభుత్వం ప్రదానం చేస్తుంది?
3. టెలివిజన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?

అనుకరణ వల్ల ఎవరూ గొప్ప వాళ్లు కాలేరు.

- ఎమర్సన్

వైకుంఠపాళిని 13 వశతాబ్దంలో సంత్ జ్ఞానేశ్వర్ రూపొందించారని చెపుతారు.



అది ఏదో?

ఇక్కడున్న మూడు బొమ్మల్లో ఒకటి తేడాగా ఉంది.అదేంటో గుర్తించండి



-శ్రీనివాస్

దట్టమైన అడవంట... దాని కింద నగరమంట!

వందలాది కట్టడాలు... చక్కని నిర్మాణాలు... అన్నీ కలిస్తే ఓ నగరం... కొత్తగా బయట పడింది... ఎక్కడో తెలుసా? ఓ అడవి కింద!

'అనగనగా కాకులు దూరని కారడవి... చీమలు దూరని చిట్టడవి...' అంటూ చాలా కథల్ని ఆసక్తిగా విని ఉంటారు. అలాంటి ఓ అడవి ఇప్పుడు ప్రపంచాన్నే ఆశ్చర్యపరుస్తోంది. ఆ దట్టమైన అడవి కింద భూగర్భంలో ఓ పురాతన నగరం ఉందని కొత్తగా బయటపడింది. అయితే ఇది కథ కాదు... నిజం!

ఆ అడవిని చూడాలంటే ఉత్తర అమెరికాలోని గ్వాటెమలా ప్రాంతానికి వెళ్లాలి. దాదాపు 2600 సంవత్సరాల నాటి ఓ నగరం ఆ అడవి మధ్యలో భూమి కింద కప్పడిపోయిందని తేలింది. ఆ పట్టణానికి 'హెడ్ ఆఫ్ స్టోన్' అని పేరు పెట్టారు. ఎందుకో తెలుసా? అందులో కట్టడాలన్నీ రాతిని మలిచి రూపొందించినవే. ఆ నగరంలో ఒకప్పుడు దాదాపు రెండు వేల మంది ప్రాచీన మానవులు నివసించి ఉంటారని భావిస్తున్నారు.

ఇంతకీ అడవి కింద నగరం ఉందని ఎలా తెలిసింది? నిజానికి ఆ చుట్టుపక్కల ఉండే గిరిజనులకు ఆ అడవిలో ఏదో ప్రత్యేకత ఉందని తెలుసు. ఎక్కడెక్కడి వారో వచ్చి అడవిలోకి వెళ్లి తవ్వకాలు జరుపుతుండేవారు. ఏవో నిధుల కోసం అన్వేషిస్తున్నారని కథలు చెప్పుకునేవారు. విషయం తెలిసి కొందరు భూగర్భ శాస్త్రవేత్తలు పరిశీలన జరిపారు. అలా తొలిసారిగా దీని గురించి 1990లో అంచనాకు వచ్చారు. అయితే పూర్తి స్థాయిలో తవ్వకాలు చేపట్టడానికి వీలు పడలేదు.

తాజాగా శాస్త్రవేత్తలు ఆధునిక సాంకేతికత ఆధారంగా పెద్ద పరిశోధన చేశారు. త్రీ డైమన్షనల్ మ్యాపింగ్ పరికరాలు, ఉపగ్రహాల సాయంతో పని చేసే గ్లోబల్ పొజిషనింగ్ వ్యవస్థల ఆధారంగా కచ్చితమైన కొలతలతో భూగర్భంలో ఉన్న కట్టడాల వివరాలు కనుగొన్నారు.

ఆ నగరంలో ఏకంగా ఏడంతస్తుల భవనమంత ఎత్తయిన పిరమిడ్ బయటపడింది. దాని చుట్టూ రాతితో మలిచిన నివాస స్థలాలు, కట్టడాలు వందలాదిగా ఉన్నాయి. మరి అందులో ఎవరుండేవారు? క్రీస్తు పూర్వం 600 సంవత్సరం కాలంలో ఆ ప్రాంతంలో 'మాయా' పేరుతో ఒక నాగరికత ఏర్పడింది. వాళ్ల హయాం దాదాపు క్రీస్తుశకం 900 ఏళ్ల వరకూ కొనసాగిందని అంచనా. ఆ మాయా నాగరికతలకు చెందిన కొందరు ప్రాచీనులే అక్కడ ఉండేవారన్నమాట. ఆ కాలాన్ని Preclassic Period అంటారు. అందుకే ఈ నగరాన్ని మాయా టీ ఆఫ్ హోల్టన్ అని కూడా పిలుస్తున్నారు.

పదాల 'హో'ళి

ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని కనుక్కోండి.

1. ఎలా HO
2. ఇల్లు HO
3. ఒక గంట HO
4. వేడి HO
5. గుర్రం HO
6. అతిథి HO
7. కొమ్ము HO
8. తేనె HO
9. రంధ్రం HO
10. పట్టుకొను HO
11. కొక్కెం HO

- తాన్న రవి, ఉద్దవోలు

పాఠశాల్లో చూసి...!

నేను చేసిన మంచిపని

జూన్ 5న పర్యావరణ దినోత్సవం. ఆ రోజు మా టీచర్ చెట్ల వల్ల ఉపయోగాల గురించి ప్రత్యేకంగా ఒక క్లాస్ చెప్పారు. అంతేకాదు స్కూల్లో మా చేత ఒక్కో మొక్కను నాటించారు. అప్పుడు నాకో ఆలోచన వచ్చింది. ఇళ్లలో కూడా విద్యార్థులతో మొక్కలు నాటిస్తే బాగుంటుందని మా టీచర్‌కు చెప్పాను. ఆమె నా ఆలోచనను మెచ్చుకుని మా కోసం మొక్కలను తెప్పించి ఇచ్చారు. వాటిని తీసుకెళ్లి ఇళ్లలో నాటాము. పర్యావరణాన్ని కాపాడ్డానికి మీరు కూడా మొక్కలు నాటండి.

- **మాధురి,** 7వ తరగతి, పారామిత పాఠశాల, కరీంనగర్

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Nectar = అమృతం
- నాశము = చేటు

చిట్టి ప్రశ్న

మేఘం కురిపించని వాన?

- ఎల్. నవీన్‌కుమార్, లక్ష్మీనారాయణపురం

గబగబా అనండి

A big bug bit a bold bear on the bum and the bold bald bear bled blood badly.

పదాల వృత్తం

ఆధారాలతో ఇంగ్లిషు పదాలను తెలుగులో రాయండి.

1. గది 2. పెళ్లికొడుకు 3. ఆవిరి 4. ఆట 5. మీగడ 6. నురుగు 7. ఇల్లు 8. చీపురు 9. నేరము 10. మగ్గము 11. జట్టు 12. పొట్టేలు



- **గుడిపూడి రాధికారాణి,** మచిలీపట్నం

చుక్కలు కలపండి

ఎవరు నేను?

నేను అయిదక్షరాల ఆంగ్లపదాన్ని. నాలో చివరి మూడు అక్షరాలు కలిపితే తిను అని, నాలో చివరి రెండు అక్షరాలు కలిపితే వద్ద అని, 5,3,4 అక్షరాలు కలిపితే ఒక పానీయం పేరు, 2,4,5,3 అక్షరాలు కలిపితే ఒక ధర అని, 2,4,5 అక్షరాలు కలిపితే ఎలుక అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- మదునూరి శ్రీమాత, అల్వాల్



జవాబులు: చుక్కల కోడ్: 1. చూడు 2. గుడ్డు 3. కుక్క 4. గేదె 5. కత్తి 6. కర్రి 7. చేతి 8. ఇంటి 9. లేటు 10. ఊడు 11. ఉడుకు 12. చాకు

చిక్కుడు కథలు: 1. How 2. House 3. Hour 4. Hot 5. Horse 6. Host 7. Horn 8. Honey 9. Hole 10. Hold 11. Hook చుక్కల్లో చూడండి: 1. పొంగలి 2. కుర్రి 3. ఇల్లు. ఇంట్లో. ఇంట్లో చూడండి: ఇంటి కోడి: ఆ

పదబంధం: Great

నా ఆటోగ్రాఫ్

ఆర్తి ఛాబ్రియా (సినీ నటి)

బంగారాన్ని తయారు చేయలేమా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: బంగారం, వెండి లోహాలను ప్రయోగశాలలో తయారు చేయలేమా?

-**ఇ.జి.కె. హేమంత్,** 7వ తరగతి, త్రివేణి టాలెంట్ హైస్కూలు, ఖమ్మం

జవాబు: మనం నిత్యం చూసే పదార్థాలు రెండు రకాలు. అవి మూలకాలు (elements), సంయోగ పదార్థాలు (compounds). మూలకాల వల్లనే సంయోగ పదార్థాలు ఏర్పడుతాయి. మూలకాలలో పరమాణువులు (atoms) ఉంటే, సంయోగ పదార్థాలలో సాధారణంగా అణువులు (molecules) ఉంటాయి. పరమాణువులలో ఉండే ఎలక్ట్రాన్ల అమరిక మారినప్పుడు మూలకాలు సంయోగ పదార్థాలుగానో, ఒక సంయోగ పదార్థం మరో సంయోగ పదార్థంగానో మారుతుంది. అయితే ఒక మూలకాన్ని మరో మూలకంగా మార్చాలంటే పరమాణువు కేంద్రకం (nucleus)లో మార్పులు చేయాలి. ప్రయోగశాలల్లో ఎలక్ట్రాన్ల అమరికను మార్చడం తేలిక. బంగారం, వెండి లోహాలు మూలకాలు. వేరే మూలకాల నుంచి వీటిని తయారు చేయాలంటే కేంద్రక చర్యలు (nuclear reactions) జరపాలి. అందుకు చాలా శక్తి అవసరం. కేవలం అణు పరిశోధన కేంద్రాలలోనే ఇది సాధ్యం. అయితే ఇది చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఉదాహరణకు మార్కెట్లో పది గ్రాముల బంగారం ధర 20 వేల రూపాయలనుకుంటే, ఇంతే బంగారాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి కోట్లాది రూపాయలు ఖర్చవుతుంది.

-**ప్రొ॥ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; రాష్ట్ర కమిటీ, జనవిజ్ఞానవేదిక

హాయ్! బుజ్జీ!!



జ్ఞాపకశక్తిని వాడుకునేకొద్దీ పెరుగుతూనే ఉంటుంది.
– డీ క్వెన్సీ

అట్లాంటిక్ సాల్మన్ అనే చేప నీటి నుంచి 5 మీటర్ల ఎత్తుకి గెంతగలదు!

బొండంతో బోల్తాపడ్డా!

ఒకసారి ఏమయిందంటే..

మా ఇంట్లో వినాయక చవితి రోజున అమ్మ పూజ చేస్తోంది. మధ్యలో నన్ను పిలిచి తొందరగా వెళ్లి పెద్ద కొబ్బరికాయ తీసుకురమ్మంది. నేను హడావుడిగా వెళ్లి పెద్ద కొబ్బరి బొండం పట్టుకొచ్చాను. ఇంటికొచ్చాక దాన్ని చూసి అందరూ నవ్వసాగారు. నాకు అప్పుడు అర్థమైంది కొట్టాల్సిన కొబ్బరికాయ తేవాల్సిందిపోయి కొబ్బరిబొండం తెచ్చానని. అమ్మ పెద్ద కొబ్బరికాయ అనే సరికి నేను కొబ్బరిబొండం అనుకొని పొరపాటు చేశాను. అప్పుడు కొబ్బరికాయ తేవడానికి మళ్లీ కొట్టుకు వెళ్లాల్సి వచ్చింది.

- **ఎం. పావని,** 8వ తరగతి, చంద్రగిరి

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

అడవుల రక్షణకు అబ్బాయి ఉద్యమం!

పిల్లలు తల్చుకుంటే ప్రపంచాన్నే మార్చగలరు... నమ్మలేకపోతే పదేళ్ల కుర్రాడి కథ తెలుసుకోండి!

స్కూల్లో అప్పగించిన ప్రాజెక్ట్ పని చేయడానికే పిల్లలు ఆపసోపాలు పడతారు. అలాంటిది ఓ కుర్రాడు ఆ పనికి మించి ఆలోచించాడు. ఆ ఆలోచన పెద్ద కంపెనీల పనితీరునే మార్చింది. అందువల్ల అడవులకే రక్షణ ఏర్పడింది. అతడి పేరు దేశ వ్యాప్తంగా మార్మోగిపోయింది. 'యంగ్ హీరో' అవార్డు కూడా వచ్చింది. అతడే అమెరికాలోని నార్త్‌కరోలినా కుర్రాడు కోల్ రాసెన్‌బర్గర్. పట్టుమని పదేళ్లు. కోల్ ప్రయత్నం వల్ల అడవుల రక్షణకు చర్యలు మొదలయ్యాయి.

ఇంతకీ ఇదంతా ఎలా మొదలైంది? కోల్ రెండో తరగతి చదువుతున్నప్పుడు టీచర్ ఓ పని అప్పజెప్పింది. అంతరించిపోతున్న జంతువుల గురించి ఓ అధికారికి ఉత్తరం రాసినట్టుగా వ్యాసం రాయాలి. అప్పుడు మనవాడు జంతువుల నివాసమైన అడవులను కాపాడాలని రాద్దామనుకున్నాడు. వివరాల కోసం అడవుల రక్షణకు పని చేస్తున్న ఓ సంస్థను ఈమెయిల్ ద్వారా సంప్రదించాడు. వాళ్ల ద్వారా అక్కడి అడవులు కాగితం పేకింగ్‌లు చేసే మిల్లుల అధీనంలో ఉన్నాయని తెలిసింది. ఆ పేకింగ్‌లను వాడే కంపెనీలేంటా అని ఆరా తీస్తే అవి అంతర్జాతీయంగా పేరొందిన మెక్‌డొనాల్డ్, కెఎఫ్‌సి కంపెనీలని తేలింది. ఈ వివరాలను రాసి టీచర్‌కి ఇచ్చేస్తే ప్రాజెక్ట్ పని అయిపోతుంది. కానీ అక్కడితో ఆగలేదు కోల్.

'ఆ కంపెనీలు రీసైక్లింగ్ కాగితంతో చేసిన అట్టపెట్టెలు వాడితే చెట్ల నరికివేత తగ్గిపోతుంది కదా?' అనుకున్నాడు. వెంటనే అంతరించి పోతున్న జంతువుల బొమ్మలు గీసి తను సేకరించిన వివరాలతో ఆ కంపెనీల అధికారులకు ఉత్తరం తయారు చేశాడు. కానీ తనొక్కడూ రాస్తే ఏమవుతుంది? అందుకని టీచర్‌తో చెప్పి పిల్లలందరి చేతా రాయిస్తానన్నాడు. టీచర్ 'సెభాష్' అంది. అంతే మనవాడు తన ఉత్తరాన్ని రీసైక్లింగ్ కాగితాలతో కార్డులుగా అచ్చువేయించి అందరి సంతకాలు తీసుకున్నాడు. అలా మొత్తం 2,250 కార్డులు తయారు చేసి పోస్ట్ చేశాడు.

అంతే... మెక్‌డొనాల్డ్ కంపెనీ స్పందించింది. 'ఇక నుంచి మేం రీసైక్లింగ్ అట్టపెట్టెలనే వాడతాం' అంటూ సమాధానం ఇచ్చింది. ఆపై కోల్ కొందరు పిల్లలతో కలిసి మరో కంపెనీ కార్యాలయానికి స్వయంగా వెళ్లి ఆరువేల ఉత్తరాలు అందజేశాడు. వాళ్లు కూడా సానుకూలంగా స్పందించారు.

దాంతో కోల్ పేరు మార్మోగిపోయింది. పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఫలితంగా యంగ్‌హీరో అవార్డు లభించింది.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Novelty = నూతనత్వం
- నారాయణి = పార్వతి, లక్ష్మి

చిలిపి ప్రశ్న

మెదడు లేని తల?

-వసుంధర, కూర్నూల

ఈ హీరోయిన్ ఎవరో తెలుసా?

తమాషా ఇంగ్లీష్

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే Palindromes ఇవిగో.

- MEGA GEM.
- MIRROR RIM.
- MAY A MOODY BABY DOOM A YAM?
- MUST SELL AT TALLEST SUM.

నా ఆటోగ్రాఫ్

సి.కె. నాయుడు
(ఇండియా మొదటి టెస్టు క్రికెట్ కెప్టెన్)

ఎవరు నేను?

నేను ఎనిమిది అక్షరాల ఆటను, నాలో మొదటి నాలుగు అక్షరాలకు పాదము అని, 5,6,7,8 అక్షరాలకు బంతి అని, 1,2,3,8 అక్షరాలకు మూర్ఖుడు అని, 4,3,2,7 అక్షరాలకు పనిముట్టు అని, 4,6,7,8 అక్షరాలను కలిపితే ఎత్తయిన అని, 6,7,8 అక్షరాలకు మొత్తము అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- **సీతిని సాయివినయ్,** పాతగాజువాక

బస్‌స్‌స్...!

తెలుగు ఆధారాలతో ఇంగ్లీషు పదాలు కనుక్కోండి

1. భోజనశాల				SS
2. ద్రవ్యరాశి				SS
3. తక్కువ				SS
4. తరగతి				SS
5. ఇత్తడి				SS
6. చదరంగం				SS
7. గడ్డి				SS
8. ఊహించు				SS
9. నష్టం				SS
10. పై అధికారి				SS
11. గాడిద				SS

- బి. మోక్షానందం, ఉప్పలపాడు

7 తేడాలు కనుక్కోండి

పద చిత్రం!

బొమ్మలు, గడుల్లోని అక్షరాల ఆధారంగా పట్టికను పూరించగలరా?

	గ			*
*		*		*
	టె	*	*	
*	*	*		తి
		*		*

పిల్లల వయసులో చిక్కులెక్క!

మెదడుకు మేత

ఇద్దరు చిన్ననాటి స్నేహితులు కలుసుకున్నారు. ఇద్దరూ లెక్కల టీచర్లుగానే పని చేస్తున్నారు. 'నీకు పిల్లలెంతమంది?' అని అడిగాడు మొదటాయన. 'ముగ్గురు' చెప్పాడు రెండో వ్యక్తి. 'ఏమిటి వాళ్ళ వయసులు?' అన్నాడు మొదటాయన మళ్ళీ. 'దీనికో లెక్క చెబుతాను. నా పిల్లల వయసులను ఒకదానితో ఒకటి గుణిస్తే 36 అవుతుంది. ముగ్గురి వయసులూ ఒకదానికి ఒకటి కలిపితే 13 అవుతుంది. నా పిల్లల్లో ఇద్దరు పిల్లల్లో పెద్దది మా అమ్మాయే' అని హింట్ ఇచ్చాడు రెండోవ్యక్తి. అప్పుడు మొదటాయన నవ్వి 'తెలిసాయిలే' అన్నాడు. తర్వాత ఇద్దరూ నవ్వుకున్నారు. ఆయనకు తెలిసింది కానీ మరి మీకు తెలిసిందా? కవలలు. ఇప్పుడు నువ్వే చెప్పు నా పిల్లల వయసులు ఏమిటో?' అన్నాడాయన. స్నేహితుడు ఒక క్షణం ఆలోచించి 'దీనికి రెండు రకాల జవాబులు వస్తున్నాయే..' అన్నాడు. 'అయితే సరే.. నా

జ: మొదటి తరగతిలో 36, మూడో 13 అయితే రెండో జవాబులు తప్పవు. అక్కడి 9, 2, 2, అయితే రెండోది 6, 6, 1. పెద్దోళ్లే పెట్టారు కాబట్టి జవాబు 9, 2, 2. మీకో 36 గుర్తుకొస్తుంది అక్కడ మరి చూసుకోండి మీరే తేలుస్కోండి.

జవాబులు: బుస్‌స్‌స్: 1. Mess 2. Mass 3. Less 4. Class 5. Brass 6. Chess 7. Grass 8. Guess 9. loss 10. Boss 11. Ass

ఈ హీరోయిన్ ఎవరో తెలుసా: సావిత్రి

పదచిత్రం: 7 తేడాలు కనుక్కోండి: పంట, కంగారూ, ఒంటె, పెట్టె, పిల్లి, ఉంగరం, కర్ర, పిల్లలు, గొడుగు, గడ్డి, ఉంగరం, బంతి, ఆకు, పిల్లలు, గొడుగు, గడ్డి, పంట, పెట్టె, ఒంటె, కంగారూ

పిల్లల వయసులో చిక్కులెక్క: 13, 36, 9, 2, 2

హమ్మింగ్ పక్షి గుండె సెకనుకు 23 సార్లు కొట్టుకుంటుంది

ముచ్చటగా మూడు! క్విజ్

1. ప్రపంచంలో అత్యధిక వర్షపాతం గల ప్రాంతం?
2. సూర్య కుటుంబంలో అతిపెద్ద గ్రహం ఏది?
3. మన దేశ ఆర్థిక రాజధానిగా ఏ నగరాన్ని పిలుస్తారు?

పిల్లల్ని నిజాయితీపరులుగా తయారుచేయటమే విద్య ఉద్దేశం.
– జాన్‌రస్కిన్

హాయ్! ఓజీ!

నవ్వుల జల్లులు!

విలేకరి: మీరు తీస్తున్న పన్నీరు సినిమా పేరు కన్నీరని మార్చారెందుకు?
నిర్మాత: సగంలోనే డబ్బులు అయిపోయాయి!
- పి. ప్రశాంత్‌కుమార్, ఖొన్నలపాడు

టీచర్: టింకూ! పాత రోజుల్ని గోల్డెన్ డేస్ అని ఎందుకంటారు?
టింకు: అప్పుడు బంగారం ధర చవక కాబట్టి...!
- జె. యుమున, ఖొక్కెరకుంట

గబగబా అనండి

I am not the sheet slitter, i am the sheet slitters son. but i will slit sheets till the sheet slitter comes.



కోరల పులి... కొత్త సంగతి!

నోటిలో నుంచి కోరలు... హైనా లాంటి కాళ్లు... పులిలాంటి రూపం... ఇదేం కొత్త జంతువబ్బా?

పెద్దపెద్ద కోరలతో భయంకరంగా ఉండే డ్రాకులా రాకాసి గురించి తెలుసుగా. అలాంటి కోరలతో కొరుక్కుతినే ఒక పులుండేది. దాని పేరు స్మిలోడాన్. అమ్మో! అని భయపడిపోకండి. ఎందుకంటే ఇప్పుడు అది లేదు. ఎప్పుడో పది వేల ఏళ్ల క్రితం మంచు యుగం లోనే అంతరించిపోయింది లెండి. దీన్ని ప్రీ హిస్టారిక్ యానిమల్ అంటారు. అంటే మానవ చరిత్రకన్నా ముందు తిరుగాడిన జంతువన్నమాట. దాని పుర్రె శిలాజాలను పరిశీలించినప్పుడు వీటి కోరల విషయం బయట పడింది. దీనికి నోట్లో పై దవడ నుంచి కిందికి పొడుచుకొచ్చే రెండు కోరలుండేవి. అవి నోట్లోంచి బయటకి వచ్చి గడ్డం కన్నా కింది వరకూ ఉండేవి. ఒకోటీ ఒకో అడుగు పొడవుతో ఉండే వీటి విషయమే శాస్త్రవేత్తలకు అంతుపట్ట లేదు. అంత పెద్ద కోరలతో ఇది నోరు ఎలా తెరిచేదో, ఆహారం ఎలా తినేదో తేలలేదు. ఈ విషయంలో మరిన్ని పరిశోధనలు చేశారు.

దాని శిలాజాలను బట్టి కంప్యూటర్లో త్రీడీ యానిమేషన్ ఆధారంగా దాని ఆకారాన్ని రూపొందించారు. దాని కండరాల అమరిక, పుర్రెలోని ఎముకలు కదిలే తీరులను బట్టి అది నోరెలా తెరిచేదో గమనించారు. దాన్ని బట్టి ఆ కోరల వల్ల దానికేమీ అసౌకర్యం లేకపోగా పైపెచ్చు వేటాడ్డంలో అవెంతో ఉపయోగపడేవని తేలింది. దవడల అమరిక వల్ల ఇవి నోరును చాలా పెద్దగా తెరవగలిగేవి. అప్పుడీ కోరలతో దేన్నయినా గుచ్చి నొక్కిపెడితే అది తప్పించుకోలేకపోయేది.

చూడ్డానికి పులిలాగే ఉండేది కానీ ఇది ఆ జాతికి చెందినది కాదు. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో తిరుగాడే ఇది తన కోరల సాయంతో అప్పటి అడవి మనుషుల్నే కాదు పదేసి అడుగుల ఎత్తుండే జెయింట్ గ్రౌండ్ స్లాత్‌లను, గుర్రాలనూ కూడా పీక్కు తినేదట. హాలీవుడ్ సినిమా 'ఐస్ ఏజ్'లో కనిపించే పులి ఇదే.



అడుగు లాంటి బొమ్మ!

శ్రీనివాస్

సినిమాలేమిటి?

త్వరలో విడుదలయ్యే సినిమాలు ఈ బొమ్మలతో ముడిపడి ఉన్నాయి. మరి కనుక్కోండి

దారి కనుక్కోండి



నేను చేసిన మంచిపని!

ఉన్నదాంట్లో అవ్వకు!

నేను ఒక రోజు స్కూల్లో మధ్యాహ్నం భోజనం చేస్తుంటే ఒక అవ్వ వచ్చి తినడానికి ఏదైనా ఇవ్వమని అడిగింది. అప్పుడు నా దగ్గరున్న అరటిపండు ఇచ్చేశా. మర్నాడు కూడా ఆమె వచ్చింది. కానీ అప్పటికే నా భోజనం అయిపోయింది. ఏదైనా కొనుక్కోమని అయిదు రూపాయలు ఇచ్చా. ఇప్పుడు ఆమె రోజూ వస్తోంది. నేను తినేదాంట్లో ఆమె కోసం కొద్దిగా పక్కనపెట్టి ఏదో ఒకటి ఇస్తున్నాను. ఈ విషయం మా ఉపాధ్యాయులకు తెలిసి నన్ను మెచ్చుకుంటున్నారు.

- టి. లావణ్య చౌదరి, 6వ తరగతి, జవహర్ నవోదయ పాఠశాల, పాన్నెకల్

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

పదాల కోట

ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని రాయండి

1. సమానం P _ R
2. బీద P _ _ R
3. శక్తి P _ _ _ R
4. పొడి P _ _ _ _ R
5. భాగస్వామి P _ _ _ _ R
6. విశేషమైన P _ _ _ _ _ R
7. బాటసారి P _ _ _ _ _ _ R
8. ప్రత్యేకంగా P _ _ _ _ _ _ _ R
9. పిల్లలబండి P _ _ _ _ _ _ _ _ _ _ R

- పి. అనంతలక్ష్మి, గోరంట్ల

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!
- Obey = చెప్పినట్లు విను
- ధామము = ఇల్లు, శరీరము

చిలిపి ప్రశ్న

పండని పత్తి?
- యం.రామారావు, ఉద్దవోలు

సమాధానాలు: 1. Par 2. Poor 3. Power 4. Powder 5.Partner 6. Peculiar 7. Passenger 8. Particular 9. Perambulator **అదనపు పదాలు:** Message **పదబంధాలు:** 1. కంఠం 2. కమకం 3. కమకం **పదబంధాలు:** 1. మాంసాన్ని (మాంసంలో) 2. కమకం 3. మాంసం

ఎవరు నేను?

నేను 7 అక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటి 4 అక్షరాలకు భోజనశాల అని, 4,5,6,7 అక్షరాలకు రుషి అని, చివరి మూడు అక్షరాలకు వయసు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?
- యం. విజయ్, మెట్‌పల్లి

నా ఆటోగ్రాఫ్

ప్రీతి జింగానియా
సినీనటి

న్యూట్రినో అంటే ఏమిటి?

ప్రశ్న: న్యూట్రినో అంటే ఏమిటి? ఎవరు కనిపెట్టారు?
-కె. చిరంజీవి, ఇంటర్, విశాఖపట్నం

జవాబు: ఒకప్పుడు పదార్థంలోని అతి చిన్న కణం పరమాణువని అనుకునేవారు. ఆ తర్వాత పరమాణువులో ఎలక్ట్రాన్, ప్రోటాన్, న్యూట్రాన్‌లు కూడా ఉంటాయని తెలుసుకున్నారు. వీటిని ప్రాథమిక కణాలు అంటారు. ఇలాంటి వాటిని శాస్త్రవేత్తలు చాలా కనుగొన్నారు. వాటిలో న్యూట్రినో కూడా ఒకటి. న్యూట్రినో అంటే విద్యుదావేశం లేని అతి చిన్న కణమని అర్థం. దీని ఉనికిని ఉల్ఫ్‌గాంగ్ పౌలీ అనే భౌతిక శాస్త్రవేత్త కనుగొన్నాడు. దీనికి విద్యుదావేశమే కాకుండా ద్రవ్యరాశి కూడా ఉండదు. కానీ దీనికి శక్తి (energy), కోణీయ ద్రవ్యవేగం (angular momentum) ఉంటాయి. న్యూట్రినోలు సూర్యునిలో జరిగే కేంద్రక చర్యల వల్ల అధిక సంఖ్యలో వెలువడి అన్ని వైపులా దూసుకుపోతుంటాయని కనుగొన్నారు. ఇవి ఏ పదార్థంలోంచైనా ఎలాంటి చర్యా జరపకుండా దూసుకుపోగలవు. ఇవి నిత్యం మన భూమిపై ప్రతి చదరపు సెంటీమీటరు భాగం నుంచి సెకనుకు 70 బిలియన్ల వంతున దూసుకుపోతుంటాయి.

-ప్రొ॥ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

హాయ్! బుజ్జీ!!

నవ్వుల జల్లులు!

రాజు: నీ ఫొటో ఒకటి కావాల్రా

రవి: నీ ఆల్బమ్‌లో పెట్టుకుంటా వేంట్రా?

రాజు: కాదు... పేకముక్కల్లో పెట్టుకుంటా. జోకర్ పోయింది!

- ఎ. నవీన్, పాతగాజువాక

అల్లరి పిల్లల లోకంలోకి... అంతరిక్ష నౌక!

అంతరిక్షంలో
అల్లరి పిల్లలు...
వారికి ఇద్దరు పెద్దన్నయ్యలు...
వాళ్ల దగ్గరకి మన రాయబారి...
ఎందుకో? ఏమిటో?



కుటుంబం అన్నాక సభ్యులుంటారు. పిల్లలూ ఉంటారు. సూర్య కుటుంబంలో కూడా అంతే. ఆ కుటుంబం పెద్ద సూర్యుడైతే, మన భూమి సహా గ్రహాలన్నీ సభ్యులే. వీరందరి మధ్య బోలెడు మంది అల్లరి పిల్లలు కూడా ఉన్నారు. అవే గ్రహశకలాలు. అంటే ఆస్టరాయిడ్లన్నమాట. వీళ్లు ఉన్న ప్రాంతానికి తొలిసారిగా మన భూమి నుంచి ఒక అంతరిక్ష నౌక బయల్దేరింది. అది మన రాయబారన్నమాట.

ఈ అల్లరి పిల్లలు ఎక్కడుంటారో తెలుసా? అంతరిక్షంలో అంగారక (మార్స్) గ్రహానికి, గురు (జ్యూపిటర్) గ్రహానికి మధ్య. ఒకటా రెండా కోట్లాది గ్రహశకలాలు. ఇవి సూర్యుడి చుట్టూ తిరిగే మార్గాన్నే 'ఆస్టరాయిడ్ బెల్ట్' అంటారు. అక్కడికి అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) ఒక అంతరిక్ష నౌకను పంపింది. దాని పేరు డాన్.

చిన్న ధూళి కణం నుంచి పెద్ద పర్వతం వరకు రకరకాల పరిమాణాల్లో ఉండే ఈ గ్రహశకలాలన్నింటిలోకీ రెండు మరీ పెద్దవి. అంటే అల్లరి పిల్లలకి అన్నయ్యలన్నమాట. వీరిలో 950 కిలోమీటర్లకు మించి ఉన్న సెరస్ పెద్దన్నయ్య అయితే, 550 కిలోమీటర్లకు పైబడి ఉన్న వెస్టా చిన్నన్నయ్య. మనం పంపిన డాన్‌గారు ముందుగా వెస్టా కక్ష్యలోకి వెళ్లింది. ఎందుకంటే మన భూమి నుంచి వెస్టా ప్రకాశవంతంగా కనిపిస్తున్నాడు. ఆ వెలుగుల మధ్య పెద్ద మచ్చ కూడా కనిపిస్తోంది. ఆ వెలుగేంటో, మచ్చేంటో తెలుసుకోవడమే డాన్ పని. వెస్టాను పరిశీలించాక సెరస్ దగ్గరకి కూడా వెళ్లి మనకి సమాచారాన్ని పంపుతుందన్నమాట.

అక్కడికి వెళ్లడానికి డాన్ ఎంత దూరం ప్రయాణించిందో తెలుసా? ఏకంగా 2 కోట్ల 51 లక్షల కిలోమీటర్లు! అందుకే ప్రయాణానికి నాలుగేళ్లు పట్టింది. వీటి పరిశీలన వల్ల సూర్యకుటుంబం ఏర్పడినప్పటి పరిస్థితుల గురించి తెలుస్తుందని నాసా వాళ్లు చెబుతున్నారు. ఇంతకీ ఇక్కడి గ్రహశకలాలను అల్లరి పిల్లలనడం దేనికో తెలుసా? వీటిలోంచే కొన్ని దారి తప్పి దూసుకుపోతూ గ్రహాలను ఢీకొంటాయి. మనకి రాత్రి వేళల్లో కనిపించే ఉల్కలు ఇలాంటివే. చిన్నవైతే భూమి వాతావరణంలోకి రాగానే మండిపోతాయి. కానీ మరీ పెద్దవైతే ప్రమాదమే.

ఇంతకీ ఆస్టరాయిడ్లు ఎలా ఏర్పడ్డాయి? సూర్యకుటుంబం ఏర్పడేటప్పుడు గ్రహం ఆకారంలోకి మారలేని ముక్కలన్నీ ఇలా మిగిలిపోయాయని చెబుతారు. మన రాయబారి డాన్ వెళ్లాడుగా? ఏ విశేషాలు చెబుతాడో చూద్దాం.

ఆసక్తిలేనివారే అజ్ఞానంతో ఉంటారు. - గెలీలియో



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Nursing = ఉపచారం, సేవ
- పాంచజన్యము = విష్ణువు శంఖం

చిలిపి ప్రశ్న

తినే కాలు?

- యన్. నాగభూషణ్, వెలటూర్

కీటకాల రక్తం ఆకుపచ్చ రంగులో ఉంటుంది

ఈ నటుడు ఎవరు?

ఒకసారి ఏమయిందంటే..

నేను వెళ్లి లాక్కొచ్చా!

ఓసారి మా ఊళ్లోని బావికి ఈత కొట్టడానికి వెళ్లాం. మా స్నేహితుల్లో ఒకడికి ఈతరాదు. వాడు కూడా ఈతనేర్చుకుంటానన్నాడు. అప్పుడు ఒక ప్లాస్టిక్ డబ్బాకు తాడు కట్టి వాడి నడుముకు కట్టాము. బావి మధ్యలోకి వెళ్లగానే తాడు ఊడిపోయింది. వాడు అయోమయంలో పడిపోయి గట్టిగా అరవసాగాడు. వెంటనే నేను వెళ్లి ఆ డబ్బాను నా నడుముకు కట్టుకొని నా మిత్రుడిని ఒడ్డుకు తెచ్చాను. అయినా వాడు భయపడకుండా తర్వాత జాగ్రత్తగా ఈత నేర్చుకున్నాడు.

- నారిమల్ల ప్రదీప్, 7వ తరగతి, ఘడియగౌరారం

నేను ఎవరు?

నేను ఆరక్షరాల ఆంగ్లపదాన్ని. నాలో చివరి 5 అక్షరాలకు రైలు అని, చివరి 4 అక్షరాలకు వర్షం అని, చివరి రెండక్షరాలకు లోపల అని, 1,2,4,3,2 అక్షరాలకు మొదలు పెట్టు అని, 3,4,2 అక్షరాకలు ఎలుక అని, 4,2 అక్షరాలకు వద్ద అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- దాసరి సాయిప్రసాద్, పాతగాజువాక

ఆ రోజు ఏం జరిగిందంటే...

మొదటిసారి రేడియో ప్రసారం జరిగింది 1927లో బొంబాయి-కలకత్తా నగరాల మధ్య.

తమాషా ఇంగ్లిష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే Palindromes ఇవిగో.

* MAX EXAM.
* MEET ANIMALS LAMINATE EM.
* MR. OWL ATE MY METAL WORM.

వీళ్లలో వరుస?

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

మా మాటలు!

ఆధారాలతో పదాలు కనుక్కోండి.

1. పిల్లి — మా
2. ఒక పండు — మా
3. పలుకు — మా
4. అమ్మ — మా
5. దండ — మా
6. పాత — మా
7. మనిషి — మా
8. తోవ — మా
9. అమ్మ సోదరుడు — మా
10. ఏనుగును నడిపేవాడు — మా

- ఎం. రామారావు, ఉద్దవోలు

జంతువు ఎవరు?

జవాబులు: మా మాటలు: 1. మార్జాలం 2. మార్బలం 3. మాంసం 4. మాంత్ర 5. మాంగ 6. మాంజ 7. మాంసవుడు 8. మార్గం 9. మాంసం 10. మాంసుడు **జంతువు:** Elephant 1. Eye 2. Leg 3. Egg 4. Pot 5. Hat 6. Fan 7. Net 8. Bat **జంతువు పేరు:** Strain **ఈ జంతువు ఎవరు:** కిందటి పేజీలో 1, 3

జింకమ్మ వస్తుందా?

కథ

అడవి ముందర పల్లె. ఆ పల్లెలో సంజీవి ఓ రైతు. అతని పూరింటి ముందర విశాలమైన పెరడు ఉంది. చుట్టూ ఎత్తయిన మట్టిగోడ, ఆ గోడలోనే వీధి తలుపు.

కోడి పుంజులు కొక్కొరోకో అని అరుస్తుంటే సంజీవి నిద్రలేచాడు. స్నానం చేయడానికి పెరట్లోకి వెళ్లాడు. తొట్టిలో నీళ్లు లేవు. వెళ్లి తెచ్చుకుందామని బిందె పట్టుకుని దగ్గర్లోని చెరువు దగ్గరకి వెళ్లాడు. దాని పక్కనే ఏర్పడిన బురద నీటి గుంటలో మూడు జింక పిల్లలు నిలబడి నీళ్లు తాగుతున్నాయి.

సంజీవిని చూసి జింక పిల్లలు బెదిరాయి. రెండు పిల్లలు ఒక్క ఉదుటున పరుగందుకున్నాయి. మూడోది కాళ్లు మెలిక పడి, బురదలో చతికిలబడింది. లేచి రెండడుగులు వేసి మళ్లీ పడిపోయింది. సంజీవి నీళ్లబిందె భుజాన పెట్టుకుని, జింక పిల్లను చంకకెత్తుకుని ఇంటికి వచ్చాడు.

సంజీవి భార్య సావిత్రి జింక ఒళ్లంతా శుభ్రంగా కడిగింది. వాళ్లకు ఓ మూడేళ్ల కొడుకున్నాడు. వాడి పేరు బుజ్జీ. వాడు జింకను చూసి, 'అదేంటదీ? ' అని అడిగాడు. వాళ్లమ్మ ఎక్కడుంది, దీని కోసం మళ్లీ రాదా? అంటూ ఆరాలు తీశాడు.

'వస్తుంది నాన్నా! కన్నపేగు కదూ, తప్పకుండా వస్తుంది' అంది సావిత్రి.

'వస్తే, నేనివ్వను!' అన్నాడు బుజ్జీ. రోజంతా దాంతో ఆడుకున్నాడు. ఆ రాత్రి పెరట్లో నీలాకాశం కింద పడుకున్నారందరూ. నడిరాత్రి దాటాక, వెన్నెల బొమ్మలా లేచి కూర్చున్నాడు బుజ్జీ. సావిత్రి లేచి, 'ఏమిట్రా కన్నా?' అంది. 'బంగారు కొండా, బంగారుకొండా అని ఎవరో పిలుస్తున్నారు' అన్నాడు వాడు.

ఆమె వీధి తలుపు తెరిచి చూస్తే, అక్కడ జింక తల్లి నిలబడి ఉంది. 'చిట్టీ! నా ముత్యాల మూటా! నా వజ్రాల గనీ!' అంటూ వచ్చి జింకపిల్లని ముద్దెట్టుకుంది. 'నాతో చెప్పకుండా ఎందుకొచ్చావు? ' అని నిష్ఠూరాలాడింది. 'కాలు మడత పడిందమ్మా! పడిపోయాను. ఇదిగో, వీళ్లు మన చుట్టాలే! నన్ను రక్షించారు' అంది పిల్ల.

మంచం మీద కూర్చుని ఉన్న సంజీవి దగ్గరికి నడిచింది జింకతల్లి. నుదురుతో అతని పాదాల్ని తాకింది. 'మీ బిడ్డ చల్లగుండాలి!' అంది. నా బిడ్డను నాతో పంపండి అంది దీనంగా.

'వాళ్లమ్మ అడుగుతోందిరా బుజ్జీ! పంపించేద్దామా? ' అంది సావిత్రి కొడుకుతో.

వాడు అడ్డుచెప్పలేదు. 'ఊ!' అన్నాడు.

కట్టుతాడు విప్పేయగానే, జింకపిల్ల వచ్చి బుజ్జీని హత్తుకుంది. తల్లి వెంట నడిచి వెళ్లింది. ఆ తల్లీ, పిల్లా కనుమరుగుకాగానే సావిత్రి వీధి తలుపు మూసి గొళ్లెం పెట్టింది.

అమ్మ పక్కన పడుకున్నాడు బుజ్జీ. 'జింకమ్మ ఎంత మంచిదమ్మా! నీ మాదిరిగానే!' అంటూ ఆమెను కావలించుకున్నాడు.

- కలువకొలను సదానంద

పదాల్లో జంతువు

తెలుగు ఆధారాలతో ఇంగ్లిషు పదాలు రాసి, రంగు గడుల్లోని అక్షరాలను వరుసగా చదివితే ఒక జంతువు వస్తుంది.

1. కన్ను
2. కాలు
3. గుడ్డు
4. కుండ
5. టోపి
6. పంకా
7. వల
8. గబ్బిలం

- కె.శ్రావ్య, అమలాపురం